ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

**గురువారము, జూలై 15, 2010**

**13 వ శా. స. V సమావేశము, వాల్యూం -- VII నంబరు -- 1**

**శక సంవత్సరము - 1932, ఆషాఢం - 24**

## THURSDAY, THE 15th JULY, 2010

**13 L.A. V SESSION, VOL—VII No. - 1**

***24 - Ashadh, 1932 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT

**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( 13వ శాసనసభ : )
(5వ సమావేశము : ఏడవ రోజు)

**గురువారము, జూలై 15, 2010**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. ప్రకటన

15-7-2010 వరకు కార్యక్రమ పట్టికలలో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని మరియు స్వల్పవ్యవధి ప్రశ్నలు మొదలగు వాటి గురించి

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

5. వివరణ

14-7-2010తేదీన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బీలా వద్ద పోలీసు కాల్పుల సంఘ

ట

నపై హోంశాఖమంత్రి వివరణ

6. వివరణ (కొనసాగింపు)

14-7-2010తేదీన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బీలా వద్ద పోలీసు కాల్పుల సంఘ

ట

నపై హోంశాఖమంత్రి వివరణ

7. వివరణ (కొనసాగింపు)

14-7-2010తేదీన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బీలా వద్ద పోలీసు కాల్పుల సంఘ

ట

నపై హోంశాఖమంత్రి వివరణ

8. ప్రభుత్వ తీర్మానము

సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గించే సభ్యుల సస్పెన్షన్ గురించి

9. వివరణ (కొనసాగింపు)

14-7-2010తేదీన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బీలా వద్ద పోలీసు కాల్పుల సంఘ

ట

నపై హోంశాఖమంత్రి వివరణ

10. 13వ శాసనసభ ఐదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

--------

***ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY***
***DATED THURSDAY, THE 15TH JULY, 2010***
***(The House met at 9.00 a.m. with the Hon'ble Speaker in the Chair)***

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice of by Sri D. Narendra Kumar and others regarding the death of two persons in police firing and injuries to 60 people who are agitating against establishment of power project at Sompet, Srikakulam district , is disallowed.

Adjournment Motion given notice of by Sri Ganta Srinivas Rao garu and others regarding the police firing in Sompet, Srikakulam district , is disallowed.

Adjournment Motion given notice of by Sri K.Sambasiva Rao garu and others regarding the death of two persons in police firing and injuries to several people who are agitating against the establishment of power project at Sompet, Srikakulam district , is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding the death of common men in police firing and injuries to people agitating against establishment of power project at Sompet, Srikakulam district on 14.7.2010, is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the payment of ex-gratia to the persons who died in police firing, ryots and fishermen agitating against establishment of power project at Sompet, Srikakulam district , is disallowed.

All the adjournment motions have been disallowed. The Government is making a statement after the Question Hour.

(INTERRUPTIONS FROM TDP MEMBERS)

Soon after the Question Hour the Government is making a statement. It was agreed upon yesterday that the Government would make a statement today.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్(పొన్నూరు): (సభలో పేపర్ చూపిస్తూ) అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు  చూడండి సార్.

(టిడిపి సభ్యులు, పిఆర్‌పి సభ్యులు  లేచి ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ  సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ అయిపోగానే ఉ.10.30 గంటలకు మినిస్టర్ స్టేట్‌మెంట్ చేస్తారు. దయచేసి కోపరేట్ చేయండి. చాలా బిజినెస్ ఉంది. ఇంపార్టెన్స్ ఉంది కాబట్టి అన్ని డీటెయిల్సు కలెక్ట్ చేసుకుని ఈ రోజు స్టేట్‌మెంట్ చేయమని నిన్ననే చెప్పడం జరిగింది.

SRI P. ASHOK GAJAPATHI RAJU (VIIANAGARAM): Our police are not there to declare war on all people.

(యుద్ధభూమిగా మారిన సోంపేట, పేద ప్రజల వ్యతిరేకి ధర్మాన రాజీనామా చేయాలి అనే ప్లకార్డులను టిడిపి సభ్యులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్:క్వశ్చన్ అవర్ ఉ.10.30 గంటలకు షార్ప్‌గా కంప్లీట్ చేసుకొని we will take it up.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు(నగరి): ఇది చాలా ఇంపార్టెంట్ సర్. ఇద్దరు చనిపోయారు.

మిస్టర్ స్పీకర్: ఇంపార్టెంట్ కాబట్టి క్వశ్చన్ అవర్ కాగానే తీసుకుందాము.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: యుద్ధంలాగా జరిగింది. పోలీసులు వీధులలోకి వెళ్లి కొట్టడం జరిగింది. 150 మందికి గాయాలు అయ్యాయి. ఎంతమంది చనిపోయారో తెలియదు. బ్రతికి ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. కొంతమంది అసలు కనపడడం లేదు. రెండు శవాలు మాత్రమే బయట పడ్డాయి. క్వశ్చన్ అవర్ పోస్ట్‌పోన్ చేసి ఇది టేకప్ చేయండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి): రక్షణ కల్పించవలసిన వారే కాలిస్తే ఎలా? వీరికి అధికారం ఇచ్చింది కాల్చడానికా?

మిస్టర్ స్పీకర్: మీ, మా అందరి ఉద్దేశ్యము ఒకటే. దానిలో ఎటువంటి డౌట్ లేదు. ఉ.10.30కు క్వశ్చన్ అవర్ కంప్లీట్ చేసుకుని we will take it up. వారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ): ఈ ప్రభుత్వం తూటాలతో రాజ్యం చేయాలనుకుంటుంది. ఛాన్స్ దొరికితే ఇక్కడ కూడా పోలీసు వాళ్లు ఫైరింగ్ చేస్తారు.

మిస్టర్ స్పీకర్: ఇక్కడ ఏమి జరిగినా నా రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. దయచేసి అటువంటి మాటలు మాట్లాడవద్దు ప్లీజ్. కోపరేట్ చేయండి. ఈ రోజు ఆఖరి రోజు.

ఉ.9.10

మనం టేకప్ చేద్దాము. దయచేసి కో ఆపరేట్ చేయండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఉ. 10.30 గంటలకు ఈ స్టేట్మెంట్ని తీసుకుందాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాలలో కూర్చున్నారు)

(ఈ సందర్భంగా పి.ఆర్.పికి చెందిన శాసనసభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

Please co-operate. I request you to co-operate. Please co-operate. The main Opposition Party is co-operating. దయచేసి కో ఆపరేట్ చేయండి. Please take your seats. ఉ 10.30 గంటలకు మనం తీసుకుందాము. I don't expect this from you. Please resume your seats. Let us not waste our valuable time. నిన్న డిప్యూటి స్పీకర్ గారు డైరెక్షన్ ఇచ్చారు. దయచేసి కో ఆపరేట్ చేయండి. Please co-operate. The main Opposition Party is co-operating. I request the Members to resume their seats. క్వశ్చన్ అవర్ని ఉదయం 10.30 గంటలకు క్లోజ్ చేసి ఆ ఇష్యూని టేకప్ చేద్దాము. చివరి రోజైనా బిజినెస్ని పూర్తి చేసుకుందాము.

(INTERRUPTIONS CONTINUED)

Please take your seats. రూల్స్ అట్లా ఉండవు. క్వశ్చన్ అవర్ ఫస్ట్ తీసుకోవాలి. నిన్న డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. మెయిన్ అపోజిషన్ పార్టీ కో ఆపరేట్ చేస్తుంది. వాయిదా తీర్మానం రిజెక్ట్ అయ్యింది. Statement will be given.

(ఈ సందర్భంగా పి.ఆర్.పికి చెందిన శాసనసభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**ప్రశ్న నెం.61(2652)**

MR. SPEAKER: Q.No.61(2652) is withdrawn at the request of the Member. Now Q.No. 2488, Minister for Social Welfare………..

### ప్రతి నియోజకవర్గంలో ఏకీకృత వసతి గృహాలు

ప్రశ్న నెం. 62(2488)

శ్రీ షేక్ మస్తాన్ వలీ (గుంటూరు ఈస్ట్)– గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఏకీకృత హాస్టళ్లు ఉన్నాయనే విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఆ వివరాలేమిటి;

ఇ. ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి ఏకీకృత హాస్టళ్లను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయనే విషయం వాస్తవమేనా;

ఈ. అయితే, ఆ వివరాలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్):**

అ. అవునండీ.

ఆ. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ. లేదండీ.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

1

**ANSWER TO QUESTION (B) OF THE STARRED LAQ NO.2488**

**LOCATION OF INTEGRATED WELFARE HOSTEL COMPLEXES (120 NUMBERS)**

| Sl. No. | Name of the District | Name of the place of the IWHC | Department allotted fror administrative control for IWHC |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1 | Srikakulam | 1. Palakonda, Girls | SWD |
| | | 2. Tekkali, Girls | SWD |
| | | 3. Saravakota, Boys | SWD |
| | | 4. Pathapatnam, Boys | SWD |
| | | 5. Gara, Boys | BCW |
| 2 | Vizianagaram | 1. S.Kota, Girls | SWD |
| | | 2. Bobbili, Girls | BCW |
| | | 3. Chinamerangi, Boys | SWD |
| | | 4. Cheepurupalli, Boys | BCW |
| 3 | Visakhapatnam | 1. Kasimkota, Girls | SWD |
| | | 2. Bheemili, Girls (Bheemunipatnam) | BCW |
| | | 3. Atchutapuram, Boys | SWD |
| | | 4. Kotauratla, Boys | BCW |
| 4 | East Godavari | 1. Rajole, Girls | SWD |
| | | 2. Pithapuram, Girls | SWD |
| | | 3. Rajahmundry, Girls | BCW |
| | | 4. Dowlaiswaram, Boys | SWD |
| | | 5. Dwarapudi, Boys | SWD |
| | | 6. Kothapeta, Boys | BCW |
| | | 7. Hasanabad, Boys | SWD |
| 5 | West Godavari | 1. Yernagudem, Girls | SWD |
| | | 2. Chintalapudi, Girls | SWD |
| | | 3. Kalla, Girls | BCW |
| | | 4. Kovvali (v) of Dendulur, Boys | SWD |
| | | 5. Eluru, Boys | SWD |
| | | 6. Maruteru, Boys | BCW |
| 6 | Krishna | 1. Mopidevi, Girls | BCW |
| | | 2. Jaggaiahpet, Girls | TWD |
| | | 3. Machilipatnam, Boys | SWD |
| | | 4. Nuzivedu, Boys | SWD |
| | | 5. Vissannapet, Boys | BCW |
| 7 | Guntur | 1. Krosur, Girls | SWD |
| | | 2. Repalle, Girls | BCW |
| | | 3. Bapatla, Girls | TWD |
| | | 4. Guntur, Boys | SWD |
| | | 5. Venigandla, Boys | SWD |
| | | 6. Brahimana palli, Boys | BCW |
| 8 | Prakasam | 1. Kandukur, Girls | SWD |

| Sl. No. | Name of the District | Name of the place of the IWHC | Department allotted fror administrative control for IWHC |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| | | 2. Kothapatnam, Girls | SWD |
| | | 3. Zarugumalli, Girls | BCW |
| | | 4. Santhanuthalapadu, Boys | SWD |
| | | 5. Chirala, Boys | BCW |
| | | 6. Dornala, Boys | TWD |
| 9 | Nellore | 1. Udayagiri, Girls | BCW |
| | | 2. North Rajupalem, Girls | TWD |
| | | 3. Rapur, Girls | SWD |
| | | 4. Chintavaram, Boys | SWD |
| | | 5. Sullurupet, Boys | SWD |
| | | 6. Venkatagiri, Boys | BCW |
| 10 | Anantapur | 1. Madakasira, Girls | BCW |
| | | 2. Kalyandurg, Girls | BCW |
| | | 3. Gooty, Girls | TWD |
| | | 4. Narpala, Boys | SWD |
| | | 5. Tadipathri, Boys | SWD |
| | | 6. O.D.Cheruvu, Boys (As per the G.O., actually sanctioned at Nallacheruvu) | SWD |
| 11 | Chittoor | 1. Karvetinagar, Girls | SWD |
| | | 2. Kalikiri, Girls | SWD |
| | | 3. Chandragiri, Girls | BCW |
| | | 4. Madanapalli, Boys | TWD |
| | | 5. Srikalahasthi, Boys | SWD |
| 12 | Kadapa | 1. Jammalamadugu, Girls | SWD |
| | | 2. Pulivendula, Girls | TWD |
| | | 3. Proddatur, Girls | BCW |
| | | 4. Rajampet, Girls | BCW |
| | | 5. Chitvel, Boys | SWD |
| | | 6. Khazipet, Boys | SWD |
| | | 7. Nandalur, Boys | BCW |
| 13 | Kurnool | 1. Nandyal, Girls | BCW |
| | | 2. Banaganapalli, Girls | BCW |
| | | 3. Alur, Boys | SWD |
| | | 4. Owk, Boys | SWD |
| | | 5. Atmakur, Boys | TWD |
| 14 | Mahabubnagar | 1. Kollapur, Girls | SWD |
| | | 2. Gadwal, Girls | BCW |
| | | 3. Achampet, Girls | TWD |
| | | 4. Wanaparthy, Girls | BCW |
| | | 5. Kodangal, Boys | SWD |
| | | 6. Mahabubnagar, Boys | SWD |

| Sl. No. | Name of the District | Name of the place of the IWHC | Department allotted fror administrative control for IWHC |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 15 | Nalgonda | 1. Miryalaguda, Girls | SWD |
| | | 2. Nalgonda, Girls | BCW |
| | | 3. Peddavoora, Girls | TWD |
| | | 4. Kodad, Boys | SWD |
| | | 5. Kudakuda, (Suryapet) Boys | SWD |
| 16 | Nizamabad | 1. Kamareddy, Girls | SWD |
| | | 2. Bodhan, Girls | BCW |
| | | 3. Banswada, Girls | TWD |
| | | 4. Nizamabad, Boys | SWD |
| | | 5. Balkonda, Boys | BCW |
| 17 | Medak | 1. Papannapet, Girls | BCW |
| | | 2. Kowdepalli, Girls | TWD |
| | | 3. Toopran, Boys | SWD |
| | | 4. Siddipet, Boys | SWD |
| | | 5. Narayankhed, Boys | BCW |
| 18 | Rangareddy | 1. Ibrahimpatnam, Girls | TWD |
| | | 2. Vikarabad, Girls | BCW |
| | | 3.Shamshabad, Boys | SWD |
| | | 4. Thandur, Boys | SWD |
| 19 | Khammam | 1. Sattupalli, Girls | SWD |
| | | 2. Palwancha, Girls | SWD |
| | | 3.Khammam, Girls | BCW |
| | | 4. Julurpadu, Boys | SWD |
| | | 5. Kusumanchi, Boys | BCW |
| 20 | Warangal | 1. Mahabubabad, Girls | SWD |
| | | 2. Maripeda, Girls | SWD |
| | | 3. Jangoan, Girls | BCW |
| | | 4. Shyampet, Boys | SWD |
| | | 5. Thorrur, Boys | SWD |
| | | 6. Hanumakonda, Boys | BCW |
| 21 | Karimnagar | 1. Jagitial, Girls | SWD |
| | | 2. Peddapally, Girls | SWD |
| | | 3. Vemulawada, Girls | BCW |
| | | 4. Korutla, Boys | SWD |
| | | 5. Manakonduru, Boys | BCW |
| | | 6. Mahamutharam, Boys | TWD |
| 22 | Adilabad | 1. Adilabad, Girls | SWD |
| | | 2. Sirpur (T), Girls | SWD |
| | | 3. Utnoor, Girls | SWD |
| | | 4. Bheemaram, Boys | SWD |
| | | 5. Mancherial, Boys | BCW |

| Sl. No. | Name of the District | Name of the place of the IWHC | Department allotted fror administrative control for IWHC |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 23 | Hyderabad | 1. Gagan Mahal (V), Himayatnagar (M), Boys | SWD |
| | | | |
| | | | PILLI SUBHASH CHANDRABOSE MINISTER FOR SOCIAL WELFARE |
| | | | |

శ్రీ షేక్ మస్తాన్ వలీ : అధ్యక్షా, 2004-09 సంవత్సరం వరకూ సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఈ రాష్ట్రం కొత్త ఒరవడితో ముందు వెళ్లింది. విద్యార్థులు ఒక చోట, విద్యాపాఠశాలలు ఒక చోట అట్లాగే విద్యా హాస్టల్స్ ఒక చోట ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. హాస్టల్స్, పాఠశాలలు ఒకే చోట ఉండాలని, విద్య చెప్పే టీచర్స్ కూడా వారితోనే ఉండాలనే ఆకాంక్షతో, పేద, బడుగు, బలహీన వర్గాల వారిని విద్యా పరంగా ముందు తీసుకెళ్లాలనే తలంపుతో రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా గుంటూరు జిల్లాలో రమారమి ఆరు హాస్టల్స్‌ని కేటాయించడం జరిగింది. ఆరు హాస్టల్స్‌లో కేవలం ఒక బిల్డింగ్ కన్స్‌ట్రక్షన్ మాత్రమే జరిగింది. ఎస్.సి, ఎస్.టి, బి.సి వర్గాలకు చెందిన బాగా చదువుతున్న విద్యార్థులు అక్కడే ఉండాలని, టీచర్స్ దగ్గర ఉంటే , వాళ్లతో ఇంటిమసీ పెరిగి, మంచి ప్రయోజకులు కావాలనే తలంపుతో దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఏకీకృత హాస్టల్ విధానాన్ని నేటి ముఖ్యమంత్రి అయిన రోశయ్య గారు ముందుకు తీసుకెళ్తున్నారు. గుంటూరులో అయిదు హాస్టల్స్ అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. గుంటూరు, చిలకలూరిపేట, బ్రాహ్మణపల్లి, రేపల్లెలో హాస్టల్ బిల్డింగ్స్ నిర్మాణం జరగలేదు. మీ ఆదరాభిమానాలతో మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీకి ఛైర్మన్‌ని అయ్యాను. ఆర్థికంగా బలహీనంగా ఉన్న మెరిట్ ముస్లిమ్ మైనారిటీ విద్యార్థులకు ఈ హాస్టల్స్‌లో వన్ పర్సెంట్ ప్రవేశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. గుంటూరు నగరంలో ఈ సామాజిక వర్గానికి సంబంధించిన వారు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి గుంటూరులో ఏకీకృత హాస్టల్‌ను ప్రారంభించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. రాములు (అచ్చంపేట): అధ్యక్షా, రాష్ట్రంలో 120 ఏకీకృత హాస్టల్స్ నిర్మాణాలను చేపడుతున్నారు. ఇది మంచి పథకం. ఒకొక్క హాస్టల్‌కి ఎంత డబ్బు ఖర్చుపెడుతున్నారు, భవన నిర్మాణాలకు ఎంత డబ్బు ఖర్చుపెడుతున్నారు, ఇతర అవసరరాలకు ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నారు మంత్రి గారు తెలియజేయాలి. 120 హాస్టల్స్‌లను ఏ ఏ జిల్లాలకు ఇచ్చారు. ఆ హాస్టల్స్ నిర్మాణం ఏ ఏ స్థాయిలలో ఉన్నాయి? మా మహబూబ్‌నగర్ జిల్లాలో 6 హాస్టల్స్‌ను ఇవ్వడం జరిగింది. మా అచ్చంపేట లోని నిర్మిస్తున్న ఏకీకృత గర్ల్స్ హాస్టల్‌ని అధికారులతో మేము పరిశీలించడం జరిగింది. అక్కడ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. ఆ విధంగా ఉంటే రెండు, మూడు సంవత్సరాలైనా పూర్తి అవ్వవు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఈ నిర్మాణాలను చేపట్టి, ఈ విద్యా సంవత్సరంలోనే విద్యార్థులకు చక్కటి వసతి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అక్కడ కాంపౌండ్ వాల్స్ మరియు ఇతర అవసరాలకు డబ్బు లేదని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం త్వరగా ఈ హాస్టల్స్‌ను పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ బండారు సత్యానందరారు(కొత్తపేట): అధ్యక్షా, ఏకీకృత హాస్టళ్ల నిర్మాణం అనేది మంచి కార్యక్రమం. వీటిని ప్రస్తుతం 120 చోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. మిగతా అన్ని నియోజకవర్గాలలో కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అన్ని నియోజక వర్గాలలో ఈ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఎప్పటిలోగా అవి పూర్తి చేస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను. ఉన్న కొన్ని హాస్టల్స్‌కి బిల్డింగ్స్ లేవు. స్థలాలు లేక బిల్డింగ్స్‌ని ఏర్పాటు చేయలేకపోతున్నారు. అదే విధంగా అకామొడేషన్, కాంపౌండ్ వాల్స్, బాత్‌రూమ్స్, టాయిలెట్స్ వంటి వసతులు ఉండడం లేదు. ఈ సభలో చాలా సార్లు చర్చ కూడా వచ్చింది. ఆ విషయంలో కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. హాస్టల్స్‌కి బిల్డింగ్స్ లేని చోట శాశ్వత బిల్డింగ్స్‌ని ఏర్పాటు చేయాలి. ఏకీకృత హాస్టల్స్ అన్ని నియోజకవర్గాలలో ఏర్పాటు చేస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి అయిన డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ఆలోచన ఏమిటంటే to develop the integrity among the students on basic education అనే కాన్సెప్ట్‌తో 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌ను మంజూరు చేయడం జరిగింది. 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌కి సంబంధించి మొట్టమొదట, దీని కాస్ట్‌ను 1.50 కోట్ల రూపాయలకు ప్రతిపాదించగా తరవాత 1.68 కోట్ల రూపాయలకు రివైజ్ చేశారు. 120 హాస్టల్స్‌లో 77 హాస్టల్స్ గ్రౌండ్ అయ్యాయి. మిగతా వాటిలో కొన్నింటికి ల్యాండ్ లేదు. ఎన్ని సార్లు టెండర్లు పిలిచినా కూడా ఎవరూ ముందుకు రాకపోవడం వల్ల నిలిచిపోయాయి. 77 హాస్టల్స్‌లో ఇప్పటివరకూ 33 కంప్లీట్ అయ్యాయి, 44 ప్రోగ్రెస్‌లో ఉన్నాయి, 43 హాస్టల్స్‌కి సంబంధించి మళ్లీ టెండర్స్ పిలుస్తున్నాము, కొన్నింటికి సైట్ ఐడెంటిఫికేషన్ చేస్తున్నాము, ఈ విధమైన దశల్లో ఉన్నాయి. దీంట్లో ఎస్.సి గర్ల్స్‌కి 66 హాస్టల్స్, బి.సి లకు 40 హాస్టల్స్, ట్రైబల్స్‌కు 14 హాస్టల్స్‌ను నిర్మించవలసి ఉంది. షెడ్యూల్డ్ కాస్ట్ స్టూడెంట్స్‌కి డెబ్బై శాతం, బి.సి (c) కి 12 పర్సెంట్, మిగతా బి.సి లకు 9 పర్సెంట్, ఎస్.సిలకు 5 శాతం, ఒ.సిలకు నాలుగు శాతం ఈ విధంగా దీంట్లో రిజర్వేషన్స్ ఉన్నాయి. ఈ 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌లో 77 హాస్టల్స్ పురోగతిలో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వచ్చే సంవత్సరంలో ఇంకొక 120 హాస్టల్స్‌ని మంజూరు చేయాలని అందుకు సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపించమని ఆదేశాలు ఇచ్చారు.

ఉ.9.20

మొట్టమొదట ఇవి నిర్మించడానికి హడ్కో లోన్‌కు వెళ్లాలని నిర్ణయించాం. దాదాపు మొదటి ఫేజ్‌లో 46.98 కోట్ల రూపాయల రుణం మంజూరైనది. కానీ ప్రభుత్వం తరవాత ఒక నిర్ణయం తీసుకుంది. హడ్కోలో రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ ఎక్కువగా ఉందని, దానిని ఆపివేసి ప్రభుత్వ నిధులతోనే వీటిని నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలో రెండు, మూడు చోట్ల అనగా గుంటూరు, ప్రకాశం జిల్లాలో సంతనూతలపాడులో మాత్రమే సైట్లు లేకపోవడం వల్ల ఇబ్బంది ఎదురైంది. అటువంటి చోట్ల సైటు గురించి నిన్ననే కలెక్టర్‌తో మాట్లాడడం జరిగింది. కలెక్టర్ సైటు సిద్ధం చేసి ఉంచుతామని, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ మంజూరు చేయమని కోరారు. 43 హాస్టళ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచాం. వాటిలో 19 నిర్మించడానికి అగ్రిమెంట్లు కూడా అయ్యాయి. మిగిలినవి టెండర్లు పిలిచి ఫైనలైజ్ చేస్తాం. మొత్తం 43 హాస్టళ్లను తప్పకుండా గ్రౌండ్ చేస్తాం. వచ్చే సంవత్సరం అదనంగా మరో 120 హాసళ్లను తీసుకరావాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. తప్పకుండా ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. మొన్ననే కేంద్ర మంత్రి గౌరవనీయులు చిదంబరం గారు చిత్తూరు జిల్లాలో ప్రారంభోత్సవం చేశారు. మంచి ఎమెనిటీస్‌తో హాస్టళ్లు ప్రారంభమవుతున్నాయి. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లను ప్రతి నియోజకవర్గంలో నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## మేఘమథన కార్యక్రమం

ప్రశ్న నెం.63 (2668)

సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి), బి.కె.పార్థసారథి(పెనుకొండ), పిఅబ్దుల్ ఘని(హిందూపూర్) – గౌరవనీయులైన వ్యవసాయ, వర్షాభావ ప్రాంతాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్నిసార్లు మేఘమథనం కార్యక్రమాన్ని నిర్వహించింది, దీనికోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత;

ఆ) ఈ విషయంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయిన విషయం వాస్తవమేనా;

ఇ) మేఘమథనం నుండి మంచి ఫలితాలు సాధించడంలో ప్రభుత్వం విఫలమైన విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**వ్యవసాయ, వర్షాభావ ప్రాంతాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి):**

అ) 2003 నుంచి 2009వరకు ఏడు రుతుపవనాల సంవత్సరాలకు ఏడుసార్లు మేఘమథన కార్యక్రమాన్ని నిర్వహించడమైంది. దీనికోసం రూ.73,73,57,179/-లను ఖర్చు చేయడమైంది.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అనగా 2004 నుంచి 2009 వరకు సంవత్సరం వారీగా మేఘమథనం మీద ఏటా ఎంత మొత్తం ఖర్చు చేశారు? ఎంత మొత్తం ఖర్చు పెట్టినది ఇచ్చారు కానీ ప్రతి ఏటా ఎంత మొత్తం ఖర్చు పెట్టాలో చెప్పాలి. ఈ విధంగా ఖర్చు పెట్టడంవల్ల ఎన్ని మిల్లీమీటర్ల వర్షపాతం ఆ ప్రాంతంలో పెరిగిందో ఆ వివరాలు కూడా స్పష్టంగా చెప్పాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను. రెండోది, గతంలో మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అగ్ని ఏవియేషన్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చినపుడు మామీద బురదజల్లారు. కానీ మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి అదే అగ్ని ఏవియేషన్ కంపెనీకి 2004వ సంవత్సరం నుంచి ఏకపక్షంగా కాంట్రాక్టు ఇచ్చిన మాట వాస్తవమా, కాదా? ఆ సంస్థకు తగిన సాంకేతిక పరిజ్ఞానం లేదని ఆరోజు మామీద మీరు దుమారం లేపారు. మరలా మీరు వారికే ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? సిరి ఏవియేషన్ కంపెనీ, ఇతర సీనియర్ ఏవియేషన్ కంపెనీలు వచ్చినప్పటికీ కూడా వారికి కాంట్రాక్టు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటి? 2009-10లో గ్లోబల్ టెండర్లు ఆహ్వానించారు. గ్లోబల్ టెండర్లు పిలిచినపుడు టెండరు దాఖలుచేయడానికి రెండు నెలల గడువు ఇవ్వాలి. అలా ఇవ్వకుండా తక్కువ సమయం మాత్రమే ఇవ్వడం వేరే సంస్థలు టెండరు దాఖలు చేయకుండా చేయడానికా? మామూలుగా మేఘమథనం కార్యక్రమం ఎలా ఉందంటే ఆకాశంలో మేఘాలు ఉంటే విమానాలు పోవు. మేఘాలు లేనపుడు విమానాలు మేఘమథనానికి వెళతాయి. ఈ పథకం కోసం సుమారు 130 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లు ప్రజలలో అపవాదు ఉంది. ఆస్ట్రేలియాలో కూడా మంచి ఫలితాలు రాలేదని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మీరు ఎందుకు అభివృద్ధి చేయలేదు? మేఘమథనం చేయడానికి అవసరమైన రాడార్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించలేదు. కురిసిన వర్షాన్ని కొలిచే రెయిన్‌గేజ్‌లు అంతకంటె లేవు. ఉపగ్రహ ఛాయాచిత్రాలను చూసుకుని మేఘమథనం నిర్వహించలేదు. దీనివలన కోట్లాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగమవుతున్నది. మేఘమథనం జరిపినా, జరపకపోయినా వర్షాలు మాత్రం కురవలేదు గానీ ...............(మైక్ కట్ చేయబడింది)

(మైక్ ఇవ్వాలని శ్రీ పల్లె రఘునాథరెడ్డి కోరసాగారు)

MR.SPEAKER: Please ask direct question. You are going on giving speech. It is question hour. ప్రశ్నోత్తరాల సమయంలో ఉపన్యాసం చేస్తే ఎలాగండీ?

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఆ ఒప్పందంలో ఒక నిబంధన ఏమిటంటే మేఘమథనం జరిపినా, జరపకపోయినా రోజుకు ఆ సంస్థకు 22 లక్షల రూపాయలు ఇవ్వాలని ఉంది. దీనివలన విమానాలు ఎగరకపోయినా ప్రజాధనానికి అనగా ప్రభుత్వ ఖజానాకు చిల్లుపడుతుంది. వీటన్నింటికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.అబ్దుల్ ఘనిః అధ్యక్షా, భారతదేశంలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ తరువాత అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతం అనంతపురం జిల్లా. ఈ జిల్లాలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటికి 17 సార్లు భయంకరమైన కరవు వచ్చింది. తాగడానికి గానీ, వ్యవసాయానికి గానీ తగిన నీరు లేక రైతులు, ప్రజలు అనేకరకాలైన ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో అనంతపురం జిల్లాలో మేఘమథనం ఎన్ని సార్లు జరిపారు, మండలాల వారీగా ఎంత వర్షపాతం నమోదైనదీ సమాధానం చెప్పాల్సిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః అధ్యక్షా, మేఘమథనం మొదలుపెట్టినప్పటినుంచి ఇప్పటివరకు 84 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. దీని వలన వచ్చిన ఫలితాలను ప్రభుత్వం ఏమైనా అసెస్ చేసిందా? ఇంతకు ముందు ఆ శాఖాధికారిగా ఉన్న ఐఏఎస్ అధికారి చెల్లప్పగారు మంత్రిగారికి ఒక నోట్ పెట్టారు. ఏమనంటే, It is therefore for orders, cloud seedling operation following the above procedure and send a data for the last four years for analysis. అంటే గత నాలుగు సంవత్సరాల నుంచి డేటాను అనలైజేషన్‌కు పంపించాలని, సరైన ఫలితాలు లేవు కాబట్టి ఈ పథకాన్ని ఆపమని చెప్పారు. అదే విధంగా మరొక ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఏఎస్ ఆఫీసర్ అయిన మనోహర్ ప్రసాద్‌కు ఆ సంస్థవారు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఆ విషయమై ఆ ప్రిన్సిపల్ సెక్రటరీగారు ఛీఫ్ సెక్రటరీకి ఒక లేఖ రాశారు. ఆయన తరువాత సర్వీసుకు రిజైన్ చేశారు. అటువంటి సంస్థ పట్ల ఈ ప్రభుత్వం ఎందుకు ప్రేమ చూపుతున్నది, దేనికోసం చూపుతున్నదీ స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. కేల్కర్ కమిటీ నివేదికపై ఏమి చర్యలు తీసుకొన్నారో స్పష్టం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా వ్యవసాయ శాఖ మేఘమథనంకోసం తీసుకున్న జిల్లాలను, చేసిన ఖర్చును చూస్తే జిల్లాలు, మండలాలు తగ్గిపోతున్నాయి కానీ ప్రభుత్వం చేసిన ఖర్చు మాత్రం పెరిగిపోతున్నది. మథనం వల్ల వర్షం ఏమో గానీ కొంత మందికి కనకవర్షం కురుస్తుంది. ముఖ్యంగా ఆ శాఖ మంత్రిగారి మీద మాత్రం వర్షం కురుస్తుంది. కాబట్టి దీని ఫలితాలను ప్రభుత్వం అసెస్ చేసిందా, చేస్తే, ఆ ఫలితాలు ఏమిటో ఈ సభ ముందు ఉంచాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ బి.కె.పార్థసారథిః అధ్యక్షా, మేఘ మథనం ద్వారా వర్షం కురిపించడానికి విమానాలు గాలిలో ఎన్ని గంటలు ఎగిరాయి, గంటకు ఎంత ఖర్చయ్యింది చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జూల కంటి రంగారెడ్డి(మిర్యాలగూడ)ః అధ్యక్షా, మేఘమథనం మన రాష్ట్రంలో జరుగుతూవుంటే పక్క రాష్ట్రాల్లో వర్షాలు పడ్డాయి. మన రాష్ట్రంలో మాత్రం దీనివల్ల ఫలితాలొచ్చినట్లుగా ఏ మాత్రం అనిపించటం

లేదు. చాలామంది శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా దీని వల్ల ఫలితాలు రావటం లేదని అన్న తరువాత కూడా రూ. 83 కోట్ల పైచిలుకు దీని మీద ఖర్చు పెట్టేకంటే వ్యవసాయ రంగం మీదనో, రైతాంగానికి సంబంధించిన వేరే కార్యక్రమాలపై ఖర్చు పెట్టివుంటే ఉపయోగపడేది కదా? ఫలితాలివ్వని కార్యక్రమాలకు ఇంత పెద్దయెత్తున డబ్బు ఖర్చు పెట్టటమనేది అన్యాయమన్న విషయాన్ని మీరు ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? ఆ రకంగా మీరు ఎందుకు ఆలోచించలేదని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, 2003లో ప్రస్తుతమున్న ఎంపి అనంత వెంకట్రామిరెడ్డి గారు అనంతపురం జిల్లాలో తీవ్రమైన కరువుంది, వర్షాలు రావడం లేదు కాబట్టి మేఘమథనం చేపట్టాలని ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నప్పుడు ఆనాటి ప్రభుత్వం మేఘమథనాన్ని సెప్టెంబర్‌లో స్టార్ట్ చేశారు. అప్పుడు రాడార్స్ ఏమీ లేకుండా ఒక్క అనంతపురం జిల్లాలోనే మేఘమథనం కార్యక్రమాన్ని చేశారు. 2004లో మా ప్రభుత్వం వచ్చిన తరువాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆ రోజున అనంతపురం పర్యటనకు వచ్చినప్పుడు దానిని ఒక ఎన్నికల వాగ్దానంగా ఇచ్చి శాశ్వత ప్రాతిపదికన దానిని చేపడతామని అనౌన్స్ చేశారు. దానికనుగుణంగానే రెయిన్ షాడో డెవలప్‌మెంట్ ఏరియా అని ఒక డిపార్ట్‌మెంటును ఫ్లోట్ చేసి 2004లో గ్లోబల్ టెండర్లు పిలవడం జరిగింది. గ్లోబల్ టెండర్లు పిలిచి మూడు ఎయిర్ క్రాఫ్ట్స్, రెండు రాడార్లు యూజ్ చేసి రాష్ట్రంలోని 510 మండలాలలో మేఘమథనం కార్యక్రమం చేస్తే ఆ రోజున అంతర్జాతీయ శాస్త్రవేత్తల వర్క్‌షాపులో జరిగిన చర్చల మేరకు enhancement of rainfall was 4.76 per cent. 2005 లో 476 మండలాలలో చేశాము. ఆనాడు కూడా మూడు ఎయిర్‌క్రాఫ్ట్‌లు, రెండు రాడార్లు ఉపయోగించాము. దానిని కూడా గ్లోబల్ టెండర్స్ ద్వారా పిలిచాము. అప్పుడు enhancement of rainfall was 13.65 per cent. 2006 లో టెండర్లు పిలవలేదు. అంతకుముందు 2005 లో ఏవైతే టెండర్లు పిలిచామో, అవే రేట్‌కి ఈ సంవత్సరం కూడా ఇచ్చాము. ఆ ఇయర్ బాగా లేటయ్యింది. అంతకుముందు జూన్, జూలైలో స్టార్ట్ చేస్తే ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో స్టార్ట్ చేయడం జరిగింది. అందువల్ల, టెండర్స్ పిలవడానికి ఆలస్యం జరిగినందువల్ల 2005 రేట్లకే ఇవ్వడం జరిగింది. అప్పుడు, రెండు రాడార్లు, రెండు ఎయిర్‌క్రాఫ్ట్‌లు యూజ్ చేయడం జరిగింది. అప్పుడు enhancement of rainfall was 14.24 per cent. 2007 లో మళ్లీ గ్లోబల్ టెండర్లు పిలవడం జరిగింది. జూన్, జూలైలోనే ప్రారంభం చేశాము. రెండు ఎయిర్‌క్రాఫ్ట్‌లు, రెండు రాడార్లు పంపించడం జరిగింది. అప్పుడు, 566 మండలాలలో మేఘమథనం కార్యక్రమం జరిగింది. 2008 లో కూడా టెండర్లు పిలవలేదు. అంతకుముందున్న ధరకే ఇవ్వడం జరిగింది. దాన్లో కూడా 17 శాతం ఎన్‌హాన్స్‌మెంట్ వుంది. అప్పుడు, మూడు ఎయిర్‌క్రాఫ్ట్‌లు, రెండు రాడార్లు ఉపయోగించి, 558 మండలాలను చేయడం జరిగింది. మొత్తానికి ఏడు సంవత్సరాల్లో నాలుగు సంవత్సరాలు టెండర్లు పిలవడం జరిగింది, మూడు సంవత్సరాలు టెండర్లు పిలవలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు సంవత్సరాలు ఏవైతే టెండర్లు పిలవలేదో, అంతకుముందు సంవత్సరానికి ఇచ్చిన ధరలకే వారికే ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు కేల్కర్ కమిటీ గురించి అడిగారు. ఈ మేఘమథనం కార్యక్రమం బాగా జరుగుతుంది. దాన్ని కంటిన్యూ చెయ్యాలని, టెక్నికల్ సపోర్టు ఇంకా ఎక్కువగా వాడుకోవాలని వారు చెప్పడం జరిగింది.

అధ్యక్షా, డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, అప్పటి కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖామంత్రి కపిల్ సిబాల్ గారికి ఈ మేఘమథనం కార్యక్రమాన్ని భారత ప్రభుత్వమే చేపట్టవలసిందిగా కోరుతూ ఒక వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగానే వారు గత సంవత్సరం అనగా 2009-2010 లో ఒక రాడారు, రెండు ఎయిర్ క్రాఫ్ట్‌లు పెట్టి దాదాపు 15 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రయో

గాత్మకంగా చేశారు. కానీ, వారు చేసిన కార్యక్రమం క్లౌడ్ సీడింగ్ కాదు. వారు చేసినటువంటిది మేఘాల యొక్క భౌతిక ధర్మమేమిటంటే, మేఘమథనానికి ఉపయోగపడే మేఘాలు ఏమిటి, ఉపయోగపడని మేఘాలు ఏమిటి, ఏ ప్రాంతంలో మేఘమథనం చేస్తే అనుకూల ఫలితాలు వస్తాయి, ఏ ప్రాంతంలో అనుకూల ఫలితాలు వుండవన్నది నిర్ధారించింది. వారు నిర్ధారించిన మేరకు కోస్టల్ ఏరియాలో, ఫారెస్టు ఏరియాలో న్యూక్లియర్ సైజు బాగా పెద్దగా వుంటుంది కాబట్టి, వర్షాలు సహజంగానే వస్తాయి. కానీ, డ్రై ఏరియాస్ అంటే తెలంగాణాలో, రాయలసీమలో న్యూక్లియర్ సైజు తక్కువగా అంటే 0 .5 మైక్రాన్లు వుంటుంది. దాని సైజు గనుక, కనీసం ఒక మైక్రాన్‌కు పెంచగలిగితే, వర్షాలు పడే అవకాశాలు మెండుగా వుంటాయి. అందుకనే ఈ ప్రాంతాల్లో మేఘాలు అలా కదిలిపోతాయి గాని, వర్షాలు కురిసే సందర్భాలు తక్కువని వారు చెప్పడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో మేఘమథనం జరుగుతున్నప్పుడు కూడా వారు వచ్చి ఇక్కడ స్టడీ చేయడం జరిగింది. మనం పంపించిన ఎయిర్‌క్రాఫ్ట్ మరియు రాడార్లు కూడా అన్ని సైంటిఫిక్‌గానే పనిచేస్తున్నాయని అగ్రీ అయ్యారు. వారు ఒప్పు కున్న దరిమిలా ఈ సంవత్సరం టెండర్లు పిలిచారు. టెండర్లు పిలిచి కేంద్ర ప్రభుత్వమే ఈ మేఘమథనం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని అగ్ని ఏవియేషన్‌కు ఏ రకంగా ఇచ్చారని అన్నారు. మేము గ్లోబల్ టెండర్స్ పిలిచినప్పుడు వారు వేసిన ఫైనాన్షియల్ బిడ్లో గాని, టెక్నికల్ బిడ్లో గాని వారు క్వాలిఫై అయ్యారు. దానికి సంబంధించి ఐదుగురు సీనియర్ ప్రిన్సిపల్ సెక్రటరీలతో ఒక కమిటీ వుంది. ఆ కమిటీ నిర్ణయించిన ప్రకారమే అగ్ని ఏవియేషన్ కంపెనీకి పనులు అప్పగించడం జరిగింది. భారత ప్రభుత్వం వారు కూడా మేఘ మథనం కార్యక్రమం జరిపినప్పుడు, అగ్ని ఏవియేషన్ కంపెనీ వారే టెండర్లు దక్కించుకున్నారు. ముంబై మున్సి పల్ కార్పోరేషన్ వాళ్లు కూడా ఇంతకుముందు మేఘమథనం కార్యక్రమం చేశారు. వారు టెండర్లు పిలిచినప్పు డు కూడా అగ్ని ఏవియేషన్ కంపెనీనే టెండర్లు దక్కించుకుంది. అట్లాగే రాజస్థాన్ గవర్నమెంట్ చేసినప్పుడు కూడా ఇదే కంపెనీకి ఈ పనులు దక్కాయి. మళ్లీ భారత ప్రభుత్వం చేసినప్పుడు కూడా వాళ్లకే టెండర్లు దక్కాయి. గౌరవ సభ్యులు దయచేసి, వెబ్‌సైట్‌లో ఒకసారి డౌన్‌లోడ్ చేసుకుని చూడండి. దాదాపు 37 దేశాల్లో ఈ రోజు మేఘమథనం కార్యక్రమం చేస్తున్నారు. చైనా, యూ.ఎస్.లలో ఇంకా చేస్తున్నారు. ఆస్ట్రేలియాలో ఆపే శారన్నారు గాని, ఆపేయలేదు. మూడు, నాలుగు సంవత్సరాల క్రితం నేను ఆస్ట్రేలియా వెళ్లినప్పుడు వారు కూడా చేస్తున్నారు. సౌతాఫ్రికా, రష్యా, కెనడా, జపాన్ ఇలాంటి దేశాల్లో ఇంకా ఈ కార్యక్రమం జరుగుతోంది. నేను మొన్న కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖామంత్రి పృధ్వీరాజ్ చౌహాన్ గారికి కూడా మన రాష్ట్రంలో కంటిన్యూ చేయమని లేఖ రాయడం జరిగింది. మా రాష్ట్రంలో జెఎన్‌టియూకు సంబంధించిన 25 మంది శాస్త్రవేత్తలు దీంట్లో బాగా తర్ఫీదై వున్నారు. దానికి సంబంధించిన పూర్తి సామర్థ్యం మా దగ్గర వుందని నేను వారికి ఆ లేఖలో తెలియజేయడం జరిగింది. అందువల్ల వీలైనంత ఎక్కువగా మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరిగేటట్లు చూడ మని చెప్పడం జరిగింది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు మేము అడిగిన వాటికి కాక వేరే విషయాలకు సమా ధానం చెప్పారు. ప్రతి రోజు మేఘాలు మథించినా, మథించకపోయినా, రూ. 22 లక్షలు చెల్లిస్తున్న మాట వాస్త వమా? విమానాలు ఎగరకపోయినా ఎన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇంతవరకు కంపెనీకి దారాదత్తం చేసింది? ఆ రోజున అగ్ని ఏవియేషన్ కంపెనీకి మేమేదో కాంట్రాక్టులో తప్పు చేశామని ఆరోపణలు చేశారు. గ్లోబల్ టెండర్లు పిలిచామన్నారు. సిరి కంపెనీ ఎబిఎన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వంటి హేమాహేమీలైన కంపెనీలు పాల్గొన్నా, ఈ అగ్ని ఏవియేషన్ కంపెనీకి మాత్రమే టెండర్లు ఇచ్చారు. దీంట్లో ఆంతర్యమేమిటి?

ఉ. 9.40

గడువు ఎంతిచ్చారో చెప్పండి. ఒక వారం గడువిస్తారా? అంటే అర్హులైన వారు టెండర్లలో పాల్గొనకుండా చేయాలనే ఉద్దేశంతో ఇచ్చారు. ఇంకొకటి 2010 జనవరి, 13 వ తేదీన ఏడాదిపాటు మేఘ మథనం నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమా, కాదా? ఇంతకుముందే మంత్రి గారు చెప్పారు. జెఎన్‌టియూలో Centre for Atmospheric Sciences and Weather Modification Technology లో సాంకేతిక పరిజ్ఞానముంది అని చెప్పారు. కనీసం మౌలిక సదుపాయాలు లేవు. ఇప్పుడు పోదాం చెప్పమనండి. వాళ్లకు కావాల్సిన మౌలిక సదుపాయాలకు సంబంధించి కూడా మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ఇదివరకే చెప్పాను. ఇక్కడే కాదు. రాజస్థాన్‌లో గాని, ముంబాయిలో గాని, even భారత ప్రభుత్వం చేపట్టిన టెండర్లలో కూడా అగ్ని ఏవియేషన్‌కే కాంట్రాక్టు వచ్చింది. టెండర్లు పిలిచినప్పుడు ఎవరైతే ఫైనాన్షియల్ బిడ్లో, టెక్నికల్ బిడ్లో క్వాలిఫై అవుతారో వాళ్లకే కాంట్రాక్టు వస్తుంది. రెండేళ్ల క్రితం నేను అందరు ఫ్లోర్ లీడర్లకు ఉత్తరాలు రాశాను. ఇదిగో టెండర్లు పిలిచాము, ఇంకా 40 రోజుల సమయముంది, మీక్కూడా వీళ్లకు మించిన మంచి నిష్ణాతులెవరైనా వుంటే వాళ్లు కూడా టెండర్లలో పార్టిసిపేట్ చేసే విధంగా సహాయం చేయండని కూడా చెప్పడం జరిగింది. కానీ దానికెవ్వరూ రెస్పాండ్ కాలేదు. ఫలానా వారికి ఇవ్వాలని గానీ, ఎవరికివ్వాలనేది గానీ నేను నిర్ణయించేది కాదు. దానికొక కమిటీ వుంది. ఆ కమిటీలో ఐదుగురు సీనియర్ ప్రిన్సిపల్ సెక్రటరీలున్నారు. వాళ్లు నిర్ణయించేదే గాని, నేను నిర్ణయించేది కాదు. ఈ సంవత్సరం స్టాప్ చేశారు కదా అంటే... We have deferred. We have not stopped. We have deferred for this year with a hope – భారత ప్రభుత్వం కూడా చేస్తోంది కాబట్టి, వాళ్లు చేస్తున్నది కూడా ఉపయోగించుకోవాలనేదే మా ఉద్దేశం. గంటకు ఎంత ఖర్చుపెట్టారు, ప్రతిరోజూ ఎంతిస్తున్నారు, ఏమిటనే వివరాలు వారు అడిగారు. I will ask my Officers to send the total details to the Hon'ble Members. ఈ ఏడు సంవత్సరాల్లో జరిగిన పూర్తి వివరాల హార్డ్ కాపీలను వారికి పంపివ్వమని అధికారులకు చెబుతాను. Every thing is available in the website. ఇది foolproof గా వుంది. ప్రశ్నలు వేసిన వాళ్లందరితోబాటు, మిగిలిన ఫ్లోర్ లీడర్లకు కూడా సమాచారం పంపడం జరుగుతుంది.

MR. SPEAKER: You send it. Yes, Q.No. 2807, Minister for Arogyasri.

శ్రీ పయ్యావుల కేశవ్ : సార్, ఫుల్ డీటేల్స్ ఇవ్వమనండి. గవర్నమెంట్‌కు ఒక చిన్న సజెషన్ సార్..

MR. SPEAKER: I have gone to the next question. I am running short of time. Please.

**రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద వైద్య శిబిరాలు**

ప్రశ్న నెం. (64) 2807

సర్వశ్రీ/ శ్రీమతి జి. కుతూహలమ్మ(గంగాధర నెల్లూరు), బి. సత్యవతి (ఆముదాలవలస), జి. ప్రసాద్ కుమార్(వికారాబాద్), పేర్ని వెంకటరామయ్య(మచిలీపట్నం), నేనావత్ బాలూ నాయక్(దేవరకొండ) – గౌరవనీయులైన ఆరోగ్యశ్రీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ)	రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి ఈ పథకం క్రింద నిర్వహించిన వైద్య శిబిరాలు ఎన్ని;

ఆ)	చికిత్స కోసం గుర్తించిన రోగుల సంఖ్య ఎంత ;

ఇ)	సదరు పథకం క్రింద చికిత్స పొందిన రోగుల సంఖ్య ఎంత?

ఆరోగ్యశ్రీ, ఆరోగ్య భీమా, 104, 108, వైద్య మౌలిక సదుపాయాల శాఖా మంత్రి (శ్రీ పితాని సత్యనారాయణ)

అ)	19251 ఆరోగ్య శిబిరాలను నిర్వహించి, 33.28 లక్షల మంది రోగులను పరీక్షించడమయింది.

ఆ)	ఈ పథకం క్రింద తదుపరి నిర్ధారణ, చికిత్స కోసం 2,17,545 మంది రోగులను ఆరోగ్య శిబిరాల నుండి నెట్‌వర్క్ ఆసుపత్రులకు పంపడమయింది.

ఇ)	6,69,221 మంది రోగులకు చికిత్స చేయడమయింది.

శ్రీమతి జి. కుతూహలమ్మ: అధ్యక్షా, మినిస్టరు గారు ఇన్ని లక్షల మందికి చికిత్స చేశారని చెప్పారు. ఇంతమందికి ఎంత డబ్బు ఖర్చయ్యిందో చెప్పలేదు. సంబంధిత హాస్పిటల్స్‌కు చెల్లించాల్సిన బిల్లులు ఇంకా పెండింగులో ఎన్ని వున్నాయనేది మాత్రం చెప్పలేదు. అది కూడా చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి బి. సత్యవతి : అధ్యక్షా, ఈ ఆరోగ్యశ్రీ పథకం పేదల పాలిట సంజీవని. ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆరోగ్యశ్రీకి విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముంది. ఇందాక మినిస్టరు గారు చెప్పినట్లు, ఈ పథకం క్రింద ఎక్కడెక్కడ, ఏయే హాస్పిటల్స్ వారు వైద్యం చేశారు? దీనివల్ల ఎంతమంది రోగులకు ఎంత ఖర్చయ్యింది? అలాగే ఫెయిల్యూర్స్ ఏమన్నా వున్నాయా? వుంటే ఆ జబ్బుల తాలూకు వివరాలు ఎక్కడెక్కడ, ఏమిటన్నది తెలియజేయాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఆరోగ్యశ్రీ క్రింద ఏయే జబ్బులకు ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు? ముఖ్యంగా చాలా హాస్పిటల్స్‌లో యాక్సిడెంట్ కేసులను చేర్చుకోవడం లేదు. యాక్సిడెంట్ కేసుల్లో ఎక్కువగా ఆటోల్లో పోయే వాళ్లు, హైవేలో పోయే పేద వాళ్లు చాలామందికి యాక్సిడెంట్లు అవుతున్నాయి. ఇమిడియట్‌గా ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన పరిస్థితులున్నప్పుడు, ఆరోగ్యశ్రీ క్రింద మాకు యాక్సిడెంట్ కేసుల్లో ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి అనుమతులు రావడం లేదని చాలా హాస్పిటల్స్‌లో చెబుతున్నారు. కాబట్టి, అన్ని హాస్పిటల్స్‌లో యాక్సిడెంట్ కేసులను ఇమిడియట్‌గా టేకప్ చేసే విధంగా మీరేమైనా ఉత్తర్వులిచ్చేందుకు అవకాశముందా లేకపోతే అసలు యాక్సిడెంట్ కేసులనే చేర్చుకోవడం లేదా చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. ఎస్. శైలజానాథ్ (శింగనమల): అధ్యక్షా, మంత్రి గారిని అడిగేదేమంటే ఆరోగ్యశ్రీ క్రింద ట్రీట్ చేసిన కేసుల్లో, వివిధ రోగాలకు సంబంధించి అంటే కార్డియాక్ కేసులెన్ని, నెఫ్రాలజీ కేసులెన్ని, అట్లాగే గైనిక్ కేసులెన్ని అనే లెక్కలేమన్నా మీ దగ్గరున్నాయా అని అడుగుతున్నాను. ఎందుకంటే, ఈ మధ్య అనవసరంగా ఆపరేషన్లు చేస్తున్నారని కూడా రూమర్ ఒకటి స్ప్రెడ్ అవుతూ వుంది. కనుక అదొకటి. రెండవదేమంటే, ప్రభుత్వ

ఆసుపత్రుల్లో ట్రీట్‌మెంట్ చేసిన కేసులకు సంబంధించి కూడా ఒక్కసారి లెక్కలివ్వాల్సిందిగా మీ ద్వారా మినిస్టరు గారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, ఈ రోజు శ్రీమతి కుతూహలమ్మ గారు గాని, సత్యవతి గారు గాని, శోభా నాగిరెడ్డి గారు గాని, డా. శైలజానాథ్ గారు గాని ప్రధానంగా ఈ పాలీట్రామా కేసులకు సంబంధించి గాని, లేదూ వైద్యానికి సంబంధించినంత వరకు ఎంత మంది పేషంట్లను ఆరోగ్యశ్రీ క్రిందకు తీసుకొచ్చారని, అలాగే యాక్సిడెంట్ కేసులను హాస్పిటల్స్‌లో చేర్చుకోవడం లేదనే విషయాన్ని వారు ప్రస్తావించారు. ప్రధానంగా అన్ని ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్యాలు జరగవు. ఈ రోజు వరకు సుమారు 931 ప్రొసీజర్స్‌తో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఈ రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రారంభిస్తే, మరి ఈ కార్యక్రమాన్ని ఈనాటి ముఖ్యమంత్రి డా. కె. రోశయ్య గారి ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది.

ప్రధానంగా యాక్సిడెంట్ కేసులు గాని, ఇతర వైద్యాలు గాని 333 ఎంప్యానల్డ్ హాస్పిటల్స్ ఏవైతే వున్నాయో, ఆసుపత్రికి సంబంధించిన వైద్యంలో ఏ హాస్పిటల్స్ అయితే ఎంప్యానల్ అవుతాయో, హార్ట్ సర్జరీకి సంబంధించిన వైద్యాలు గాని, కార్డియాక్‌కు సంబంధించినవి గాని ఆ స్పెషలైజేషన్ వుంటేనే తప్ప వైద్యాన్ని అందించలేమనే విషయాన్ని సభ్యులకు చెబుతున్నాము. ఆ వైద్య సదుపాయలున్న హాస్పిటల్స్ మాత్రం ఈ యాక్సిడెంట్ కేసులను తీసుకోవడం జరుగుతుంది. ప్రతినెలా సుమారు 4 వేల యాక్సిడెంట్ కేసులొస్తున్నాయి. ఈ కేసులు కూడా యావరేజ్‌గా కార్పోరేట్ హాస్పిటల్స్‌కు గాని, ప్రభుత్వ ఆసుపత్రులకు గాని ఆరోగ్యశ్రీ క్రింద చికిత్సకు వస్తున్నాయి. ఏ అసుపత్రిలో అయితే సదుపాయాలుంటాయో ఆ ఆసుపత్రి వరకే మనం ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి ఆస్కారముంటుంది తప్ప, అన్ని ఆసుపత్రుల్లో వైద్యం చేయడానికి ఆస్కారం లేదు. సాధ్యమైనంతవరకు యాక్సిడెంట్ కేసుల్లో ఫస్ట్ ఎయిడ్ చేయడానికి అన్ని ఆసుపత్రుల్లో చేర్చుకునే సదుపాయాన్ని కల్పించడం జరిగింది. ఈనాటి వరకు ఆరోగ్యశ్రీ వైద్య సదుపాయం క్రింద, రూ.1,962 కోట్ల వరకు ఖర్చు చేయడం జరిగిందనే విషయాన్ని కూడా చెబుతున్నాను.

గైనకాలజీ గురించి డా. శైలజానాథ్ గారు అడిగారు. దీంట్లో ప్రధానంగా గుంటూరులో జరిగిన కొన్ని ఆపరేషన్లకు సంబంధించిన విషయాలు పత్రికల్లో వచ్చినప్పుడు, వాటిని వెరిఫై చేసినప్పుడు కొన్ని ఆసుపత్రులు వయస్సు తగ్గించి ఆపరేషన్లు చేయడం జరిగిందనే ఆరోపణలపై  కొన్ని ఆసుపత్రులను కూడా సస్పెండ్ చేయడం జరిగింది. ఓవరీస్ తీస్తేనే తప్ప, ఆరోగ్యశ్రీ పథకం క్రింద కేన్సర్ వుందని నిర్ధారణైతే తప్ప, 35 సంవత్సరాల లోపు  వయస్సు వుంటే ఆపరేషన్ చేయడానికి పరిమితి లేదు. సాధ్యమైనంతవరకు 25 సంవత్సరాలకే కేన్సర్ వుంటేనే తప్ప, ఆపరేషన్ చేయడానికి లేకుండా ప్రీఆథరైజేషన్ అనే కాన్సెప్ట్‌తో ఆరోగ్యశ్రీ పథకాన్ని చేపడుతున్నామని చెబుతున్నాను.

అట్లాగే సభ్యురాలు కుతూహలమ్మ గారు హాస్పిటల్స్‌కు చెల్లించాల్సిన అమౌంట్ ఏమన్నా పెండింగు వుందా అని అడుగుతున్నారు. Post operative report అయిన తరువాత, 15 days cooling time అయిన తరువాత ఏదైతే బిల్లు పెండింగులో వుంటుందో, ఆ బిల్లుని 2 రోజుల్లో ఈ రాష్ట్రంలో, ఈ ప్రభుత్వానికి ఇంత ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ కూడా, బిల్లు వచ్చిన 2 రోజులు అంటే కూలింగ్ పీరియడ్ 15 రోజులు వుంటుంది, ఆ 15 రోజులు దాటిన 2 రోజుల్లో ఈ బిల్లులను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఇంత ఆర్థిక ఇబ్బందులున్నా ముఖ్యమంత్రి రోశయ్య గారు ఈ కార్యక్రమాన్ని కాదనలేక, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే

ప్రధాన భూమికగా 2 రోజుల్లోనే చెల్లింపులు చేస్తున్న కార్యక్రమాన్ని సభ్యులకు, అట్లాగే రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

అట్లాగే ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వుండే పర్సంటేజీ కూడా 18 శాతమున్నది, వచ్చే సంవత్సరం కల్లా 30 పర్సంట్ ప్రభుత్వ ఆసుపత్రి యొక్క భాగస్వామ్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేయాలని రూ.65 కోట్లు ఆరోగ్యశ్రీ పథకం ట్రస్టు నుంచి వ్యయం చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందనే విషయాన్ని కూడా చెబుతున్నాం.

ఉ.9.50

అట్లాగే, ఈరోజున ప్రభుత్వ ఆసుపత్రుల్లో వున్న పద్దెనిమిది పర్సంట్‌ను వచ్చే సంవత్సరానికంతా ముప్ఫై పర్సంట్ ప్రభుత్వ ఆసుపత్రి యొక్క భాగస్వామ్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేయాలనే ఉద్దేశంతో రూ.65.00 కోట్లను ఆరోగ్యశ్రీ పథకం ట్రస్ట్ నుంచి ప్రభుత్వం వెచ్చించడానికి సిద్ధంగానే వుందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అట్లాగే, ఇవాళ ఏ యే వైద్యం క్రింద ఎంత మేరకు ఖర్చు చేశారనే విషయాన్ని గురించి కొంత మంది సభ్యులడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పేదేమిటంటే, ఈనాటి వరకు మేజర్‌గా వెచ్చించిన మొత్తాన్ని డిపార్టుమెంటు పరంగా చూసినట్లైతే, గైనిక్ జనరల్ సర్జరీ క్రింద 9.48% ఖర్చు చేయగలిగాం. దాని కేసుల నిమిత్తం సర్జరీకి రూ. 168.00 కోట్లు ఖర్చు చేయడం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. 63,743 కేసులను గైనకాలజీ వైద్యం క్రింద ట్రీట్‌మెంట్ చేయడం జరిగింది. అలాగే, ఇ.ఎన్.టి. వైద్యం క్రింద రెండు పాయింట్........

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు,మీరు పూర్తి వివరాలను సభ్యులకు పంపించండి.

శ్రీ పితాని సత్యనారాయణ: అలాగే సార్, పూర్తిగా చదవాలంటే టైమ్ పడుతుంది. కాబట్టి పూర్తి వివరాలను సభ్యులకు పంపించడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. I will send the detailed report to the Members. అందువల్ల గైనకాలజికి సంబంధించినంతవరకు, We have taken steps. దాంట్లో నాలుగు చికిత్సలకు సంబంధించి, ఏదైతే వైఫల్యం చెందడానికి, వెరిఫికేషన్ కూడా చేయడానికి వీలు లేకుండా ఇదివరకున్న 942 డిసీజస్ వుంటే, ఆ కార్యక్రమంలో నుంచి నాలుగు డిసీజస్ గైనకాలజీకి సంబంధించిన వైద్య చికిత్సలను తొలగించి, ఈ ప్రభుత్వంలో కొన్నింటిని అరికట్టడానికి కూడా చర్యలను తీసుకోవడం జరిగిందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## మత్స్యకారుల సంఘాలకు ఎన్నికలు

ప్రశ్న నెంబర్ : 65 (2557)

శ్రీ గొల్ల బాబురావు (పాయకరావుపేట) – గౌరవనీయులైన పశుసంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, వెటర్నరీ విశ్వవిద్యాలయం శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని మత్స్యకారుల సొసైటీలకు ఎన్నికలను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) సదరు సొసైటీలలో అనుసరిస్తున్న ఎన్నిక విధానానికి అనేక మార్పులు తీసుకొనిరావడానికి ప్రతిపాదనలు వున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**పశుసంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, వెటర్నరీ విశ్వవిద్యాలయం శాఖ మంత్రి (శ్రీ కొలుసు పార్థసారధి):**

అ) అవునండి.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గొల్ల బాబురావు : అధ్యక్షా, మంత్రిగారు అ) ప్రశ్నకు అవునండి అని, ఆ) ప్రశ్నకు లేదండి, ఇ) ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని సమాధానం చెప్పారు.

అధ్యక్షా, ఈరోజున ప్రజాస్వామ్యం అన్ని రంగాల్లో పురోగమిస్తుంటే, మా ఫిషర్‌మెన్ సొసైటీస్‌లో మాత్రం అది తిరోగమనంలో వుంది. ఈరోజున ఫిషర్‌మెన్ గురించి చెప్పాలంటే, సామాజికపరంగా, ఆర్థికంగా, విద్యాపరంగా కూడా ఎంతో వెనుకబడినటువంటి ముఖ్యమైన సొసైటీ అది. ఆ సొసైటీ క్రింద వున్నటువంటి మత్స్యకారుల సంఘాల్లో జరుగుతున్న ఎలక్షన్లలోని వింత ఏమిటంటే, ఆ యొక్క ఎలక్షన్స్‌లో పాల్గొంటున్న వాళ్లకు సిక్రెట్ ఓటింగ్ లేకపోవడం వల్ల, వారు ఎవరైతే చేతులెత్తి ఓటు వేయలేదో వారిని పట్టుకుని ఎలక్షన్స్‌లో పోటీ చేసే అభ్యర్థులు అనేక రకాలుగా హింసించడం, తరువాత అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం, గ్రూపు తగాదాలతో మొత్తం గ్రామాల్లో వ్యవస్థ అంతా పాడైపోయే పరిస్థితి కనబడుతుంది. కాబట్టి ఈ విషయంలో నేను మంత్రిగారిని కోరేదేమిటంటే, తప్పనిసరిగా మత్స్యకారుల సంఘాలకు ఎన్నికలను నిర్వహించేటప్పుడు అన్నిచోట్ల ఏరకంగా సీక్రెట్ బ్యాలెట్ ప్రకారం ఎన్నిక జరుగుతుందో, అక్కడ కూడా వారికి సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించే ఏర్పాటు చేయమని మీద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే, మత్స్యకారుల యొక్క ఆర్థికపరమైన పురోగతికి ముఖ్యంగా చెరువులను ఇదివరకు లీజ్‌కు ఇచ్చేవారు. ఈరోజున వారికి ఏరకమైనటువంటి ఆర్థిక ప్రగతి లేక చాలా అవస్థలు పడుతున్నారు. కాబట్టి వాళ్లకు ముఖ్యంగా చెరువులు గానీ, ఇంకా ఏమైనా ప్రభుత్వ వెల్ఫేర్ స్కీమ్స్ గానీ వుంటే ప్రత్యేకంగా వారికి ఇంప్లిమెంట్ చేసినట్లైతే బాగుంటుందని నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతూ, తప్పనిసరిగా వీటన్నింటికి సరైనటువంటి సమాధానాన్ని సూటిగా, స్పష్టంగా చెప్పవలసిందిగా నేను మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ (పిఠాపురం): థ్యాంక్యు సార్.

సార్, మత్స్య కారులకు సంబంధించి, రాష్ట్రంలో వున్న తీరప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని లక్షల సంఖ్యలో మత్స్యకారుల కుంటుంబాలు ఆధారపడి వున్నాయి. మత్స్యకారుల సొసైటీల్లోని కార్యకలాపాల గురించి గౌరవ సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ఆవిధంగా, అసలు రాష్ట్రంలో రిజిస్టరై వున్న మత్స్యకారుల సొసైటీలు ఎన్ని వున్నాయి? అదేవిధంగా ఈమధ్యకాలంలో గత కొన్ని సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్

చేయకుండా వున్నటువంటి సొసైటీలు కూడా చాలా పెండింగ్‌లో ప్రభుత్వం దగ్గర వుండిపోయాయి. ఈ రిజిస్ట్రేషన్ కాకపోవడం వల్ల కూడా అనేక సందర్భాల్లో అంటే తుఫాన్‌లు వచ్చినప్పుడుగానీ,ఇతర సహాయకార్యక్రమాలను అందుకోవాలంటే కూడా, ఈ రిజిస్ట్రేషన్స్ లేకపోవడం వల్ల కూడా వాళ్లకు చాలా అన్యాయం జరుగుతోంది. కాబట్టి అన్ని సొసైటీలను కూడా తప్పకుండా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ సందర్భంగా మత్స్యకారులకు సంబంధించిన ఒక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి, మంత్రిగారికి మీద్వారా తెలియపరచాలనుకొంటున్నాను. ఏమిటంటే, ఎన్.బి.సి. లోన్స్ గానీ, ఎఫ్.డి.సి. లోన్స్ గానీ, అదేవిధంగా సాల్ట్ సబ్సిడీగానీ, డీజల్ సబ్సిడీగానీ ఎక్కడ కూడా మత్స్యకారులకు అందని పరిస్థితి రాష్ట్రంలో వుంది. పెద్ద పెద్ద బోట్లువున్న సైలర్స్ వున్న మత్స్యకారులకు తప్ప, చిన్న చిన్న మత్స్యకారులకు ఎక్కడ కూడా డీజల్ సబ్సిడి లభించడం లేదు, సాల్ట్ సబ్సిడి లభించడం లేదు. అంతేగాకుండా.........

MR.SPEAKER: See, this Question is connected only with the election of Fishermen Cooperative Society.

శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ : ఆ విషయం గురించే సార్. ఈ సొసైటీల రిజిస్ట్రేషన్ విషయంలో కూడా, రాష్ట్రంలోని సొసైటీల్లో ప్రభుత్వం దగ్గర ఎన్ని సొసైటీలు రిజిస్ట్రేషన్ చేయడానికి పెండింగ్‌లో వున్నాయి, ఎప్పటిలోగా వాటిని రిజిస్టర్ చేస్తారు, అసలు రిజిస్టర్ చేయకుండా పెండింగ్‌లో వుంచడానికి గల కారణాలను తెలియజేయవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బీద మస్తాన్‌రావు (కావలి): అధ్యక్షా, ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీల విషయంలో ప్రాపర్ గైడ్‌లైన్స్ లేని కారణంగా చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. ఉదాహరణకు నెల్లూరు జిల్లాలోని కావలి నియోజకవర్గంలోని అల్లూరులో నరేన్ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ అనే సొసైటీ వున్నది. కేవలం సముద్రపు ఉత్పత్తులకు సంబంధించినటువంటి వాటిని పట్టుకోవడానికే ఆ సొసైటీకి అనుమతి వుంటుంది. కానీ అల్లూరు రిజర్వాయర్ అంటే ఆ రిజర్వాయర్‌కు సోమశిల ప్రాజెక్టు నుంచి వచ్చే ఫ్రెష్‌వాటర్ రిజర్వాయర్‌ను వాళ్లకు ఇవ్వడం జరిగింది. ఇంతవరకు ఎలక్షన్ జరగలేదు. ప్రాపర్ గైడ్‌లైన్స్ లేకపోవడంతో నిజంగా ప్రభుత్వం కేవలం ఎస్సీటీల కొరకు ఏర్పాటు చేసిన సొసైటీ అది. కానీ అక్కడ వాళ్లు మాత్రం లబ్ధిపొందడం లేదు. అదిగాకుండా ముఖ్యంగా ఇటీవలి కాలంలో ప్రభుత్వం సీడ్ బయటకొని, అంటే విత్తనం, చేపపిల్లలుగానీ, రొయ్యపిల్లలను గానీ బయటకొనుగోలుచేసి, రిజర్వాయర్‌లో వదలడం జరుగుతోంది కానీ, ఉత్పత్తి వచ్చినప్పుడు అది నిజమైన లబ్ధిదారులకు కాకుండా సొసైటీలో బినామీ లబ్ధిదారులుండుటం వల్ల, ఇతరులు లబ్ధిపొందుతున్నారుతప్ప, వాస్తవంగా నిజమైన లబ్ధిదారులు బెనిఫిట్ పొందడం లేదు. తరువాత ఈ సొసైటీకి ఎన్నిక చాలా కాలం నుంచి జరగడం లేదు. కోర్టు స్టే కారణాన, మరియు ఇతర కారణాలతో ఎన్నికను నిర్వహించడం లేదు కాబట్టి, ఈ సొసైటీలకు రిజర్వాయర్లను ఇచ్చే బదులుగా కన్‌సర్న్డ్ గ్రామ పంచాయతీలకు రిజర్వాయర్‌లను ఇచ్చినట్లైతే పంచాయతీకి ఆదాయం పెరుగుతుంది తద్వారా పనులు జరుగుతాయి. అదేవిధంగా మత్స్యకారులు కూడా ప్రతిఫలం పొందుతారు కాబట్టి ఆ విధంగా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు క్రొత్తగా ఈ మత్స్యకార్మిక సంఘాల యొక్క సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలంటే, రూల్ ప్రకారంగా, చట్టప్రకారంగా ఆ గ్రామంలో మొత్తం టాం, టాం చేసి, అందరికి తెలియజేసి, వారందరిని పిలిపించి, వాళ్లకు ఫిషింగ్ చేసే విధానం తెలుసా, తెలియదా అనే విషయాన్ని కనుక్కోవడానికి వాళ్లందరిని చెరువు దగ్గరకు పిలుచుకొనిపోయి, వాళ్లతో ఫిషింగ్ వలలను వేయించి, ఆ విధంగా నైపుణ్యం కల్గిన వారితో ఆవిధంగా కొంతమంది సభ్యులను సంఘంలో చేర్పించి వారితో సొసైటీని ఫార్మ్ చేస్తారు. కానీ మా నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలంలోని కుక్కడం అనే గ్రామంలో ఎవరికి కూడా అంటే ఆ గ్రామంలో లోకల్‌గా వుండే సర్పంచ్‌కుగానీ, ఎం.పి.టి.సి.కిగానీ విషయం తెలియకుండా కొంత మంది పైరవీకార్లు తమకు అనుకూలంగా వున్నటువంటి పేర్లను చేర్చి వారి పేర్ల ద్వారా సొసైటీని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. అది చాలా అన్యాయమని, విషయాన్ని కమీషనర్‌గారికి మరియు మంత్రిగారికి కూడా మేము చెప్పడం జరిగింది. అయినప్పటికి అక్కడ ప్రాసెస్ ఆగడం లేదు. ఎలక్షన్లు జరిగేటప్పుడు కూడా క్రిందిస్థాయి అధికారులు చాలా అవినీతికి పాల్పడుతున్నారు. కొంత మంది మధ్యదళారులకు, కాంట్రాక్టర్లకు తొత్తులుగా అధికారులు మారి, వాళ్లకు ఇష్టమొచ్చినట్టుగా వ్యవహరిస్తూ, అంటే ఎలక్షన్ జరిపేటటువంటి పద్ధతిగానీ, సొసైటీని ఏర్పాటు చేసే పద్ధతిలోగానీ ఇష్టానుసారంగా క్రింది అధికారులు అవినీతికి పాల్పడుతూ, మధ్యదళారులకు, కాంట్రాక్టర్లకు ఉపయోగం చేకూర్చే పద్ధతుల్లో పనిచేస్తున్నారు. ఇది వాస్తవం. దాన్ని అరికట్టడానికి, అటువంటి పద్ధతుల్ని నివారించడానికి ప్రభుత్వం తరుపున ఎటువంటి పద్ధతిని అవలంభిస్తున్నారో సభకు తెలియజేయవలసిందిగా నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొలుసు పార్థసారధి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 5,630 మత్స్యకారుల కోఆపరేటివ్ సొసైటీలు గ్రామస్థాయిలో వున్నాయి. వాటిలో 5,535 సొసైటీలకు ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించింది. అదేవిధంగా జిల్లాస్థాయిలో, ఎందుకంటే, ఈ సంఘాలన్నికూడా ఫోర్ టైర్ సిస్టమ్‌లో ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా లెవెల్‌లో out of 22, 18 సొసైటీస్‌కు ఎన్నికలు జరిగాయి. తరువాత ఒక జిల్లా సొసైటీ విషయంలో కోర్టులో కేసు నిల్వలో వున్నందున అక్కడ ఎలక్షన్ జరగలేదు. మిగితా మూడింటికి ఎన్నికలు నిర్వహించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా వుంది.

తరువాత గౌరవ సభ్యులు, శ్రీ జి.బాబురావుగారు మాట్లాడుతూ, మత్స్యకారుల సహకార సంఘాలకు సిక్రెట్ ఓటింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎలక్షన్స్ అన్నీ కూడా, అంటే బలహీన వర్గాలకు చెందిన అన్ని కోఆపరేటివ్ సొసైటీలకు అన్నింటికి కూడా, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964, రూల్ 22 (బి) ప్రకారం ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి ఏదైనా సొసైటీకి సిక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహించమంటే, నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగానే వుంది. తప్పకుండా వారు చెప్పిన సూచనపై ఆలోచించి, తగిన చర్యలు తీసుకుంటామని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తరువాత మత్స్యకారుల సహకార సంఘాలకు సంబంధించి కొన్ని రిజిస్ట్రేషన్స్ పెండింగ్‌లో వున్నాయని గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి సభద్వారా తెలియజేశారు. ఒక గ్రామానికి ఒకే సొసైటీ వుండాలనే నిబంధన వున్న మూలంగా క్రొత్తగా సొసైటీలను ఏర్పాటు చేయలేకపోతున్నాం. తరువాత ఏదేని సంఘంలో క్రొత్తగా మెంబర్‌గా చేరాలంటే, చాలా సంఘాలు కూడా వాళ్లను మెంబర్స్‌గా చేర్చుకోకూడదనే వివాద విషయమై కోర్టుకు వెళ్లడం మూలాన, కోర్టుల్లో డిస్‌ప్యూట్స్ పెండింగ్‌లో వున్న మూలాన కొన్నింటి రిజిస్ట్రేషన్స్ పెండింగ్‌లో వున్న మాట వాస్తవమే.

అదేవిధంగా మత్స్యకారులకు ఏవిధమైన సబ్సిడీని ప్రభుత్వం ఇవ్వడం లేదని గౌరవ సభ్యురాలు, శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్‌గారు ప్రస్తావించారు. కానీ, ప్రభుత్వం మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీని ఇస్తోంది. ఆ సబ్సిడీని 2008వ సంవత్సరం మార్చి నెల వరకు ఇవ్వడం జరిగింది, అదేవిధంగా 2009వ సంవత్సరం మార్చి నెల వరకు కూడా ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అదేవిధంగా రిలీఫ్-కం-సేవింగ్స్ స్కీమ్ క్రింద కూడా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయి. ఆ నిధుల్లో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ వాటాను కూడా విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా మోటరైజేషన్ సబ్సిడీ కోసం కూడా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వారి వాటా నిధులను విడుదల చేసింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాను విడుదల త్వరలోనే చేస్తుందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.00

అదే విధంగా రిలీఫ్ కమ్ సేవింగ్స్ స్కీమ్ కూడా ఆల్‌రెడీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయి, రాష్ట్ర ప్రభుత్వం వాటాను కూడా రిలీజ్ చేయడం జరిగింది. అదే విధంగా, మోటరైజేషన్ సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వారి వాటాను రిలీజ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వారి వాటాను రిలీజ్ చేస్తారని మీద్వారా తెలియజేస్తున్నాను.

సభ్యులు రంగారెడ్డి గారు పోకడ అనే గ్రామంలో టామ్ టామ్ వేయలేదని చెప్పారు. నేను అక్కడి అధికారులను ఆరా తీస్తే వారు చెప్పిందేమిటంటే టామ్ టామ్ వేశామని చెబుతున్నారు. అయితే, నాకున్న సమాచారం మేరకు అది కూడా కోర్టులో ఉన్నది. కోర్టు ఏ విధమైన ఉత్తర్వులిచ్చిందో దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

సభ్యులు మస్తాన్‌రావు గారు సొసైటీలకు సంబంధించిన ఎలక్షన్స్ జరగడం లేదని చెబుతున్నారు. దాదాపు 95% సొసైటీలకు ఎలక్షన్స్ జరిగాయి. ఇంకా ఏమైనా కొన్ని పెండింగు ఉన్నాయంటే కోర్టు కేసుల కారణంగా గాని లేదంటే వాళ్ల మెంబర్‌షిప్ డిస్‌ప్యూట్ మూలంగా గాని ఇంకా అనేక కారణాల వల్ల ఆగాయి. ఇవన్నీ కూడా బినామీలకు వెళ్లిపోతున్నాయని సభ్యులు చెప్పారు. దీని మూలంగా ఫిషర్‌మెన్ నష్టపోవడం జరుగుతున్నది. వీటన్నింటినీ పంచాయతీలకు అప్పజెప్పమని కొంతమంది కోరుతున్నారు. పంచాయతీలకు అప్పజెప్పడమంటే ఫిషర్‌మెన్‌కి అన్యాయం జరిగే అవకాశముంటుంది కాబట్టి ప్రభుత్వం ఆలోచించేదేమిటంటే ఫిషర్‌మెన్ సొసైటీలకు కూడా ఎక్కువగా బినామీల పేర్లతోనో లేదంటే కాంట్రాక్టర్లు ఎక్కువగా చేసుకున్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు న్యాయం జరగాలి, వారికి ఆర్థిక పురోగతి జరగాలనే సదుద్దేశ్యంతో పెట్టింది కానీ దానిని తూట్లు పొడుస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చింది. ఇది ముఖ్యమంత్రిగారి స్థాయిలో కూడా చర్చించడం జరిగింది. కాబట్టి దీనిని పూర్తిగా రివ్యూ చేసి ఫిషర్‌మెన్‌కి న్యాయం జరిగే విధంగా చేసి, సంబంధిత చెరువులను ప్రభుత్వం తరఫున ఆక్షన్ పెట్టి దాని ద్వారా వచ్చిన డబ్బును మళ్లీ సంబంధిత సంఘ సభ్యులకే పంపిణీ చేసేటట్లు చేయడానికేమైనా అవకాశమున్నదా అన్నారు. ఏ విధానం అవలంబిస్తే ఫిషర్‌మెన్‌కి న్యాయం జరుగుతుందనేది ప్రభుత్వం ఆలోచించి మార్పులు చేయడానికి కూడా సీరియస్‌గా ఆలోచన చేస్తున్నదని

మనవి చేస్తూ, సంబంధిత పాలసీని చేసేటప్పుడు తప్పనిసరిగా అందరు గౌరవ సభ్యుల సూచనలను తీసుకున్న తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గొల్ల బాబురావుః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చక్కగా స్పందించారు, చాలా సంతోషం. రాష్ట్రంలో ఉన్న మత్స్యకార సంఘాల వారందరు కూడా చాలా సంతోషిస్తారు. మరొక విషయమేమిటంటే, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లినప్పుడు అనుకోకుండా చనిపోవడం జరుగుతున్నది. వారికి రావలసిన నష్టపరిహారం గురించి Government of India కి వెళితే ఆరేడు సంవత్సరాల వరకు కాలయాపన జరుగుతున్నది. మా నియోజకవర్గంలోనే దాదాపు పది మంది బాధితులున్నారు. వారికి నష్టపరిహారం రాక చాలా బాధ పడుతున్నారు. అందువల్ల బాధితులకు నష్టపరిహారం త్వరగా వచ్చే విధంగా చూడాలి లేదంటే రూల్స్ కొద్దిగా సవరణలు చేసి రాష్ట్ర ప్రభుత్వం నుంచే బాధితులకు నష్టపరిహారం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొలుసు పార్థసారధిః అధ్యక్షా, మెరైన్ ఫిషెస్ కోసం సముద్రంలోకి వెళ్లినప్పుడు ప్రమాదవశాత్తూ మరణించినట్లైతే వారికి నష్టపరిహారం చెల్లించే స్కీమ్ ప్రభుత్వం దగ్గరున్నది. కాకపోతే చనిపోయిన మత్స్యకారుల శవాలు దొరకని పక్షంలో కనీసం ఏడు సంవత్సరాల తర్వాతనే ఇన్సూరెన్స్ కంపెనీలు సంబంధిత క్లెయిమ్స్‌ను సెటిల్ చేస్తున్నాయి. నాకు తెలిసినంతవరకు ఏడు సంవత్సరాలు కూడా తగ్గించి అయిదు సంవత్సరాల వరకే తగ్గించారు. బాడీస్ కనుక లభ్యమైతే వెంటనే అవి సెటిల్ చేయడానికి అవకాశమున్నది. ఏది ఏమైనా ప్రభుత్వం దగ్గర పెండింగులో ఉన్నవన్నీ కూడా సెటిల్ చేయడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నాము. ఇన్సూరెన్స్ కంపెనీలతో ఇప్పటికే చర్చలు కూడా జరిపాము. ఒకవేళ ఏవైనా పర్టిక్యులర్ కేసులు గనుక ఉంటే వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే, ఎందుకు కాలయాపన జరిగిందో తెలుసుకుని వాటిని కూడా సెటిల్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

MR.SPEAKER: Question No.66(2377) Minister for Revenue.

## వర్షాల వలన పంటలకు నష్టం

ప్రశ్న నెం. 66(2377)

సర్వశ్రీ/శ్రీమతి ఎ. అన్నపూర్ణ (ఆర్మూర్), సుద్దాల దేవయ్య(చొప్పదండి), జె. రామన్న(ఆదిలాబాద్), దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం), డి. వెంకట బాలవర్ధనరావు(గన్నవరం), పల్లె రఘునాథరెడ్డి, బండారు సత్యానందరావు, ఎ.సురేష్(ఎర్రగొండపాలెం – గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఇటీవలి లైలా తుఫాను, వడగండ్ల వానలు, తీవ్ర వేసవి వల్ల వ్యవసాయ పంటలు దెబ్బతిన్న విషయం వాస్తవమేనా;

ఆ) విస్తీర్ణంతోపాటు ప్రతి జిల్లాలో దెబ్బతిన్న పంటల వివరాలేమిటి;

ఇ) బాధిత జిల్లాలలో యుద్ధ ప్రాతిపదికన తీసుకున్న చర్యలేమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు ) :**

అ ) అవునండీ

ఆ ) 2010, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో జిల్లాలవారీగా దెబ్బతిన్న పంటల వివరాలను, బాధిత ప్రాంతాలను వరుసగా 1వ పట్టిక, 2వ పట్టిక, 3వ పట్టిక ద్వారా సభా సమక్షంలో ఉంచడమయింది.

లైలా తుఫానువల్ల దెబ్బతిన్న పంటల వివరాలను 4వ పట్టికలో ఇవ్వడమయింది.

ఇ ) 1 ) 2010, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో వచ్చిన వడగండ్ల వానల వల్ల, దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఆమంజూరుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే హైదరాబాదులోని వ్యవసాయశాఖ కమీషనరు నుండి అందాయి. వరుసగా రూ. 779.730 లక్షలు, రూ. 236.375 లక్షలు, రూ. 352.253 లక్షల మొత్తాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ప్రతిపాదనలు మంజూరు

ప్రక్రియలో ఉన్నాయి.

2) లైలా తుఫాను విషయంలో 8-6-2010 తేదీగల రెవెన్యూ (డిఎం.1) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం. 189 ద్వారా సిఆర్ఎఫ్ నుండి రూ. 5.73 కోట్ల మొత్తానికి పరిపాలక మంజూరు 190 ఇవ్వడమయింది.

## 1వ పట్టిక

### ప్రశ్న నెం. 2377 లోని (బి) ఖండానికి సమాధానం

| వరుస సంఖ్య | జిల్లాపేరు | వడగండ్ల వానల వల్ల 2010 ఫిబ్రవరిలో 50 శాతానికి పైగా దెబ్బతిన్న పంటల పేరు (హెక్టార్లలో) | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వరి | రాగి | ప్రొద్దుతిరుగుడు పువ్వు | నువ్వులు | మొక్కజొన్న | అలిపెందలు | జొన్న | గోధుమ | పప్పులు | సోయాబీన్ | పొగాకు | మొత్తం |
| 1 | నిజామాబాదు | 1474.210 | 0.000 | 5909.930 | 37.360 | 5546.210 | 0.000 | 2997.610 | 89.060 | 795.500 | 6.090 | 113.330 | 16969.300 |
| 2 | మెదక్ | 5.000 | 0.000 | 227.000 | 0.000 | 301.000 | 0.000 | 1605.000 | 31.000 | 84.000 | 0.000 | 0.000 | 2253.000 |
| 3 | కరీంనగర్ | 442.400 | 0.000 | 0.000 | 27.550 | 1267.710 | 226.890 | 0.000 | 0.000 | 35.500 | 0.000 | 0.000 | 2000.050 |
| 4 | విజయనగరం | 65.200 | 0.000 | 0.000 | 0.000 | 707.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 772.200 |
| 5 | కడప | 0.400 | 0.240 | 569.940 | 9.220 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 579.800 |
| 6 | వరంగల్లు | 28.000 | 0.000 | 0.000 | 0.000 | 106.200 | 5.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 139.200 |
| 7 | ఆదిలాబాదు | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 3.200 | 0.000 | 48.900 | 13.000 | 13.500 | 0.000 | 0.000 | 78.600 |
| | మొత్తం | 2015.210 | 0.240 | 6706.870 | 74.130 | 7931.320 | 231.890 | 4651.510 | 133.060 | 928.500 | 6.090 | 113.330 | 22792.150 |

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి.

2వ పట్టిక

ప్రశ్న నెం. 2377 లోని (బి) ఖండానికి సమాధానం

| వరుస సంఖ్య | జిల్లా పేరు | వడగండ్ల వానల వల్ల 2010 మార్చిలో 50 శాతానికి పైగా దెబ్బతిన్న పంటల పేరు (హెక్టార్లలో) | | | | |
|---|---|---|---|---|---|---|
| | | వరి | మవ్వులు | ప్రొద్దుతిరుగుడు పువ్వు | మొక్కజొన్న | మొత్తం |
| 1 | నల్గొండ | 5523.410 | 0.000 | 0.000 | 0.000 | 5523.410 |
| 2 | విజయనగరం | 0.000 | 11.000 | 0.000 | 844.000 | 855.000 |
| 3 | చిత్తూరు | 0.000 | 0.000 | 3.800 | 0.000 | 3.800 |
| | మొత్తం | 5523.410 | 11.000 | 3.800 | 844.000 | 6382.210 |

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి.

### 3వ పట్టిక

### ప్రశ్న నెం. 2377 లోని (బి) ఖండానికి సమాధానం

| వరుస సంఖ్య | జిల్లా పేరు | వడగండ్ల వానల వల్ల 2010 ఏప్రిల్‌లో 50 శాతానికి పైగా దెబ్బతిన్న పంటల పేరు (హెక్టార్లలో) | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | వరి | మొక్కజొన్న | పప్పులు | ప్రొద్దుతిరుగుడు పువ్వు | నువ్వులు | చెరకు | మొత్తం |
| 1 | మహబూబ్‌నగర్ | 1791.740 | 0.000 | 0.000 | 0.800 | 0.000 | 9.600 | 1802.140 |
| 2 | మెదక్ | 1429.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 1429.000 |
| 3 | వరంగల్లు | 998.170 | 14.380 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 1012.550 |
| 4 | రంగారెడ్డి | 931.980 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 931.980 |
| 5 | కరీంనగర్ | 739.740 | 0.630 | 13.880 | 0.000 | 3.700 | 0.000 | 757.950 |
| 6 | కృష్ణా | 0.000 | 488.000 | 0.000 | 0.000 | 28.000 | 0.000 | 516.000 |
| 7 | అనంతపూర్ | 502.000 | 1.200 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 503.200 |
| 8 | పశ్చిమగోదావరి | 39.000 | 458.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 497.000 |
| 9 | నల్గొండ | 218.400 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 218.400 |
| 10 | నిజామాబాదు | 210.900 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 210.900 |
| 11 | ప్రకాశం | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 134.000 | 0.000 | 134.000 |
| 12 | తూర్పుగోదావరి | 0.000 | 115.110 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 115.110 |
| 13 | కడప | 20.620 | 0.000 | 0.000 | 51.240 | 16.790 | 0.000 | 88.650 |
| 14 | ఖమ్మం | 75.000 | 10.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 85.000 |
| 15 | చిత్తూరు | 75.020 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 75.020 |
| | మొత్తం | 7031.570 | 1087.320 | 13.880 | 52.040 | 182.490 | 9.600 | 8376.900 |

ధర్మాన ప్రసాదరావు

రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి.

## 4వ పట్టిక

### ప్రశ్న నెం. 2377 లోని (బి) ఖండానికి సమాధానం

| వరున సంఖ్య | జిల్లా పేరు | లైలా తుఫాను వల్ల 2010 మే లో 50 శాతానికి పైగా దెబ్బతిన్న పంటల పేరు (హెక్టార్లలో) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వరి | మొక్కజొన్న | సజ్జలు | చెరకు | పప్పులు | వేరుశనగ | ప్రొద్దుతిరుగుడు పువ్వు | నువ్వులు | పత్తి | మొత్తం |
| 1 | ప్రకాశం | 1423.000 | 117.530 | 11.120 | 12.000 | 176.200 | 921.200 | 0.000 | 2634.040 | 3121.600 | 8416.690 |
| 2 | కృష్ణా | 3355.020 | 8.480 | 0.000 | 10.400 | 0.000 | 0.000 | 0.000 | 3.110 | 0.000 | 3377.010 |
| 3 | శ్రీకాకుళం | 9.000 | 0.000 | 0.000 | 0.000 | 1410.000 | 485.000 | 2.000 | 0.000 | 0.000 | 1906.000 |
| 4 | నెల్లూరు | 64.600 | 0.000 | 0.000 | 0.000 | 522.040 | 30.000 | 0.000 | 0.000 | 696.600 | 1313.240 |
| 5 | పశ్చిమ గోదావరి | 141.200 | 125.000 | 0.000 | 0.000 | 320.520 | 210.800 | 0.000 | 4.800 | 0.000 | 802.320 |
| 6 | తూర్పుగోదావరి | 319.614 | 19.78 | 0.000 | 0.000 | 0.000 | 10.32 | 0.000 | 200.000 | 0.000 | 549.714 |
| 7 | గుంటూరు | 121.300 | 13.900 | 0.000 | 0.000 | 1.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 136.200 |
| 8 | ఖమ్మం | 11.600 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 11.600 |
| | మొత్తం | 5445.334 | 284.690 | 11.120 | 22.400 | 2429.760 | 1657.320 | 2.000 | 2841.950 | 3818.2 | 16512.774 |

**ధర్మాన ప్రసాదరావు**
**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి.**

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, 2010 సంవత్సరం ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్దయెత్తున అకాల వర్షం, వడగండ్ల వాన పడటం జరిగింది, దానివల్ల రైతులు చాలా నష్టపోయారు. 2010 ఫిబ్రవరిలో ఏడు జిల్లాలలో 22,792 హెక్టార్లకు కేవలం రూ.7 కోట్ల 79 లక్షలు, 2010 మార్చి వడగండ్ల వానలకు రెండు జిల్లాలలో 6,382 హెక్టార్లకు కేవలం రూ.2 కోట్ల 36 లక్షలు, 2010 ఏప్రిల్‌లో వడగండ్ల వానలకు పదిహేను జిల్లాలలో 8,376 హెక్టార్లకు కేవలం రూ.3 కోట్ల 52 లక్షలు, అదే విధంగా లైలా తుఫానువల్ల సుమారు పదిహేను జిల్లాలలో రూ.1600 కోట్లు నష్టం జరిగితే ప్రభుత్వ ప్రతిపాదనలో కేవలం 16,512 హెక్టార్లకు కేవలం రూ.5 కోట్ల 73 లక్షలు వంటివన్నీ ప్రతిపాదన దశలో ఉన్నాయి. మంత్రిగారిచ్చిన భాద్యతారాహిత్యమైన సమాధానంలో వ్యవసాయశాఖ కమిషనర్ నుండి అంచనాలు సబ్సిడీ ప్రతిపాదనలు మంజూరు ప్రక్రియలో ఉన్నాయంటున్నారు. 2010 ఫిబ్రవరి నెలలో వడగండ్ల వానలు పడి రైతాంగమంతా వ్యవసాయ పనులలో పెట్టుబడుల కోసం ఎదురుచూస్తుంటే ప్రభుత్వమిచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ వ్యవసాయశాఖ కమిషనర్ దగ్గరి నుంచి ప్రతిపాదన దశలో ఉన్నాయంటున్నారు. రైతులంటే ఈ ప్రభుత్వానికి ఇంత చులకన భావమా? లైలా తుఫానువల్ల ప్రధానంగా ప్రకాశం, గుంటూరు,కృష్ణా జిల్లాలలో మామిడి, పొగాకు, ఉద్యానవన పంటలు చాలా పెద్దయెత్తున దెబ్బతిన్నాయి. గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాలలో వంద మిలియన్ కేజీల పొగాకు కొనడానికి రైతులంతా చాలా బాధ పడుతుంటే కనీసం టొబాకోవారు పట్టించుకోవడం లేదు. ముఖ్యమంత్రిగారు కనీసం ఒక రివ్యూ మీటింగ్ పెట్టైనా పొగాకు రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. లక్షా ముప్పై అయిదు వేల ఎకరాలలో వడగండ్ల వాన వల్ల గాని, లైలా తుఫాను ప్రభావం వల్ల గానీ ప్రభుత్వమిచ్చే సహాయం రూ. 19 కోట్ల 40 లక్షలు. కూడా ప్రతిపాదన దశలో ఉన్నాయే తప్ప రైతులకు చేతికొచ్చింది లేదు. 2008 సంవత్సరంలో మామిడి పంటకు సంబంధించిన నష్టపరిహారం రైతులకు రాలేదు. నేను మంత్రిగారిని అడుగుతున్నదేమిటంటే 2008,2009,2010 మూడు సంవత్సరాలలో తుపాను వల్ల గాని, వరదల వల్ల గానీ, కరవు వల్ల గాని ఎన్ని మీరు మంజూరిచ్చారు, ఎన్ని ప్రతిపాదనలు మీరు మంజూరు చేశారనేది వివరంగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి(వనపర్తి): అధ్యక్షా, వడగండ్ల వాన వల్ల ఎక్కువ నష్టపోయింది మహబూబ్‌నగర్ జిల్లా. మొత్తం ఎనిమిది వేల హెక్టార్లలో మహబూబ్‌నగర్ జిల్లా దాదాపు పద్దెనిమిది వందల హెక్టార్లు అదే విధంగా మెదక్ పదిహేను వందల హెక్టార్లు, వరంగల్ వెయ్యి హెక్టార్లు నష్టపోయాయి. నేను రెండు రకాల రిలీఫ్‌లను గురించి మంత్రిగారిని అడుగుతున్నాను. ఒకటి timely assistance ఉంటే రైతు కోల్కోవడానికి అవకాశముంటుంది. రైతు వడగండ్ల వానవల్ల నష్టపోతే దాని గురించి కింది స్థాయి నుంచి హైదరాబాద్ వరకు అంచనాలు చేరేసరికే కాలయాపన జరుగుతున్నది. రైతుకు వ్యవసాయం మీద పెట్టిన పెట్టుబడి తిరిగి రాక నవష్టపోతాడు కాబట్టి timely assistance తప్పనిసరిగా ఇవ్వాలి. రెండవది, రైతులకు ఇప్పుడిస్తున్న నష్టపరిహారం చాలా తక్కువ. వ్యవసాయం మీద పెట్టుబడిని దృష్టిలో పెట్టుకుంటే ప్రభుత్వపరంగా అందిస్తున్న సహాయం చాలా తక్కువ. మీరు కంపారిజన్ అని కాకుండా ఇన్‌వెస్ట్‌మెంటు ఇప్పుడెంత పెరిగిందనేది దృష్టిలో పెట్టుకోమనండి. నార్మల్‌గా మంత్రులు ఏం చెబుతారంటే అప్పటి ప్రభుత్వంలో నష్టపరిహారం ఎంతుండేది, ఇప్పుడెంత ఇస్తున్నామనే కంపారిజన్ చేస్తుంటారు. ఆ విధంగా కాకుండా రైతులు పెట్టిన పెట్టుబడులను దృష్టిలో పెట్టుకోవాలి. అవసరమైతే కాలం చెల్లిన నిబంధనలను సడలించి కేంద్ర ప్రభుత్వం అసిస్టెన్స్ ఇస్తుంది. మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మార్పులు చేయమని అడగండి.

తరువాత మేమందరం గ్రామాలకు పోయాము. వడగండ్లు పడినప్పుడు, రైతుల దగ్గరకు వెళ్లి వాళ్లకు మేము నమ్మకం కలిగించే విధంగా మీ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని చెప్పాము. రెవెన్యూ అధికారులు లెక్కలు వేశారు. మీరేమో మంజూరు ప్రక్రియలో ఉన్నాయన్నారు. మంజూరులో మళ్లీ ఎన్ని ఇబ్బందులున్నాయి? వీళ్లు ఒకసారి మంజూరు చేసిన తరువాత క్రింద ఆన్-లైన్ క్లియరెన్సులని ఇప్పుడు క్రొత్త సిస్టం తెచ్చారు. పైన ఆర్డర్స్ ఇస్తారు, క్రిందిస్థాయిలో అమలయ్యి డబ్బులు ఆ రైతు చేతికి చేరే వరకు చాలా ఇబ్బందులున్నాయి. కాబట్టి, సకాలంలో సహాయమందించడమనేది అసంపూర్తిగా ఉంది. ఈ రెండింటి మీద నిర్దిష్టమైన సమాధానం ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ చిన్నం రామకోటయ్య (నూజివీడు)፡ అధ్యక్షా, మొన్న లైలా తుఫానుతోబాటు 2008వ సంవత్సరంలో మామిడి కాపుకు మంగు వల్ల రైతులకు చాలా నష్టం జరిగింది. అప్పుడు, ప్రభుత్వం వారు దయతో రైతులందరికీ నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. ఆ మేరకు డబ్బు రిలీజ్ చేసి గ్రామాలలో సగం మందికి మాత్రమే ఇచ్చారు. మిగిలిన సగం మందికి అడ్వాన్స్‌డ్ రిసీప్ట్ తీసుకొని కూడా డబ్బులు రిలీజ్ చేయని పరిస్థితులున్నాయి. కాబట్టి, ఆ డబ్బులు వెంటనే రిలీజ్ చేయాలని కోరుతూ, ఇప్పటివరకు ఎంత మందికి ఆ విధంగా డబ్బులు రిలీజ్ చేశారు, ఇంకా ఎంతమందికి పెండింగ్‌లో ఉందనే వివరాలను తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.ప్రసాద రాజు (నరసాపురం)፡ అధ్యక్షా, మొన్న వచ్చినటువంటి లైలా తుఫానుకు సంబంధించి మా ప్రాంతంలో పంట నష్టానికి సంబంధించి నష్ట పరిహారాన్ని అంచనా వేయడం జరిగింది. కానీ, మా ప్రాంతంలో 3,500 ఎకరాలలో ఉప్పు పండిస్తున్న రైతులున్నారు. కానీ, ఎన్ని తుఫాన్లు వచ్చినా, ఎన్ని కెలామిటీస్ వచ్చినా, ఉప్పు పంటకు మాత్రం నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అంచనా వేయడం లేదు. కాబట్టి, తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఉప్పు రైతులు కూడా సుమారు 3,500 ఎకరాలు పండిస్తున్నారు. ఒక్కొక్క ఎకరానికి సంబంధించి రూ.15 వేల నుండి రూ.20 వేల వరకు పెట్టుబడి పెడుతూ ఉంటారు. మరి మొన్న వచ్చినటువంటి లైలా తుఫాను వల్ల వారు దానిని ఒబ్బిడి చేసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పూర్తి స్థాయిలో నష్టం జరిగింది. ఈ నష్టం విషయంలో కూడా గౌరవ మంత్రిగారు ఏమైనా అంచనాలు వేశారా, అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బండారు సత్యానందరావు ፡ అధ్యక్షా, తూర్పు గోదావరిలో రబీలో నీరు ఆలస్యంగా రావడం వల్ల లైలా తుఫాను బారినపడి వరి చేలలో పనల రూపంలో, కుప్పల రూపంలో ఉండిపోవడం వలన దెబ్బతినడం జరిగింది. వాటిని ఎంత మాత్రం కూడా పరిగణనలోనికి తీసుకున్నట్లుగా కనబడలేదు. దానిని ఏమైనా పరిశీలిస్తారా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. రెండవది, మొక్క జొన్న, జొన్న, పప్పులు, వరి, నువ్వులు ఇలాంటి పంటల విషయంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఏ పంటకు, ఏ విధంగా, ఎంత మొత్తం ఇస్తున్నారు? అది చాలా స్వల్పంగా ఉంది. కాబట్టి, ఇన్‌పుట్ సబ్సిడీని ఏమైనా పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అనేది రెండవది.

మూడవది, యుద్ధ ప్రాతిపదికన ఇన్‌పుట్ సబ్సిడీ రిలీజ్ చేస్తున్నారా అని మంత్రిగారిని అడిగితే ప్రాసెస్‌లో ఉందని సమాధానంగా చెప్పడం జరిగింది. కావున, ఎప్పటిలోగా ఇన్‌పుట్ సబ్సిడీని రైతాంగానికి అందివ్వడం జరుగుతుందని కూడా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎ.సురేష్ః అధ్యక్షా, మే 18 వ తారీకును ప్రకాశం జిల్లా వాసులు మరీ ముఖ్యంగా ఒంగోలు ప్రాంత వాసులు అంత తొందరగా మర్చిపోరని నేను అనుకుంటున్నాను. మరి ఆరోజు లైలా తుఫాను సృష్టించిన బీభత్సం అంతాఇంతా కాదు. కేవలం 12 గంటల వ్యవధిలో కుండపోత వర్షం కురిసింది. సుమారు 30 సెంటీమీటర్ల వర్షం రెండు ప్రాంతాలలో కురిసింది. మొత్తం జనజీవితాలన్నీ అతలాకుతలమయ్యాయి. ఎంతో జన నష్టం, పశు నష్టం, అలాగే పంట నష్టం కూడా జరిగింది. ఎన్నో ఇళ్లు పార్షియల్‌గా, కొన్ని ఫుల్‌గా డ్యామేజ్ అయ్యాయి. మరి అలాంటప్పుడు ప్రభుత్వం సకాలంలో స్పందించి చేపట్టిన సహాయ కార్యక్రమాలైతేనేమి, పునరావాస చర్యలైతేనేమి అందరి మన్ననలను చూరగొన్నాయి. మరీ ముఖ్యంగా మా జిల్లా మంత్రిగారైన శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డిగారు స్పందించిన తీరు నిజంగా ప్రశంసనీయం. అంతా తానై ముందుండి నడిపించారు.

రెండవది, జిల్లాలో ఎంతెంత విస్తీర్ణంలో పంటనష్టం వాటిల్లిందనే ప్రశ్నకు మరి మంత్రిగారు ప్రకాశం జిల్లాలో 8,416 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని సమాధానం ఇచ్చారు. అలాగే, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎంతమేరకు పంట నష్టం జరిగిందనే సమాచారాన్ని అడగడం జరిగింది. దానికి సంబంధించి సమాచారం లేదు. హార్టీకల్చర్‌లో సుమారుగా రెండు వేల ఎకరాలలో పంట నష్టం జరిగింది. ముఖ్యంగా బత్తాయి, బొప్పాయి పంటలు విపరీతంగా నష్టపోవడం జరిగింది. మరి వాటికి సంబంధించిన సహాయక చర్యల గురించి అడినప్పుడు, రూ.5 కోట్ల నిధులు సీఆర్ఎఫ్ నుండి రిలీజ్ అయ్యాయని చెప్పారు. మరి డ్రౌట్ రిలీఫ్‌కు సంబంధించి వేసవి తీవ్రత వల్ల కూడా వ్యవసాయంలో నష్టం వచ్చింది, పంటలు దెబ్బతిన్నాయి. కాబట్టి, దానికి సంబంధించి కూడా నిధులు త్వరగా మంజూరు చేయాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, ఈ సంవత్సరం మండు వేసవిలో మనకు లైలా తుఫాన్ వచ్చింది. పంట నష్టం పెద్దగా లేదు అనే మాట మన కృష్ణా జిల్లా ఎమ్మెల్యే గారు చెప్పడానికి కారణం ఏమిటంటే, ఆ సీజన్ అలాంటిది. అదేదో ఖరీఫ్ సీజన్, అంటే పంట పండే సీజన్లో వచ్చిందనుకోండి పెద్ద ఎత్తున నష్టపోతాం. ఏప్రిల్, మే మండు వేసవిలో వచ్చినటువంటి తుఫాన్లో పంట నష్టం పెద్దగా జరగడానికి అవకాశం ఉండదు. అందుకే తక్కువ ఫిగర్స్ రిపోర్ట్ అయినాయి. తరువాత ఇన్‌పుట్ సబ్సిడీ అనేది కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను సంప్రదించిన తరువాత, వారి నార్మ్స్ ఇచ్చి ప్రతి స్కేల్ అఫ్ ఇన్‌పుట్ సబ్సిడీ వారు కమ్యూనికేట్ చేస్తారు. మనకేంటంటే, ప్రతి సంవత్సరం Calamity Relief Fund క్రింద కేంద్ర ప్రభుత్వం కొంత మొత్తాన్ని రిలీజ్ చేస్తుంది, రాష్ట్ర ప్రభుత్వాలు దానికి కొంత జోడించి, ఆ సంవత్సరానికి ఇట్లాంటి అవసరాలలో ఆ నార్మ్స్‌లో ఖర్చుపెట్టడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భంలో మనం నష్టపరిహారం చెల్లించిన సందర్భం దేశంలో ఏ రాష్ట్రంలో లేదు. ఇంతకు ముందు కూడా ఈ రాష్ట్రంలో ఎప్పుడూ అలా చేయలేదు.

ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు మనం చెల్లించేది కేవలం ఎంతో కొంత ఇన్‌పుట్ సబ్సిడీ, కొంత ఎక్స్‌గ్రేషియాలాగా రకరకాల సందర్భాలలో ఇస్తాం తప్ప, నష్టాన్ని పూర్తిగా పూడ్చే విధంగా ఎప్పుడూ, దేశంలో ఎక్కడా జరగలేదు. ఇది చాలదు అనంటే, చాలదన్నది నేను కూడా అంగీకరిస్తాను. ఇది నష్టపరిహారం కాదు, కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ మాత్రమే. ఈ దేశంలో మళ్లీ ఎంతో కొంత సహాయం చేసే ప్రక్రియగానే సాగుతుంది.

అలాగే రాష్ట్రంలో కూడా అదేరీతిలో సాగుతుంది. ఇంతకు ముందు ఎప్పుడూ ఇచ్చి ఉండలేదు. అదేవిధంగా, ఇప్పుడు కూడా నష్ట పరిహారంగా ఇవ్వడమనేది సాధ్యం కాదన్న విషయం గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సందర్భం వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వానికి ఈ ఇన్‌పుట్ సబ్సిడీని పెంచమని మన అభిప్రాయాలను చెబుదాం. అట్లాంటి మొత్తాన్ని పెంచినప్పుడు మనం నష్టపోయినటువంటి వారికి ఇవ్వడానికి అవకాశముంటుందని మనవిచేస్తున్నాను.

మరొక మిత్రులు హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ నుండి కొంత ఇన్ఫర్మేషన్ ఇంకా రాలేదని అన్నారు. సాధారణంగా, ఈ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో ఎలా జరుగుతుందంటే కలెక్టర్స్ నుంచి ప్రతిపాదనలు వ్యవసాయ శాఖ ద్వారా మాకు వస్తాయి, దానికి సంబంధించిన డబ్బు రిలీజ్ చేయడం జరుగుతుంది. ఇప్పుడొచ్చిన ఫిగర్స్‌లో ఎక్కడైనా, ఏ జిల్లాలోనైనా, ఏ పంటలైనా రిపోర్ట్ కాకపోతే గౌరవ సభ్యులను మళ్లీ సమాచారం అందించమని చెబుతున్నాను. ఏదైనా ఉంటే మళ్లీ రిఫర్ చేస్తాం, ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే అవి రెక్టిఫై చేసి, ఉన్న ఎక్స్‌టెంట్‌ని కూడా తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు నుండి సభకు అంతరాయం)

ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద నిధులను విడుదల చేసే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయనేది మీరు తప్పు పట్టాల్సిన అవసరం లేదు. శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారికి తెలియకపోవచ్చు. కొన్ని సందర్భాలలో, సంవత్సరాలకు, సంవత్సరాలు మనం ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వకుండా ఎగ్గొట్టినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయి మన కాలంలో! అయ్యగారు అని వ్యంగ్యంగా మాట్లాడినంత మాత్రాన నేనేమి చిన్న వాడినైపోనూ, నువ్వేమీ చాలా పెద్దవాడిగా, గొప్ప మేధావిగా అయిపోవు. సంవత్సరం పొడవునా ఎగ్గొట్టేసిన సందర్భాలున్నాయి. నేను కూడా ఆనాడు అపోజిషన్‌లో కూర్చొని అడిగినప్పుడు సమాధానం కూడా లేని సందర్భాలున్నాయి. దయచేసి అలా మాట్లాడొద్దని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారు తమ సీటును విడచి ముందుకు వచ్చి నిలబడి అభ్యంతరాలు వెలిబుచ్చసాగారు)

MR.SPEAKER: Please respect each other.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇక సభ్యులు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. వీలైనంత త్వరగా ఇన్‌పుట్ సబ్సిడీని ఇప్పించమని అడిగారు. తప్పకుండా సావకాశాన్ని బట్టి, రైతుల పట్ల శ్రద్ధతో తప్పకుండా అవి చేపిస్తాం. ఈ రెస్టోరేషన్‌కి సంబంధించిన కార్యక్రమమంతా భారీఎత్తున జరుగుతుంది. ఏప్రిల్, మే నెలల్లో ఈ బీభత్సం వల్ల జరిగిన నష్టానికి తగిన విధంగా చెల్లించాల్సిన పరిహారాలన్నీ చెల్లించే ప్రయత్నం తొందరగా చేయిస్తానని మనవి చేస్తున్నాను.

ప్రశ్న నెం.67(2326)

MR.SPEAKR: Question No.2326 is withdrawn at the request of the member. Question No.2606, Minister for Law and Courts.

ప్రశ్న నెం.66(2377) (కొనసాగింపు)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, మినిష్టరు గారు నన్ను కామెంట్ చేశారు. ప్రొటెస్ట్ చేయడానికి రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి.

MR.SPEAKR: We are running short of time.

(ఈ సందర్భంలో తె.దే.పా. కి చెందిన మరొక సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు కూడా తనకు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKR: OK, one minute. Yes, I am giving you an opportunity to protest. One of you can speak on that.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి: అధ్యక్షా, ముందు మంత్రిగారు సమాధానం ఇచ్చేటప్పుడు, ఉమామహేశ్వర రావు గారు పంట నష్టం ఎక్కువగా జరగలేదని చెప్పారన్నారు. ఆ మాట అవాస్తవం, ఆయన అట్లా అనలేదు. అదొకటి. రెండవది, గతంలో అనేది నేను ముందే చెప్పాను. మంత్రులకు ఇది అలవాటైపోయింది. గతంలో.. గతంలో... గతంలో... అనే ఈ ఫ్లాష్ బ్యాక్ డాట్ కామ్‌లు ఆపండి సార్. మీరు అధికారంలోకి వచ్చి ఆరేళ్లయ్యింది. ఇంకా మామీదే నడుపుతారా సార్? ఇదేంటి సార్? ఇప్పుడున్న నష్టమెంత, ఇప్పుడున్న పెట్టుబడి ఎంత, మీరు ఇస్తున్నదెంత అని నేను అడిగాను. కేంద్ర ప్రభుత్వానికి మీరు సూచనలు చేయండి, ఎందుకంటే పెట్టుబడి పెరిగిపోయింది, రైతులకు మనం ఇస్తున్న పరిహారం చాలడం లేదు.

MR.SPEAKER: You are on a protest.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, ఇది ప్రొటెస్ట్‌లో భాగమే సార్. మంత్రి గారిచ్చిన సమాధానం ప్రకారమే 55 వేల హెక్టార్లలో వడగండ్ల వల్ల గాని, లైలా తుఫాను వల్ల గాని ఈ రాష్ట్రంలో రైతాంగం నష్టపోయింది. మనం ఇప్పటిదాకా ఇస్తున్న సహాయాన్ని యుద్ధప్రాతిపదికన ఇస్తారా అంటే మంజూరీ ప్రక్రియలో వుందని అన్నారు.

ఉ.10.20

ఇస్తున్న సహాయమే తక్కువ. అది టైమ్‌కు ఇవ్వడం లేదు. అంచనాల క్రింద లోపభూయిష్టంగా ఉంటున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి నివేదించి, రైతాంగానికి ఊరట కల్గించాల్సింది పోయి, ఇది పాతవి అని చెప్పి అప్పుడు ఇట్లే ఉన్నాయి అని చెప్పడం ఇది సరైన విధానం కాదు. ఇది సరైన సమాధానం కూడా కాదు. రైతాంగానికి సహాయం అందకపోవడం వల్ల రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉంది. వారు ఇచ్చిన డేటా ప్రకారంగా కూడా 55 వేల హెక్టార్లలో రైతాంగం నష్టపోతే సహాయం కంటి తుడుపుగా కూడా అందించనందుకు, మంత్రి గారు సమాధానం ఇచ్చిన తీరుకు, నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

## ఎర్రగొండపాలెం వద్ద సివిల్ కోర్టు

ప్రశ్న నెం.68 (2606)

శ్రీ ఎ. సురేష్ – గౌరవనీయులైన లా మరియు కోర్టులు, సాంకేతిక విద్య – ఐటిఐల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) యెర్రగొండపాలెం వద్ద సివిల్ కోర్టును నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**లా మరియు కోర్టులు, సాంకేతిక విద్య – ఐటిఐల శాఖ మంత్రి (శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు) : అధ్యక్షా,**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. సురేష్: అధ్యక్షా, On Gandhi Jayanthi Day, the Center has announced establishing 5,000 Rural courts across the country and the State Government will have to initiate process to set up the Rural Courts as more than 3.00 crore cases are pending across the Country. There is a dictum that justice delayed is justice denied. మంత్రి గారు సమాధానంలో లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని చెప్పారు. యెర్రగొండపాలెం, పశ్చిమ ప్రాంతంలో చాలా వెనుకబడిన నియోజక వర్గం సార్. అయిదు మండలాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: కాదు, proposal ఉందా అని అడిగారు. Proposal లేదని చెప్పారు.

శ్రీ ఎ. సురేష్: అధ్యక్షా, the Center has also stated that they would bear the full cost to set up the Courts at District Head Quarters and in Taluks for speedy justice, so they wanted to spend around Rs. 14.00 crores in three years. కాబట్టి, కొంచెం ఈ గ్రామ న్యాయాలయాల్లో ఈ స్కీమ్ పరిధిలోకి ఏమైనా వచ్చే విధంగా చూస్తూ యెర్రగొండపాలెం నియోజక వర్గములో ఒక సివిల్ కోర్టును ఏర్పాటు చేయడానికి వీలు పడుతుందా, లేదా అని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. In view of the Central Funds - మరి ఇవన్నీ ప్రతిపాదనలు చూస్తూ సార్, ఇంకొకసారి ఈ కోర్టులలో establish చేయడానికి వీలు అవుతుందో లేదో ఇంకొకసారి పరిశీలన చేయవల్సిందిగా నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమామాధవ రెడ్డి(భువనగిరి): అధ్యక్షా, ఇది ఆ నియోజక వర్గానికి సంబంధం లేకున్నా మంత్రి గారిని ఒక చిన్న రెక్వెస్ట్ చేస్తున్నాను. భువనగిరి delimitation లో ఇప్పుడు పార్లమెంట్ నియోజక వర్గం అయింది. భువనగిరి Headquarters లో సబ్ కోర్టు ఉంది. ఆ సబ్ కోర్టులో ఏమి అవుతుందంటే మాకు 5 lakhs above ఉన్న land cases అన్ని నల్గొండలో వేయాల్సినటువంటి పరిస్థితి వస్తున్నది. ఎందుకంటే ఇక్కడ ఆలేరు నియోజక వర్గంలోని రాజ పేట గాని, తురుక పల్లి గాని అక్కడ నుంచి land cases అన్ని నల్గొండకు పోవాలంటే వంద కిలో మీటర్ల దూరం అయిపోతుంది. అంతేగాక నల్గొండలో బాగా డిలే ఉంది. ఆ డేటాను మంత్రి గారు తెప్పించుకోవాలి. ఎందుకంటే భువనగిరి Headquarters లో ఉన్న సబ్ కోర్టును కొంచెం పెంచి దానిని upgrade చేయాలి. ఎందుకంటే జిల్లాలో మూడు divisionsలో కూడా Fast Track Court వచ్చింది. భువనగిరిలో మాత్రం ఇంత వరకు Fast Track Court రాలేదు. Fast Track Court

రావడానికి కూడా మంత్రి గారు కొద్దిగా ప్రయత్నం చేయాలి. ఎందుకంటే అది ఇప్పుడు పార్లమెంట్ నియోజక వర్గం అయింది. కాబట్టి అక్కడ ఇప్పిస్తే బాగుంటుందని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : అధ్యక్షా, పిఠాపురం కోర్టు అన్ని రకాలుగా రెకమెండ్ చేయబడి, తప్పనిసరిగా శాంక్షన్ చేయడానికి అన్ని రకాలుగా ఉందని చెప్పిన రిపోర్ట్ మంత్రి గారి దగ్గర ఉంది. అది ఈ సంవత్సరం శాంక్షన్ చేస్తారేమో చెప్పాలని మీ ద్వారా నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు సురేష్ గారు యెర్రగొండపాలెం నియోజక వర్గములో సివిల్ కోర్టును ఏర్పాటు చేయాలనే దాని మీద వారు ఒక proposal అడగడం జరిగింది. యెర్రగొండపాలెమునకు సంబంధించి ఇది కొత్తగా ఏర్పడినటువంటి నియోజక వర్గం సార్. అక్కడ ప్రజలు ఏదైనా almost all చిన్న చిన్న కేసులు వచ్చినట్లైతే 60 కిలోమీటర్ల నుంచి 70 కిలో మీటర్ల దూరములో ఉన్న మార్కాపురమునకు వెళ్లవల్సి వస్తుంది. యెర్రగొండపాలెంలో కొత్తగా ఒక సివిల్ కోర్టును ఏర్పాటు చేయవల్సిందిగా గౌరవ శాసన సభ్యులు సురేష్ గారు ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపించడం జరిగింది. వారు పంపించినటువంటి ప్రతిపాదనను సదరు హైకోర్ట్ వారికి కూడా పంపించి అక్కడ ఉన్నటువంటి కేసుల యొక్క పెండెన్సీని బట్టి కోర్టు ఏర్పాటు చేయవల్సిన అవసరం ఉందా, లేదా అని ఎగ్జామిన్ కూడా చేయమని మేము చెప్పాము. సాధ్యమైన త్వరలోనే ఆ రిపోర్ట్ తెప్పించుకోవడం గాని, సంబంధింత proposal ను పరిశీలన చేసి సాధ్యమైనంత త్వరలో శాంక్షన్ చేయడంగాని చేస్తాము. అలాగే, గౌరవ శాసన సభ్యురాలు ఉమామాధవ రెడ్డి గారు భువనగిరిలో ఉన్న కేసుల పెండెన్సీని బట్టి ఉన్నటువంటి సబ్ కోర్టును upgrade చేయాలని చెప్పి ఒక proposal పెట్టారు. అక్కడ ఉన్న కేసుల యొక్క readingను బట్టి తప్పనిసరిగా పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాము. గౌరవ శాసన సభ్యురాలు వంగా గీతా గారు పిఠాపురం నుండి అడ్వకేట్‌గా వచ్చి శాసన సభ్యులై ఉన్నారు. కాబట్టి, తమ ప్రాంతంలో పిఠాపురం నియోజక వర్గంలో ఒక సబ్ కోర్టును ఏర్పాటు చేయాలనే ఒక ప్రతిపాదన కూడా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పరిశీలనలో దాదాపు చాలా ప్రాంతాలలో ఉన్నటువంటి కేసుల యొక్క పెండెన్సీని తగ్గించడానికి సబ్ కోర్టులను ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది. కాబట్టి, వాటితో పాటు గానే కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరములోనే గ్రామ న్యాయాలయాలను ఏర్పాటు చేయలనే ఒక proposal కూడా ఇవ్వడం జరిగింది. దానికి కొంత అవసరమైనటువంటి ఆర్థిక సహాయం వివిధ రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది కాబట్టి, ఆ file కూడా circulation లో ఉంది. సాధ్యమైనంత త్వరలోనే దానిని అంతా materialize చేసి, ఈ సబ్ కోర్టులన్నింటినీ కూడా కొంత strengthలో చేయడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.69(2519)

MR. SPEAKER: Question No.69(2519) is withdrawn at the request of the Member.

## ఆసుపత్రిలోని పరికరాలకు మరమ్మతులు

ప్రశ్న నెం.70 (2439)

సర్వశ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి), వి. రామకృష్ణ బాబు (విశాఖపట్నం ఈస్ట్), టి. ప్రభాకర్ రావు (నందిగామ), దేవినేని ఉమా మహేశ్వర రావు, డి. నరేంద్ర కుమార్, పల్లె రఘునాధ రెడ్డి – గౌరవనీయులైన ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో, కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసిన పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఆ) పరికరాలు నిరుపయోగంగా ఉన్నటువంటి ఆయా ఆసుపత్రుల వివరాలేమిటి;

ఇ) మరమ్మతుల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించని కారణంగా విలువైన పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయన్న విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ దానం నాగేందర్) : అధ్యక్షా,**

అ) & ఆ) తిరుపతి, శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ రూయ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సి.టి. స్కాన్ మెషిన్ మినహా, ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్, కమీషనరు నియంత్రణ క్రింద ఎటువంటి పరికరాలు నిరుపయోగంగా లేవు.

ఇ ) వార్షిక నిర్వహణ కాంట్రాక్టు ఒప్పందం, మరమ్మత్తులు అవసరమై తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ రూయ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సిటి స్కాన్ నిరుపయోగంగా ఉన్నది.

ఈ ) 18.02.2010 తేదీన వార్షిక నిర్వహణ కాంట్రాక్టు ఒప్పందాన్ని కుదుర్చుకోవడమయింది. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ రూయ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటు కొత్త వార్షిక నిర్వహణ కాంట్రాక్టు ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి చర్యను తీసుకుంటున్నారు.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు: అధ్యక్షా, మంత్రిగారు చాలా చక్కగా సమాధానం చెప్పానని వారికి వారే సంతోషపడుతున్నారు. దీనికి ముగ్గురి మంత్రుల ఇన్వాల్మెంట్ ఉన్నది. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులు రూ.900 కోట్ల విలువైన పరికరాలను కొని వాడకం లేకుండా పెండింగులో ఉన్నాయి. దాదాపు అన్ని ఆసుపత్రులలో పెండింగులో ఉన్నాయి. ఒక బోధన ఆసుపత్రిలోనే 50 కోట్ల రూపాయల దాక పరికరాలు పెండింగులో ఉన్నాయి. వెంటిలేటర్స్ చిన్న చిన్న రిపేర్స్‌తో ఏ జిల్లాలో కూడా పని చేయడం లేదు. ఉదాహరణకు మా ఎంజిఎం హాస్పటల్‌లోనే 9 వెంటిలేటర్స్ ఉంటే. రెండు వెంటిలేటర్స్ మాత్రమే పని చేస్తున్నాయి. ఉస్మానియాలో 35 వెంటిలేటర్స్ ఉన్నాయి. అయిదు, ఆరు వెంటిలేటర్స్ మాత్రమే పని చేస్తున్నాయి. వాటిని రిపేర్ చేసే పరిస్థితి లేదు. అదేవిధంగా గాంధీ హాస్పటల్‌లో ఉన్న వెంటిలేటర్స్ కూడా అదే పరిస్థితిలో ఉన్నాయి. చిన్న చిన్న రిపేర్స్‌తో చాలా పరికరాలు పని చేయడం లేదు. నిజామాబాద్ హాస్పటల్‌లో C.T.Scan కూడా పనిచేయడం లేదు. వరంగల్, కర్నూలు జిల్లాలలో కూడా అదే విధంగా వెంటిలేటర్స్ ఉన్నాయి. వైజాగ్‌లో, తుంగతుర్తిలో కూడా అదే పరిస్థితిలో ఉన్నాయి. ఎంఆర్ఐ స్కానింగ్‌ల పరిస్థితి అదేతీరు ఉన్నది. కేథ్‌ల్యాబ్స్ అదే పరిస్థితిలో ఉన్నది. మీరు యూజర్ ఛార్జీలు తీసివేశామని చెప్పారు. మరల వసూలు చేస్తున్నారు. మీరు వసూలు చేస్తుంటే మేము వద్దని అనడం లేదు. రెండవది యూజర్ ఛార్జ్ బదులు డబ్బులు ఇస్తామని చెప్పారు. ఉదాహరణకు ఎంజిఎం హాస్పిటల్‌కు యూజర్ ఛార్జీలకు బదులు కోటి రూపాయలు మీరు మొదటి సంవత్సరం ఇచ్చారు. దాన్ని తర్వాత 8 లక్షలో, 5 లక్షలో ప్రతి సంవత్సరం బడ్జెట్ ఎలాట్ చేస్తున్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కూడా ఘోరంగా ఉన్నాయి. అదేవిధంగా వరంగల్ జిల్లాలోది రీజినల్ హాస్పిటల్ అండి, ఈ 5 జిల్లాలకు తెలంగాణలో ఇది పెద్ద హాస్పిటల్. నాలుగు సంవత్సరాల క్రితం రోశయ్య గారు మా జిల్లాకు వచ్చి ఎంఆర్ఐ మంజూరు చేస్తానని చెప్పారు. ఇంత వరకు కూడా అది వారు

మంజూరు చేయలేదు. రేడియాలజీ డిపార్టుమెంట్ పరిస్థితులు కూడా సరిగా లేవు. మా దగ్గర మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఎంఆర్ఐ లేదు. రేడియాలజి డిప్లొమా సీట్లు అన్ని కూడా క్యాన్సిల్ చేయడం జరిగింది. మా జిల్లాకు మంజూరు అయిన నర్సింగ్ కాలేజీ బిల్డింగ్ ఇంతవరకు ప్రారంభోత్సానికి కూడా నోచుకోలేదు.

మిస్టర్ స్పీకర్ః దయాకర రావు గారు మీ క్వశ్చన్ ఏమి, మీరు అడుగుతున్నదేమి?

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావుః అధ్యక్షా, అంటే మాకు పరికరాలు ఉన్నాయి. నిరుపయోగముగా ఉన్నాయి.

ఉ.10.30

బిల్డింగ్సు కట్టారు కాని హాస్పిటల్సు లేవు. కొన్ని ఉదాహరణలు చెబుతాను. రూ.90 లక్షలతో తల్లీపిల్లల కోసం, చిన్న పిల్లల కోసం తెప్పించిన పరికరాలకు ఇప్పటి వరకూ ప్రారంభోత్సవం లేదు. ఇవన్నీ 3-4 సంవత్సరాల నుంచి పెండింగులో ఉన్నాయి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరైన పరికరాలన్నీ ఇప్పుడు మూల పడి ఉన్నాయి. అవి వీళ్ల మంజూరు చేసినవి కావు.

తెలంగాణా జిల్లాలలో ఇప్పటికీ రైతులు విపరీతంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వివిధ కారణాల వల్ల ప్రభుత్వంతో ఇబ్బందులు పడి చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఒక్కొక్క హాస్పిటల్‌కు కంపల్సరీగా వెంటిలేటర్ ఉండాలి. వెంటిలేటర్సును మూల పెట్టారు. అదే తీరుగా వరంగల్ మెడికల్ కాలేజీలో టీచింగ్ డాక్టర్సు లేరు. నేను కోరేది, పాలకుర్తి మండలం చెన్నూరులో తెలుగుదేశం ప్రభుత్వ హయాములో బిల్డింగ్ మంజూరు చేశారు, హాస్పిటల్ మంజూరు చేశారు కాని, డాక్టర్సును ఇంత వరకూ పోస్టింగ్ చేయకుండా, 4 ఏళ్ల నుంచి తాళం వేసి వుంచారు. పాలకుర్తి హాస్పిటల్‌లో పరికరాలు ఉన్నాయి కాని వాడుకునే పరిస్థితి లేదు. నోట్ పంపించమంటే పంపిస్తాను మినిస్టరు గారికి. ఎందుకంటే చాలా సబ్జెక్టు ఉన్నాయి. అన్నిటికీ సమాధానం చెప్పాలంటే వారికి చెప్పే పరిస్థితి ఉందో లేదో.

మిస్టర్ స్పీకర్ : మీరు నోట్ పంపించండి. రిటెన్ ఆన్సర్ పంపించమని చెబుతాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారున్నారు కాబట్టి ఒక చిన్న విషయం. జిల్లా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్‌లో అందరు ఎమ్మెల్యేలను కమిటీలో వేస్తామని, అది నెలకు ఒకసారి కలవాలని, జిల్లాకు చెందిన అందరు ఎమ్మెల్యేలను వేస్తామని ముఖ్యమంత్రి గారు వరంగల్‌కు వచ్చినపుడు చెప్పారు. ఆ ప్రామిస్‌ను వారు నిలబెట్టుకోలేదు. ముఖ్యమంత్రి గారున్నారిక్కడ. జిల్లా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్స్ కమిటీలో అందరు ఎమ్మెల్యేలను, ఎంపీలను, ఎమ్మెల్సీలను వేస్తే వారు డిస్‌కస్ చేయడానికి అవకాశం ఉంటుంది. వరంగల్ హాస్పిటల్ ఉంది. పక్కనే ఉన్న హనుమకొండ ఎమ్మెల్యేను వేయకుండా వారి కాంగ్రెసు పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను వేశారు. నేను కోరేది, ముఖ్యమంత్రి గారు ఏదైతే హామీ ఇచ్చారో దాని ప్రకారం అందరు ఎమ్మెల్యేలను వేయాలి.

శ్రీ వి. రామకృష్ణ బాబు : అధ్యక్షా, పరికరాలు నిరుపయోగంగా పడి వుండటం కాదు, అసలు పరికరాలే లేవు. మా ఉత్తరాంధ్ర జిల్లాలకు ముఖ్యమైన విశాఖపట్నం కెజిహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ బ్లాకు 4 ఫ్లోర్లతో ఓపెన్ చేయాల్సింది కేవలం 2 ఫ్లోర్లతో ఓపెన్ చేశారు. కాని నెఫ్రాలజీ విభాగంలో కిడ్నీ డయాలసిస్ యూనిట్ పిపిపి కింద స్టార్ట్ చేయడం జరిగింది. అది కూడా కేవలం ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవాళ్లకే. ఆ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బ్లాకులో న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ తదితర 10 యూనిట్సుతో స్టార్టు చేయాల్సి వుంది. అలా చేయలేదు. దాదాపు రూ.17 నుంచి 18 కోట్లతో ప్రభుత్వం కేటాయిస్తే గాని అది పూర్తి కాదు అధ్యక్షా. అలాగే కెజిహెచ్‌లో గుండె ఆపరేషన్ చేయడానికి ఒకే ఒక్క డాక్టరు ఉన్నాడు. రోజూ కొన్ని వేల మంది పేషెంట్సు వస్తూ పోతూ వుంటారు. ఈ గుండె ఆపరేషన్‌కు 50 నుంచి 100 మంది దాకా వెయిటింగ్ లిస్టు ఉంది. అదే రకంగా ఎమ్మారై స్కాన్ పిపిపి కింద టెండరు పిలిచారు. ఇంతవరకూ ఆ టెండరు ఫైనలైజ్ చేయలేదు. కెజిహెచ్‌లో మెక నైజ్‌డ్ వాషింగ్ మెషిన్సు 4 ఉంటే వాటిలో 3 పని చేయడం లేదు. అదే విధంగా కెజిహెచ్, చెస్ట్ హాస్పిటల్, ఇఎ న్‌టి, మెంటల్ హాస్పిటల్, రాణీ చంద్రమణీదేవి వికలాంగుల హాస్పిటల్, ఘోషా హాస్పిటల్, రీజినల్ ఐ హాస్పిటల్ వీటన్నిటికీ కలిపి ఒకే ఒక్క సి.టి. స్కాన్ ఉంది. కెజిహెచ్ ఒక చోట, మిగిలిన హాస్పిటల్సు ఇంకో చోట ఉన్నాయి. కాబట్టి వీటన్నిటికీ ప్రత్యేకంగా సి.టి.స్కాన్‌లు ఏర్పాటు చేయాలి. అదే రకంగా నేషనల్ హైవేకి దగ్గరగా ఉన్న హాస్పిటల్‌కు ట్రామా సెంటర్‌ను కెజిహెచ్‌కు ఇవ్వడం జరిగింది. 5-6 సంవత్సరాల క్రితం ఈ ట్రామా సెంట రును ఓపెన్ చేశారు. రూ. 7-8 కోట్లు నిధులు వచ్చాయి. ఆ రోజు సూపరింటెండెంట్ గారు ఇప్పుడు డిఎంఇ అయ్యారు. కాని హాస్పిటల్‌లో సిబ్బంది కొరత వల్ల పూర్తి స్థాయిలో పని చేయడం లేదు.

అలాగే ఆ హాస్పిటల్‌లో స్వైన్ ఫ్లూ విభాగం ఏర్పాటు చేశారు. దానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించ లేదు. టిబి హాస్పిటల్‌లో పేషెంట్సు బట్టలు రజకులు ఉతకడం లేదు. అక్కడ మెకనైజ్‌డ్ వాషింగ్ మెషీన్సును ఏర్పాటు చేయాలి.

మిస్టర్ స్పీకర్ : మీరు రిటెన్ నోట్ పంపించండి. మినిస్టరు గారిని సమాధానం పంపించమని చెబు తాను.

శ్రీ బీద మస్తాన్ రావు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు వింటే బాగుంటుంది. మా కావలి ఏరియా హాస్పిటల్‌లో ముఖ్యమంత్రి గారు అప్పట్లో హెల్త్ మినిస్టరు గా వున్నపుడు తమ అమృత హస్తాలతో 2006లో బ్లడ్ బ్యాంకును ఓపెన్ చేశారు. ఈ రోజు వరకూ ఆ బ్లడ్ బ్యాంకు పని చేయడం లేదు. దయచేసి ముఖ్యమంత్రి గారు ఆ బ్లడ్ బ్యాంకును ఓపెన్ చేస్తే బాగుంటుంది. మా కావలి వాస్తవ్యులం అంతా మీకు రుణ పడి వుంటామని మరీ మరీ కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎంజిఎం హాస్పిటల్‌కు సంబంధించి ఎమ్మారై గురించి చెప్పారు. అక్కడ దానిని పిపిపి మోడ్‌లో పెట్టామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారి నియోజకవర్గా నికి సంబంధించి చెన్నూరులో పిహెచ్‌సి ఫంక్షను కావడం లేదని చెప్పారు. గవర్నమెంటు నుంచి పర్మిషను లేకుండా ఆ బిల్డింగు కట్టారు, ఏది ఏమైనా కట్టేశారు కాబట్టి ఆ బిల్డింగును ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే ఆ బిల్డింగులో పిహెచ్‌సిని ఫంక్షనులోకి తెస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే కాకుండా సభ్యులు అడిగేరు జిల్లాలో చాలా చోట్ల పరికరాలు నిరుపయో గంగా వున్నాయని. వారికి మనవి చేసేది, ఎక్విప్‌మెంటుకు సంబంధించి గతంలో ఒక పద్ధతిలో మెయింటెనెన్సు

కాంట్రాక్టు ఇచ్చేవాళ్లం. గతంలో ఇచ్చిన కాంట్రాక్టు మెయింటెనెన్సు బాగా లేదని, కొత్తగా రెన్యువల్ చేసి కొత్త కాంట్రాక్టును పిలిచి రాష్ట్రంలో ఎక్కడెక్కడ నిరుపయోగంగా ఎక్విప్‌మెంటు ఉందో అక్కడ దానిని ఉపయోగంలోకి తేవడానికి మేము చర్యలు తీసుకోవడం జరుగుతోంది. త్వరలోనే వాటి అన్నిటి పైన చర్య తీసుకోవడం జరుగు తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్విప్‌మెంటు అన్ని ప్రాంతాలలో పెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎప్పుడూ లేని విధంగా డిపార్టుమెంటుకు బడ్జెటును ప్రొవైడ్ చేయడం జరిగింది. కెజిహెచ్‌లో ఎమ్మార్ఐ గురించి సభ్యులు అడిగేరు. అది కూడా పిపిపి మోడ్‌లో పెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు బ్లడ్ బ్యాంకు గురించి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించా రన్నారు. దాని సమాచారం ప్రస్తుతం నా వద్ద లేదు. తెప్పించుకుని తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ఎక్కువ జరిగిందని చెబుతు న్నారు. నేను రీయిటరేట్ చేస్తున్నా మళ్లీ. రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం వచ్చాక ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో లేని విధంగా ఇన్ని వేల కోట్ల రూపాయలు డిపార్టుమెంటుకు కేటాయించిన ఘనత కాంగ్రెసు ప్రభుత్వా నికే దక్కింది. గౌ. ముఖ్యమంత్రి గారు రూ.4,300 కోట్లు దీనికి కేటాయించారు. ఆ ఘనత కాంగ్రెసుకే దక్కింది. మీ హయాములో బడ్జెటు కేవలం రూ.వెయ్యి కోట్లు ఉండేది. కాని ఈ రోజు రూ.4,200 కోట్ల పై చిలుకు బడ్జెటు ఈ డిపార్టుమెంటుకు ఉందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు : సార్, ఇప్పుడు బడ్జెట్ పెంచామని మినిస్టరు గారు చెప్పారు.

MR. SPEAKER: Minister garu, whatever you have not answered please send a written answer to them.

ఉ.10.40

SRI DANAM NAGENDER: He has requested the answer pertaining to KGH. I will send.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : అధ్యక్షా, బడ్జెట్ పెంచామని గొప్పలు చెప్పుకొంటున్నారు. 'ఆరోగ్య శ్రీ' కాకుండా మీరు దేనికి ఎంత బడ్జెట్ కేటాయిస్తున్నారో చెప్పండి. మేము వరల్డ్ బ్యాంక్ నుండి...

MR.SPEAKER : This is not connected with the question.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : అధ్యక్షా, వారు గొప్పగా చెపుతున్నారని నేను చెపుతున్నాను. మా ఎమ్.జి.ఎమ్. ఆసుపత్రిలో ఏడు సంవత్సరాల క్రితం హార్ట్ ఆపరేషన్స్ జరిగాయి. ఇప్పుడు డాక్టర్స్ లేకపోవడం వల్ల ఆ ఆపరేషన్స్ జరగడం లేదు. ఇది వాస్తవం కాదా. పాలకుర్తి ఆసుపత్రిలో బిల్డింగ్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. కానీ పోస్టుమార్టెం నిర్వహించే డాక్టరు లేరు. దయచేసి వాస్తవాలు చెప్పండి. ఏదో గాలి కబుర్లు చెపితే ఎట్లా?

SRI DANAM NAGENDER: Arogyasri is a different subject. I think you are also aware of Arogyasri. ఆ 'ఆరోగ్యశ్రీ' కి సంబంధించి ఎన్.ఆర్.హెచ్.ఎమ్. ద్వారా మేము డబ్బులు దానికి ఇవ్వడం జరుగుతుంది. Arogyasri is one of the unique and one of the best programmes in the country It has been appreciated by everybody in and around the country. దాన్ని కాంట్రవర్సీ చేయకుండా, దానికి సంబంధించిన డబ్బు ఈ బడ్జెట్‌లోనే కాకుండా..... బడ్జెట్ నుండి డబ్బు దానికి తక్కువ పోతుంది. ఎన్.ఆర్.హెచ్.ఎమ్. నుండే దానికి డబ్బు ఎక్కువ వెళుతోంది. ఇదే కాకుండా ఇతర డాక్టర్స్ గురించి డీటేల్స్ అవి నేను చెప్పడం జరిగింది. Proposal is already there. Maximum in a day or two, notification will be issued for appointment of 2,400 doctors. డాక్టర్స్, సిబ్బందితోబాటు ఎక్విప్‌మెంట్ కూడా ఇస్తామని గతంలో చెప్పడం జరిగింది. Let them be rest assured. All the commitments and all the promises made by us will definitely be implemented.

MR.SPEAKER: I have an announcement to make.

## ప్రకటన

## 15-7-2010 వరకు కార్యక్రమ పట్టికలలో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని మరియు స్వల్పవ్యవధి ప్రశ్నలు మొదలగు

MR.SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 37 Starred Questions, 24 Un-starred Questions and 3 Short Notice Questions, which were not included in the lists till 15-07-2010 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and Notice s under Rule 74 and 344, which were admitted and communicated to the Departments for wich answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

All the papers included in the agenda are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

1. "A copy of the Review Report on the Accounts of the Zilla Parishads and Mandal Parishads for the year 2005-06, as required under Section 11(2) of the Andhra Pradesh Audit Act, 1989.
2. "A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Receipts) for the year ended 31st March, 2009, as required under Clause (2) of Article 151 of Constitution of India.
3. "A copy of the 28th Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2006-07, as required under Section 619-A(3) of the Companies Act, 1956, along with reasons for delay.

4. “A copy of the Annual Report of the Andhra Pradesh Commission for Backward Classes for the year 2008-2009, as required under Section 15 of the Andhra Pradesh Commission for Backward Classes Act, 1993.

5. “A copy of the 34th Annual Report of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 2008-2009, as required under Section 619-A of the Companies Act, 1956.

MR.SPEAKER: After tea break we will take up discussion on Sompet incident. Now tea break for ten minutes.

(Then the House adjourned at 10.44 a.m.)

ఉ.11.00

( టీ విరామానంతరం సభ ఉదయం 11.00 గంటలకు సమావేశమైంది.
గౌ. సభాపతి అధ్యక్షస్థానం వహించారు. )

## వివరణ

## 14-7-2010తేదీన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బీలా వద్ద పోలీసు కాల్పుల సంఘటనపై హోంశాఖమంత్రి వివరణ

శ్రీమతి పి. సబిత (హోంశాఖమంత్రి): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం బీలా వద్ద 14.07.2010 తేదీ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పోలీసులు కాల్పులు జరిపిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ముగ్గురు వ్యక్తులకు బుల్లెట్ గాయాలయ్యాయి. పోలీసు లాఠీఛార్జిలో సుమారు 86 మంది పౌరులు గాయపడ్డారు. శ్రీకాకుళం అడిషనల్ ఎస్పి, శిక్షణలో వున్న ఎఎస్పి, ఇద్దరు సిఐలు, 6 గురు ఎస్ఐలు, 6 గురు హెడ్ కానిస్టేబుళ్లు, 37 మంది పోలీసు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. 6 గురు పాత్రికేయులు కూడా గాయపడ్డారు.

నాగార్జునకన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడు (ఎన్‌సిసి) వారు 2640 మెగావాట్ల సామర్థ్యంతో సుమారు రూ. 12000 కోట్ల ఖర్చుతో ప్రతిపాదిత థర్మల్ పవర్ ప్లాంటు నిర్మాణానికి సంబంధించి ఈ సంఘటన జరిగింది. ఈ కంపెనీ 650 ఎకరాల పట్టా భూమిని భూమి యజమానుల నుండి కొనుగోలు చేసింది. ప్రభుత్వం 972 ఎకరాలను ఎపిఐఐసికి కేటాయించగా, ఎపిఐఐసి వారు మార్కెటు విలువ చెల్లింపుపై కంపెనీకి ఆ భూమిని కేటాయించారు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ 2009మార్చిలో పర్యావరణ శాఖ ఆమోదాన్ని కూడా యిచ్చింది. ఈ థర్మల్ ప్లాంటు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ, వివిధ స్థానిక సంఘాల నాయకుల మద్దతుతో సోంపేటలోని ' పర్యావరణ పరిరక్షణ సమితి సంఘం ' వారు ఎన్‌సిసి కి వ్యతిరేకంగా గతంలో

ఆందోళనలు జరిపిన సంఘటనలు వున్నాయి. ఎన్‌సిసి అధికారులు 14.7.2010 తేదీన భూమి చదును చేయడం, మార్కింగ్‌లు చేయడం వంటి పనులను ప్రతిపాదించిన దృష్ట్యా, గత 5 రోజులుగా పోలీసు పార్టీలు శాంతియుతంగా మెలగవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

14.7.2010 తేదీ ఉదయం ఎన్‌సిసి అధికారులు, భూమిని చదును చేయడం, మార్కింగ్ చేయడంవంటి పనులను చేపట్టారు. గతంలో చోటు చేసుకున్న హింసాత్మకసంఘటనలను దృష్టిలో పెట్టుకొని స్థానిక పోలీసు దళాలు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి పోలీసు దళాలతో బందోబస్తును ఏర్పాటు చేశారు.

సోంపేట మండంలోని అల్లర్లు జరగడానికి ఆస్కారమున్న సున్నితమైన ప్రాంతాలలో సోంపేట మండల తహసీల్దారు, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సిఆర్‌పిసి 144 సెక్షన్ కింద ఉత్తర్వులు జారీ చేశారు. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో సోంపేట మండలానికి చెందిన గొల్లగండి, రామాయపట్నం, ఇసుకలపాలెం, జింకిబధ్ర, పల్సాపురం, బెంకిలి, లక్కవరాల నుండి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, కవిటి మండలంలోని మరికొంతమంది కర్రలు, ఇనుప వస్తువులతో దాడి చేసి బందోబస్తు డ్యూటీలో వున్న పోలీసులను కొట్టి, కొంతమంది డ్యూటీలో వున్న పోలీసు అధికారులను గాయపరిచారు. అంతేగాకుండా, డ్యూటీలో వున్న అనేక మంది కానిస్టేబుల్స్‌ని కూడా గాయపరిచారు. వారందరిని అదుపు చేయడానికి శాంతి, సామరస్యాలను పాటించవలసిందిగా డ్యూటీలో వున్న పోలీసు వ్యక్తులు ఆందోళన కారులకు సవినయంగా మైకుల ద్వారా విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ, అల్లరిమూక పోలీసు అధికారుల విజ్ఞప్తులను లక్ష్యపెట్టకుండా రెండు పోలీసు వాహనవాలకు నిప్పు అంటించారు. అనేక పోలీసు వాహనాలను ధ్వంసం చేశారు. డ్యూటీలో వున్న అధికారులు లాఠీఛార్జ్ చేయగా అనేక మంది ఆందోళన కారులు గాయపడ్డారు. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రానందున బాష్పవాయువును ప్రయోగించారు. ఇట్టి అన్ని చర్యలు తీసుకున్నప్పటికీ పరిస్థితి అదుపు తప్పింది. ఆత్మరక్షణార్థం, పోలీసుల ప్రాణాలను కాపాడడానికి పోలీసు అధికారులు తమ వద్ద వున్న చిన్న ఆయుధాల (9 ఎంఎం పిస్తోలు / రివాల్వర్ల) తో కాల్పులు జరిపారు. ఫలితంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరణించిన వ్యక్తులు (1) జి.కృష్ణమూర్తి, లక్కవరం గ్రామం, సోంపేట మండలం,(2) గున్న జోగారావు, పలాసపురం గ్రామానికి చెందిన వారు. గాయపడిన వారందరినీ సోంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమయింది. కడపటి నివేదికలు అందే సమయానికి పౌరులు, జర్నలిస్ట్‌లు, పోలీసులు సమారు 145 మంది గాయపడ్డారు. డ్యూటీలో వున్న పోలీసులు ఎంతో నిగ్రహాన్ని పాటించారు. వారు రైఫిల్సువంటి పెద్ద పెద్ద ఆయుధాలను వినియోగించలేదు.

అధికారులకు రివాల్వర్లు/పిస్తోళ్లను సమకూర్చడమయింది. పోలీసులకు లాఠీలతోపాటు రైట్ గేర్లను మాత్రమే సమకూర్చడమయింది. ప్రతిపాదిత నిర్మాణ స్థలం చుట్టు ప్రక్కల అవసరమయినంత మంది పోలీసులను ఏర్పాటు చేయడమయింది. ఆందోళనకారులు పోలీసులందరినీ చుట్టుముట్టి, రాళ్లు, కర్రలతో వారిపై దాడి చేయడం వల్ల అధికారులు కాల్పులు జరపవలసి వచ్చింది. లాఠీఛార్జి, బాష్పవాయువు ప్రయోగం వల్ల పరిస్థితి అదుపులోకి రానందున చివరి ప్రయత్నంగా మాత్రమే కాల్పులు జరపవలసి వచ్చింది.

స్థానిక ఎస్‌పి, విశాఖపట్నం డిఐజి, సోంపేట వద్ద క్యాంపు చేసి, పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. గాయపడిన వారందరికీ అవసరమైన వైద్య సహాయాన్ని కూడా అందించడమయింది. పరిస్థితి అదుపులో

వుంది. సంయమనం పాటించవలసిందిగా, ఆ ప్రాంతంలోని శాంతిని కాపాడటానికి సహకరించవలసిందిగా సంబంధితులందరికీ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నది.

ఈ దురదృష్టకర సంఘటన జరగడం, అందులో ఇద్దరు వ్యక్తులు చనిపోవడం పట్ల ప్రభుత్వం తమ బాధను వెల్లడిస్తున్నది. అక్కడ పరిస్థితి ప్రస్తుతం అదుపులో వున్నట్లు మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

(అంతరాయం)

MR. SPEAKER : This is are important issue. That is why we are going for clarification.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అధ్యక్షా, ప్రభుత్వాలనేటువంటివి ప్రజల మాన ప్రాణాలను గౌరవించి కాపాడవలసిన బాధ్యత కలిగివున్నటువంటివి. ప్రభుత్వం ఏపని చేసినా అది ప్రజల మనోభావాలను గుర్తెరిగి చేయాలి. ప్రభుత్వం అన్నది ప్రజలందరికీ సంబంధించినటువంటిది. ప్రభుత్వం ప్రజలు ఎన్నుకుంటే వచ్చింది. ప్రభుత్వం ఒక పని చేస్తున్నప్పుడు ఆ పని ప్రజలకు అవసరం లేని పని అయితే, అది ప్రజలకు ఇష్టం లేనప్పుడు , ప్రజలను కన్విన్స్ చేయవలసిన అవసరం ప్రభుత్వం మీద వుంది. ప్రభుత్వ విధానం ఏమిటో కూడా అది ఒకసారి గమనించవలసి వుంటుంది.

అధ్యక్షా, ఒక విషయాన్ని మనం గమనించాలి. 3 వేల మంది పోలీసు వారు అక్కడకు వెళ్లడం అవసరమా? ముఖ్యంగా మీరు యుద్ధం ప్రకటించారా? మీరు మీ ఇష్టం వచ్చినట్లు చేస్తాము, మీరు మాకు అవసరం లేదు అన్నా , మీరు మేం ఏది చెబితే అది వినాలన్న పద్ధతిలో వున్నారు తప్ప. అక్కడ ప్రజలకు అవసరమైన పద్ధతిలో అక్కడ ప్రవర్తించలేదని చెప్పడానికి నిన్న జరిగినటువంటి కాల్పులే నిదర్శనం అధ్యక్షా. 3 వేల మంది పోలీసులు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలకు చెందిన పోలీసులను ఈ ప్రభుత్వం అక్కడకు పంపించి యుద్ధం ప్రకటించినట్లు వుంది తప్ప , అక్కడ ప్రజల కోసం ఏ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేసినట్లుగా కనపడటం లేదని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తిచేస్తున్నాను. ఇది చాలా దురదృష్టకరం. మనం ఒక విషయాన్ని గమనించాలి. ఈ ప్రభుత్వం కంపెనీ వాళ్ల కొమ్ము కాచినట్లుగా కనపడుతున్నది. ఇప్పుడున్నటువంటి మంత్రి ధర్మాన ప్రసాద రావు గారు ముఖ్యంగా దీనికి పూర్తి బాధ్యత వహించాలని నేను తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం )

MR. SPEAKER: Don't take names. If you want to take name of the Minister please send me notice.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అధ్యక్షా, ఒక విషయాన్ని గమనించండి. ముఖ్యంగా పేద ప్రజ హృదయాలలో, గుండెలలో గునపాలను దింపారు. చితికి పోయిన పేద ప్రజల హృదయాలలో, గుండెలలో బుల్లెట్స్‌తో కాల్చారు. ఇది మీకు న్యాయమా అని నేను అడుగుతున్నాను. ఇంకా సిగ్గు లేకుండా, మీరు ఎదురు దాడికి దిగడం అనే ప్రయత్నం చేయడమన్నది కరెక్టు కాదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఉ.11.10

అధ్యక్షా, ఒక్క విషయాన్ని గమనించండి. ఈఫోటోను చూడండి. (ఈనాడు దినపత్రికలోని మొదటి పేజీలో ప్రచురితమైన ఫోటోను ఈ సందర్భంగా చూపించారు.) ఎవరిమీదో ఆరోపణలు చేయాలనేది మా ఉద్దేశ్యం కాదు. హృదయవిదారకంగా ఉన్నది. ఇక్కడ ఒక రైతును ఏవిధంగా కాల్చారో చూడండి. కాల్చినప్పుడు ఆ రైతు ఏవిధంగా చనిపోయాడో ఇక్కడ ఒకసారి చూడండి. ముఖ్యమంత్రిగారు గమనించాలి, 80 సంవత్సరాల పెద్దాయన గమనించాలి. ఇటువంటి ఆయన కాలంలో, ఆయన పరిపాలనలో ఇటువంటి దురదృష్టకరం సంఘటన జరిగినప్పుడు ఏవిధంగా బాధ్యత వహిస్తారో ప్రజలు గమనిస్తున్నారు. ఒక మహిళను చూడండి. (ఆంధ్రజ్యోతి దినపత్రికలోని మొదటి పేజీలో ప్రచురితమైన ఫోటోను ఈ సందర్భంగా చూపించారు.) ఆ మహిళను కొడితే ఏవిధంగా స్పృహతప్పి పడిపోయిందో చూడండి. ఎవరినిపడితే వారిని ఇష్టం వచ్చినట్లు కొట్టి, ఇష్టం వచ్చినట్లు బుల్లెట్ తూటాలు ప్రజల హృదయాల్లో దించి ఈ ప్రభుత్వం ఏమి సాధించబోతోంది, ఎవరికోసం పనిచేస్తుందని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వంయొక్క తీరు మీరు గమనించండి. ఒకరోజు ముదిగొండలో ఆరుగురిని పొట్టన పెట్టుకుంది. కేవలం ఇళ్ల స్థలాలు అడిగినందుకు ఈ ప్రభుత్వ వారిని పొట్టన పెట్టుకున్నది. అదేరకంగా గంగవరంలో మత్స్యకారులను చంపారు. ఆనాడు బ్రిటీషర్ అయిన జనరల్ డయ్యర్ జలియన్ వాలాబాగ్‌లో ఏవిధంగా ప్రవర్తించాడో ఆవిధంగా ఈనాడు.............

SRI VATTI VASANTH KUMAR (MINISTER FOR RURAL DEVELOPMENT): Sir, I am on a Point of Order. Rule 320 of the Procedure and Conduct of the Business: " No allegation of a defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the Member has given intimation to the Speaker and also to the Minister concerned."

Rule 320 demands very clearly. Without any kind of notice the Member is trying to make allegations againt the Minister. That should be expunged from the record.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: మంత్రి ధర్మాన ప్రసాదరావుగారిమీద వ్యక్తిగతంగా ఆరోపణ చేయాలనేది మా ఉద్దేశ్యం కాదు. ఆయన ప్రకటన చూడండి, "పదిమంది అడ్డుతగిలి అభివృద్ధినిఆపలేరు. అహో అహో అంటే ధర్మాన ఆగిపోయే వ్యక్తి కాదు. చేతులు ముడుచుకుని కూర్చోలేడు. మేము ఎదుర్కొనగలం. జిల్లాలో థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటును ఏ శక్తులు అడ్డుకోలేవని రెవన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కెయ్యవరంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక విధానం విద్యుత్‌తో ముడిపడి ఉన్నదని, అటువంటి ప్రాజెక్టలను కొందరు స్వార్ధపరులు అడ్డుకోవటం దారుణం అన్నారు. విద్యుత్ ప్రాజెక్టలు నిర్మిస్తామని, నష్టం కలిగితే, ప్రజల ప్రాణాలుపోతే దానికి బాధ్యత వహిస్తాము" అని చెప్పారు. బాధ్యత వహించమని చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఆయనను ఏమీ నేను డిస్టర్బ్ చేయను. ఆయన చదివిందే చెబుతాను. విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణం జరగటంవలన ఒక్క పౌరుని తాలూకా ప్రాణంపోతే బాధ్యత వహిస్తామని చెప్పాను. ఈ దేశంలో విద్యుత్ ప్రాజెక్టలు నిర్మాణం జరగటంవలన, విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన సింహాద్రి ప్రాజెక్టవలన ప్రాణాలు పోయాయా? విజయవాడలో నిర్మాణంచేసిన కె.టి.పి.ఎస్.వలన ప్రాణాలు పోయాయా? రామగుండంలో నిర్మాణంచేసిన విద్యుత్ ప్రాజెక్టల వలన ప్రాణాలు పోయాయా? మద్రాస్ సెంట్రల్‌లో నిర్మాణం

చేసిన థర్మల్ విద్యుత్ కేంద్రాలవల్ల ప్రాణాలు పోయాయా? దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 75% కేవలం థర్మల్ విద్యుత్‌ద్వారా వస్తుందన్నది నా అభిప్రాయం. ఈ దేశంలో ఆధునిక జీవనం అంతా విద్యుత్‌పైన ఆధారపడి ఉన్నది. విద్యుత్ లేకుండా అభివృద్ధి లేదు, జీవనం లేదు. అందుకోసమే విద్యుత్ ప్రాజెక్ట్‌లను తెలుగుదేశం కార్యకర్తలు లేక అమాయకులు ఎవరో అడ్డుకునే కార్యక్రమం వద్దని నేను అంటున్నాను. దానివల్ల ప్రాణాలు పోతే ప్రభుత్వం దానికి బాధ్యత వహిస్తుందంటున్నాను. నేనేమంటున్నానంటే థర్మల్ విద్యుత్ ఉత్పత్తిచేయటం నిషేధమైతే అన్ని రాష్ట్రాలు కూడా నిషేధిస్తాయి. అది నిషేధించేది కాదు. ఆ కాంటెస్ట్‌లో అన్న మాట అది. మీరు కావాలంటే మరల చదవండి. థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణంవలన ఏ పౌరునియొక్క ప్రాణంపోయినా ఈ ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని దాని అర్థం అని మీకు మనవిచేస్తున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: సర్, మంత్రిగారు రక్తకన్నీరులో నాగభూషణం నటించినట్లు నటిస్తున్నాడు.

MR. SPEAKER: It is not proper. Subject is important. Let us not deviate from the subject.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, ఒక మంత్రిగా ఉండి, ఒక జిల్లా మంత్రిగా ఉండి, రాష్ట్రంలో రెవెన్యూ శాఖామాత్యులుగా ఉండి ఆయన రెచ్చగొడితే, రెచ్చగొట్టిన దానినిబట్టి ఆయన పంపించిన పోలీసులు కాల్చి చంపితే సిగ్గుతో రాజీనామ చేయకుండా ఈ సభలో మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను. మీకేమాత్రం నైతిక విలువలు ఉన్నా నువ్వు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు నువ్వు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉన్నది. ఆ జిల్లావాడిగా నువ్వు చెప్పిన మాటలనుబట్టి పోలీసులకు కాల్చమని చెబితే కాల్చి చంపినందుకైనా నువ్వు రాజీనామా చేయవలసిన అవసరం ఉన్నది. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు అవసరమైతే బర్తరఫ్ చేయవలసిన అవసరం ఉంది. ఈ మంత్రి ఈ సభలో ఉండటానికి అర్హుడు కాదని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. నీకు ఈ హక్కు ఎవరిచ్చారు? పోలీసులను పంపి కాల్చి చంపమనే హక్కు నీకు ఎవరిచ్చారని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను. పేదప్రజలు వారు. వారికి నష్టం జరుగుతుందని, పంటలుపోతాయని, కాలుష్యం విపరీతమై రాబోయే కాలంలో బ్రతుకులు ఉండవేమోనని వారు బాధపడుతుంటే వారిని ఓదార్చాల్సిందిపోయి, వారిని కన్విన్స్ చేయాల్సిందిపోయి మీరు ★★* కాల్చిచంపుతారా? సిగ్గులేకుండా ఇంకా ఈ సభలో మాట్లాడతారు.

MR. SPEAKER: That will not go on record. ★★ It will not go on record.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: కాబట్టి మీరు వెంటనే రాజీనామా చేయాల్సిందిగా నేను తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

SRI VATTI VASANTH KUMAR: What kind of allegations he is making Sir?

MR. SPEAKER: Please sit down. I will give you an opportunity.

---

* Expunged as ordered by the Chair.

SRI DANAM NAGENDER (MINISTER FOR HEALTH): It is very objectionable Sir.

MR. SPEAKER: Please don't get excited.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, రైతులు, మత్స్యకారులు, పేదప్రజలను పోలీసువారు కాల్చిచంపటం, తరిమికొట్టటం ఏమిటి? ఈ ప్రభుత్వానికి ఆ హక్కు ఎవరు ఇచ్చారని అడుగుతున్నాను. ఖచ్చితంగా ధర్మానే దీనికి బాధ్యుడు.

SRI VATTI VASANTH KUMAR: Sir how are you allowing this?

MR. SPEAKER: Please sit down. Minister will answer after this.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: ధర్మాన ప్రసాదరావుగారు ఈ సంఘటనకు పూర్తి బాధ్యత వహించవలసిన అవసరం ఉన్నది. ఈయన రెచ్చగొట్టినందుకే ఇది జరిగింది. పోలీసువారిద్వారా కాల్చి చంపిన ఘనత ఈ ధర్మాన ప్రసాదరావుకే దక్కింది. వెంటనే ఆయన రాజీనామా చేయాలని తెలుగుదేశంపార్టీ తరపున ప్రతిపక్షంగా మేము డిమాండ్ చేస్తున్నాము. He has to resign. అట్లాగాకుండా ఇక్కడ మాట్లాడటం దురదృష్టకరం, సిగ్గుచేటని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

MR. SPEAKER: We will leave it here. Please conclude.

SRI VATTI VASANTH KUMAR: Sir, again I am on Point of Order.

MR. SPEAKER: Please resume your seat. I will give you an opportunity to talk. Please resume your seat.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: సర్, ఏమాత్రం నైతికి విలువలు ఉన్నా మంత్రిగారు రాజీనామా చేయాలి. ఎవరైతే చనిపోయారో వారందరికీ రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అంతేకాకుండా ఈ మొత్తం సంఘటనపై సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయాలని విజ్ఞప్తిచేస్తున్నాము. ముఖ్యంగా ఒకటి గమనించాలి. చనిపోయినవారి కుటుంబాలకుగాని, గాయపడినవారికిగాని రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాము. బాధ్యులైన అధికారులందరినీ వెంటనే సస్పెండ్ చేయాలి. వారిపైన యాక్షన్ తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. ధర్మాన ప్రసాదరావుగారు ఈ సభలో కల్లబొల్లి మాటలు చెప్పారు కదా, నువ్వు జిల్లాకు ఎందుకు వెళ్లలేదు? ఏమాత్రం నీకు బాధ్యత ఉన్నా నిన్న సంఘటన జరిగితే ఈరోజువరకు నువ్వు తప్పించుకుని తిరుగుతున్నావే, నువ్వెందుకు జిల్లాకు వెళ్లలేదని సభాముఖంగా అడుగుతున్నాను. నువ్వు ★★ * కాబట్టే, ...............

MR. SPEAKER: That will not go on record.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: నువ్వు జిల్లాకు వెళ్లు. జిల్లాకు వెళ్లి ఈ మాట మాట్లాడుగాని ఇక్కడ మాట్లాడటం మాత్రం సమంజసం కాదు. అక్కడ ప్రజల దృష్టిలో మాత్రం నువ్వు ★★బాధ్యత వహించవలసిన

* Expunged as ordered by the Chair.

అవసరం ఈ మంత్రిపైన ఉన్నది. వెంటనే రాజీనామా చేయాలని ఈ సందర్భంగా నేను డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా హోంమంత్రిగారు కూడా.............

శ్రీ వట్టి వసంత్ కుమార్: అధ్యక్షా,....................(అంతరాయం)

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా,....................(అంతరాయం)

MR. SPEAKER: Please resume your seats. I request you to resume your seats. I will give you an opportunity to talk. I will give you an opportunity to rebut.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, మంత్రులను పట్టుకుని ఇట్లా మాట్లాడితే ఎట్లా?

MR. SPEAKER: Please sit down. They are not in the records. I have removed them from the records.

ఉ.11.20

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః హోమ్ మినిస్టర్‌గారికి ధర్మాన ప్రసాదరావుగారు చెప్పి ఉండవచ్చు. ఆ విధంగా పోలీసులు వెళ్లి ఉండవచ్చు. ధర్మాన ప్రసాదరావుగారి నాయకత్వంలో కాల్పులు జరిగాయని అర్థమవుతుంది. హోమ్ మినిస్టర్‌గారికి మనవి చేసేదేమంటే ప్రజలను పట్టుకొని అల్లరి మూక అనడం భావ్యం కాదని తెలియచేస్తున్నాను. వారంంతా రైతులు, మత్స్యకారులు, ప్రజలు . వారి బ్రతుకులు ఆగమవుతాయని ఈ ప్రాజెక్టు అక్కరలేదని వారు అడుగుతున్నారు. అవసరమైతే కన్విన్స్ చేయాలి తప్ప వారి గుండెల మీద తుపాకులు పెట్టి కాల్చడం భావ్యం కాదు. దీనికి పూర్తి బాధ్యత ధర్మాన ప్రసాదరావుగారు వహించాలి. ఆయన వెంటనే రాజీనామా చేయాలి. ఏ మాత్రం★★ * ఉన్నా ఆయన రాజీనామా చేయాలి.

(అంతరాయం)

MR.SPEAKER:- Please sit down. I will give you an opportunity. The unparliamentary words ★★ will be removed from the record.

(శ్రీ వట్టి వసంతకుమార్, శ్రీ దానం నాగేందర్ మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని స్పీకర్‌గారిని అభ్యర్థించారు. )

SRI VATTI VASANTA KUM AR: I am on a point of order. Sir, let me make the position clear.

MR. SPEAKER:- Un-parliamentary words will not go on record. He has taken the name of the Minister. I will give him an opportunity. After every one completes, the Minister will speak. The Minister should cooperate with the Chair. I have removed all the un-parliamentary words from the record.

* Expunged as ordered by the Chair.

శ్రీ బండారు సత్యానందరావుః అధ్యక్షా, నిన్న సోంపేటలో జరిగిన విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించిన సంఘటన చాలా దురదృష్టకరం . నిన్న జీరో అవర్‌లో మొట్టమొదట ఈ సమస్యను మా సభ్యురాలు గీతగారు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అక్కడ పరిస్థితిని గమనిస్తే ఆ సంఘటన నూటికి నూరుపాళ్లు మానవహక్కుల ఉల్లంఘనగా, ప్రజాస్వామ్య ఉల్లంఘనగా, రాజ్యాంగ ఉల్లంఘనగా కనిపిస్తుంది. మనం ఎక్కడ ఉన్నాము? ప్రజాస్వామ్యంలో ఉన్నామా, పోలీసు రాజ్యంలో ఉన్నామా? వందలాది మంది పోలీసులను మోహరించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ప్రజలందరూ సుమారు 240 రోజులుగా ఆందోళన చేస్తున్నా, ఎంత మాత్రం పట్టించుకోకుండా, నిన్న జరిగిన దురదృష్టకర సంఘటనకు బాధ్యులయ్యారు.

మంత్రిగారు మాట్లాడుతూ ధర్మాన ప్రసాదరావుగారిని ఏ శక్తులు అడ్డుకోవు, ప్రజల ప్రాణాలకు బాధ్యత వహిస్తామని, ఆందోళనను అణచి వేస్తామనే రూపంలో స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా, వారి ఆందోళనను పట్టించుకోకుండా పోలీసులు అరాచకాన్ని సృష్టించారు. విద్యుత్ ప్రాజెక్టులకు మేము వ్యతిరేకం కాదు. ఒకే ప్రాంతంలో 30 వేల మెగావాట్స్ కెపాసిటీ నుండి 40 వేల మెగావాట్స్ కెపాసిటీ ఉన్న ప్రాజెక్టులు వస్తున్నాయి. దీని మీద ప్రజలకు అనేక అనుమానాలు, ఆందోళనలు, అపోహలు వచ్చాయి. కంపెనీల ప్రజాభిప్రాయ సేకరణ కూడా ఫార్సుగా మారింది. దానిని బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారు. మొక్కుబడిగా ఈ తంతు జరుగుతుంది. ప్రజలను మెప్పించి, ఒప్పించి ప్రాజెక్టు తేవాలి తప్ప ప్రయివేటు కంపెనీలకు కొమ్ముకాసే విధంగా, వారికి లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం ఎందుకు వ్యవహరించాలి? ప్రభుత్వం ఏదైనా ప్రాజెక్టు కట్టాలంటే ఆ ప్రాంతంలో పూర్తి సహాయం తీసుకోవాలి. ఎందుకలా చేయడం లేదు? ఒక మెగావాట్‌కు ఎంత కరెంట్ కావాలి? వేల ఎకరాల ప్రాజెక్టుకు ఎందుకు కేటాయిస్తున్నారు? బాధితులకు భరోసా ఇవ్వలేనప్పుడు వారికి న్యాయం చేయలేనప్పుడు ఈ ప్రాజెక్టులు ఎందుకు? ఇష్టం లేనప్పుడు బలవంతంగా ఆ ప్రాజెక్టులను ప్రజలపై రుద్దవలసిన అవసరం ఏముంది? సెజ్‌లు, కోస్టల్ కారిడార్‌లు మత్స్యకారులపాలిట మృత్యు కూపాలుగా తయారవుతున్నాయి. సెజ్‌లు, కోస్టల్ కారిడార్‌ల వల్ల రైతులు, మత్స్యకారులు వేలాది ఎకరాలు నష్టపోతున్నారు. దీని వల్ల ప్రయోజనం ఏమిటి? ఒక ప్రయివేటు కంపెనీ ప్రాజెక్టు పెట్టుకుంటే లాభాలు వారు పొందుతారు కాని ఆ ప్రాంత రైతాంగానికి ఒనగూరే ప్రయోజనం ఏమిటి? ఉపాధి అంటే అన్‌స్కిల్డ్ లేబర్‌కు 10, 20 మందికి మాత్రమే ఉపాధి ఇస్తున్నారు. అదే విధంగా కడపటి నివేదిక అందేటప్పటికి 145 మంది గాయపడ్డారని మంత్రిగారు అన్నారు. ఎన్నికలలో చెప్పినట్టుగా కడపటి నివేదిక ఏమిటి? అంటే ఇంకా పూర్తి స్థాయి నివేదిక వచ్చేసరికి ఎంతమంది గాయపడతారో.

మా సమాచారం ప్రకారం రాత్రి కూడా పోలీసులు గ్రామాలలోకి వెళ్లి ప్రజలను, నాయకులను భయభ్రాంతులను చేసి , కొంతమంది నాయకులను ఎక్కడ ఉంచారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రయివేటు కంపెనీలపై ప్రజలకు నమ్మకం లేదు. ప్రభుత్వ కంపెనీలు అయితే ఉపాధి, రాయితీలు ఇస్తుంది. ప్రభుత్వం అయితే న్యాయం చేస్తుందనే ఆలోచన ప్రజలకు ఉంది. ఇటువంటి ప్రాజెక్టు వల్ల ప్రజల నెత్తిన, పంట పొలాల పైన బూడిద రాలుతుంది. దీనివల్ల వాతావరణం పాడైపోతుంది. ఆరోగ్యం పాడవుతుంది. కాలుష్యం పెరిగిపోతుంది. ఈ ప్రాజెక్టు వల్ల ప్రయోజనం లేదని ఆ ప్రాంత ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. ఆ విషయం ప్రభుత్వం గ్రహించాలి. ప్రభుత్వం యొక్క బాధ్యతా రాహిత్యం వల్ల ఈ సంఘటన జరిగినట్టుగా తెలుస్తుంది. ఇది ముందస్తు వ్యూహంగా తెలుస్తుంది. ఆ కంపెనీకి వత్తాసు పలికినట్టుగా అర్థమవుతుంది. ప్రభుత్వం వెంటనే అక్కడున్న పోలీసులను వెనుకకు రప్పించాలని డిమాండ్ చేస్తున్నాను. అక్కడ శాంతి

నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలి. ఇసుకపాలెం గ్రామంలోని బైరెల్లి బాబురావు అనే సర్పంచ్‌ను దౌర్జన్యంగా ఇంటి నుండి తీసుకువెళ్లడం జరిగింది. న్యూ ముంబాయిలో ముఖేష్ అంబానీ ఒక ప్రాజెక్టు పెడితే ప్రజలు వ్యతిరేకిస్తే ఆయన వెనుకకు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రజలు ఒప్పుకోనప్పుడు ఆ ప్రాజెక్టును వెనుకకు తీసుకోమనండి. ప్రజలందరినీ ఒప్పించి, మెప్పించి ప్రాజెక్టు కట్టమనండి. మానవ హక్కుల ఉల్లంఘన జరిగే విధంగా, దౌర్జన్యంగా, బలవంతంగా ప్రాజెక్టు రుద్దడం భావ్యం కాదు. ఈ సంఘటనకు కారకులైన వారి మీద విచారణ జరపాలి, చర్యలు తీసుకోవాలి.

ఉ.11.30

ఈ పరిస్థితి రావడానికి కారణం అయిన వారిని ఇమ్మీడియేట్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అదే విధంగా బాధితులకు పది లక్షల రూపాయలకు తక్కువ కాకుండా ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలి. జరిగిన సంఘటన పై పూర్తి స్థాయిలో సిటింగ్ జడ్జితో విచారణ జరిపించి, ఈ సంఘటనకు బాధ్యులైన వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించడం కోసం సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, సోంపేటకు సంబంధించిన ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ సంఘటనలో గాయపడిన కుటుంబాలకు, పోలీసు వ్యవస్థకు సంబంధించి దెబ్బతిన్న వారందరికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. జరిగిన సంఘటనకు చింతిస్తూ విచారం వ్యక్తం చేస్తున్నాను. ఈనాడు ఈ సభలో ఉన్నటువంటి ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు మాట్లాడిన విధానం చూస్తే చాలా బాధాకరంగా, అత్యంత హాస్యాస్పదంగా ఉందని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. చాలా అసహ్యంగా ఉందని కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నటువంటి ఈ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలోని ప్రతి పేద వాడి గురించి, ప్రతి రైతు గురించి, ప్రతి కూలీ గురించి నిత్యం ఆలోచిస్తుంది. ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడం కోసం అవసరమైన అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. ఈ రాష్ట్రంలో కరెంట్ ఉత్పత్తి సరిగ్గా లేదని చెబుతూ, కరెంట్ లేకపోవడం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యల మీద మనం నిత్యం పోరాటం చేస్తున్నాము. కరెంట్ సమస్యలతో ప్రతి మానవుడి జీవితం ముడిపడి ఉందన్న విషయం తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి, కరెంటు సమస్యను లేకుండా ఉండడానికి చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఈ థర్మల్ పవర్ ప్రాజెక్టును ఆ ప్రాంతంలో తీసుకురావడం జరిగిందని రాష్ట్ర ప్రజానీకానికి, ఇక్కడున్న సభ్యులకు తెలుసని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ఒక పక్క కరెంట్ సమస్య లేకుండా చేయాలని అనుకుంటున్నాము. మరొక పక్క థర్మల్ విద్యుత్ పవర్ ప్రాజెక్ట్ పెట్టకుండానే కరెంట్ రావాలని కోరుకోవడం అత్యంత బాధాకరమని తెలియజేస్తున్నాను. బాధ్యత కలిగిన ప్రతి శాసనసభ్యుడు, ప్రతి పౌరుడు ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమర్థించాలి. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు ఈ రాష్ట్రం చీకట్లో ఉండాలని కోరుకుంటున్నారు. దానికి నేను బాధ పడుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఒకసారి ఆలోచించండి. ఈ రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి, దురదృష్టవశాత్తు అక్కడ జరిగిన కాల్పుల గురించి వాళ్లు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉంది. ప్రధాన ప్రతిపక్ష నాయకులు చేసిన ఘోర కలిని ఒకసారి మనం మననం చేసుకుంటే, వీళ్లకు పేద ప్రజల పై, సామాన్య రైతాంగం పై, ఈ రాష్ట్రాభివృద్ధి పై ఏ విధమైన ఆలోచన ఉందో అర్థం అవుతుంది. ఈ రాష్ట్రంలో 1983 వ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఈ దేశంలో ఎక్కడా జరగని విధంగా ఒక సంఘటన జరిగింది. రైతులు తాము పండించిన పంటకు మార్కెటింగ్ సదుపాయం లేదని, ధరను కల్పించమని బయటకు వచ్చి కోరితే, అతిభయంకరంగా, పాశవికంగా కాల్పులు జరిపించిన ఈ పార్టీకి చెందిన వాళ్లు రాష్ట్రప్రభుత్వం గురించి మాట్లాడడం అత్యంత ★★ * విషయంగా నేను భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ★★ It will not go on record. Please confine yourself to the subject.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, అంతే కాదు. ఈ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పేద ప్రజానీకానికి సేవ చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్, అయ్యా, మాకు జీతాలు సరిపోవడం లేదు, మాకు జీతాలు పెంచండి అని మాట్లాడడానికి వచ్చిన వాళ్లని అత్యంత పాశవికంగా, ప్రభుత్వాలు కాని, సివిల్ ఏవియేషన్ లో ఉన్నటువంటి ప్రతి మనిషి కూడా ★★ విధంగా గుర్రాలతో తొక్కించినటువంటి .............

మిస్టర్ స్పీకర్ : It is un-parliamentary. Please don't use that word.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: వీళ్లు ఆ విధంగా మాట్లాడడం బాధాకరం. కరెంట్ గురించి సంబంధం ఉన్న సమస్య కాబట్టి సభ దృష్టికి తీసుకురావాలి. ఆరోజు వీళ్లు అధికారంలో ఉన్నప్పుడు, కరెంట్ ఛార్జీలు ఇబ్బడిముబ్బడిగా పెంచుతున్నారు, ఈ భారాన్ని ప్రజలు మొయ్యలేకపోతున్నారు, దీని మీద చర్యలు తీసుకోండి, ఆలోచించండి, ప్రజల మీద భారం వెయ్యకండి అని కాంగ్రెస్ నాయకులు వారి దృష్టికి తీసుకొస్తే, అత్యంత పాశవికంగా, బషీర్‌బాగ్ చౌరస్తాలో ఈ రాష్ట్రం, ఈ దేశం సిగ్గుపడే విధంగా కాల్పులు జరిపించారు. దురదృష్ట పరిస్థితులలో ఆ సమస్యలను అధిగమించడం కోసం ఈ ప్రభుత్వం థర్మల్ పవర్ ప్రాజెక్టు కు ఏర్పాట్లు చేస్తుంటే, వీళ్లు రెచ్చగొడుతున్నారు. పేద వాళ్ల ప్రాణాలను పణంగా పెట్టే విధంగా, వాళ్లను రెచ్చగొట్టి వాళ్ల ప్రాణాలు కోల్పోవడానికి కారణం ఎవరంటే అది వీళ్లే అని చెప్పడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. రాజకీయాల కోసం చేస్తున్నారు. ఈ సమస్య పై ప్రభుత్వం దృష్టికి వచ్చిన మరుక్షణమే, ఇక్కడున్న మంత్రి గారు, నిన్న అత్యవసర పరిస్థితులలో ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి గారు కాని నిమిష నిమిషానికి ఇక్కడి పరిస్థితులపై సమీక్షించారు. ఎక్కడికక్కడ సమస్యలను సామరస్యంగా పరిష్కరించడం కోసం చర్యలు తీసుకున్నారు. ఈ రాష్ట్రంలోఉన్న కరెంట్ సమస్యలను పరిష్కరించడానికి, అదే విధంగా అక్కడున్నటువంటి పేద వాళ్లకు న్యాయం చేయడం కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. వాళ్లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పేద వాడి పై, రైతులపై, బడుగు,బలహీన వర్గాల వారి పై వాళ్లకు నిజంగా ప్రేమ ఉంటే సాధ్యమైనంతవరకూ ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించడానికి కృషి చేయాలని అంటున్నాను. రాజకీయం చేయడం కోసం, ఈ రాష్ట్రాన్ని చీకట్లో ఉంచడం కోసం, రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి★★ *

---

* Expunged as ordered by the Chair.
* Expunged as ordered by the Chair.

MR. SPEAKER: It will not go on record.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : ఆ పార్టీ ఊసరవల్లి లాగ రంగులు మార్చే విధానాన్ని ఈ రాష్ట్ర ప్రజానీకం చూస్తూనే ఉన్నారు. ఎవరు, పేద వాళ్ల, నిర్భాగ్యుల, రైతుల కోసం ఆలోచించారో అర్థం అవుతుంది. ఎవరు ఈ రాష్ట్రాభివృద్ధికి ఆలోచించారో అర్థం అవుతుంది. సమస్య గురించి మాట్లాడకుండా, ఇక్కడున్న మంత్రి మీద సత్యదూరమైన ఆరోపణలు చేసి రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. వాళ్లకు బాధ్యత ఉంది. ప్రతిపక్షంలో ఉన్నారు. వాళ్లు ప్రజా సమస్యలపై, రాష్ట్ర సమస్యలను తీర్చడం కోసం ప్రయత్నం చేయాలి. ఆ విధంగా ఆలోచన చేయకుండా ఏమాత్రం★★

మిస్టర్ స్పీకర్ : ★★ It is un parliamentary. It will not go on record.

శ్రీ మల్లుభట్టి విక్రమార్క : అధ్యక్షా, ఈ ఘటనలో మరణించిన కుటుంబాలకు, బాధితులకు, గాయపడిన వారికి ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి సమస్యల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, వారి సమస్యలను అధిగమించడం కోసం ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

ఉ.11.40

శ్రీ కె.సాంబశివరావు(కొత్తగూడెం): అధ్యక్షా, పెద్దలు ధర్మాన ప్రసాదరావుగారి, అలాగే మా మిత్రులు భట్టిగారి ఉపన్యాసాలు వింటుంటే, ఆనాడు నాగభూషణంగారు, కోట శ్రీనివాసరావుగారు నటించిన సినిమాలను కళ్లకు కట్టినట్లుగా చూపెడుతున్నారు. తేనె పూసిన పలుకులు పలకడమే గాక, పరుచూరి గోపాలకృష్ణగారి డైలాగులను చెబుతున్నారు. ఇక్కడ అర్థం చేసుకోవాల్సింది ఏమంటే అక్కడేమో చంపుతారు, ఇక్కడ సానుభూతిని ప్రకటిస్తారు.

(తెలుగుదేశం సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

అక్కడ లాఠీలను, తుపాకులను ఉపయోగిస్తారు. ఇక్కడేమో సానుభూతి పలుకులు పలుకుతారండీ? ఇది సినిమా తప్పితే, రాజకీయాలు కాదు. నిజంగా రాజకీయ నాయకులు అంటే రాష్ట్ర ప్రజలకు అసహ్యం కలిగే పరిస్థితి వస్తున్నది.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

మీరు అరిస్తే కుదరదు. మీరు ఒప్పుకుంటే బాగుంటుంది. మీకు మీ తప్పులు వినే ధ్యాస లేదు. (అధికార పక్ష సభ్యులను చూపిస్తూ) కొంత మంది రెచ్చగొట్టారని వారు చెబుతున్నారు. అక్కడ పోరాటం చేస్తున్నది ఇక్కడ నుంచి వెళ్లిన శాసనసభ్యులు కాదు. శాసనసభ్యులందరూ ఇక్కడే ఉన్నారు. ఏ రాజకీయ నాయకుడూ అక్కడ లేరు. రాజకీయ పార్టీల నాయకులు నిన్న వెళ్లారు కానీ ఆ పోరాటం చేసింది ప్రజలే. తాము నమ్ముకొని ఉన్న వ్యవసాయ భూములను, కుటుంబాలను వారి కళ్ల ముందే తీసుకుంటుంటే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. ఆ ఆగ్రహమే జ్వాలగా మారింది. ప్రజలే స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచే ఉత్పన్నమైన ఉద్యమం అది. దానికి ఎవరూ నాయకత్వం వహించలేదు. ఎవరూ రెచ్చగొట్టింది లేదు. మంత్రిగారు మాట్లాడుతూ ఎవరో రెచ్చగొట్టారని చెప్పారు. రెచ్చగొట్టినా ఎవరూ ప్రాణాలు తీసుకోరు. వాస్తవంగా చెప్పాలంటే పది మంది ఏమి చేస్తారని మంత్రిగారే స్వయంగా రెచ్చగొట్టారు. ఇవాళ ఆ పది మందే వేల మంది అయ్యారు.

ఆవిధంగా వేల మంది ఉద్యమం చేస్తుంటే సమన్వయం చేయడం చేతగాని ప్రభుత్వం వారిపైన కాల్పులు జరిపి చంపడమే కాకుండా, ★★ * ఈ సభలో సమర్థించుకోవడం ..........

MR.SPEAKER: It will not go on record. Please don't use that words.

శ్రీ కె.సాంబశివరావు: ★★ అంటే అన్‌పార్లమెంటరీ పదం. ఓకె సార్, రైట్ సార్, థాంక్యూ సార్. ఇది కచ్చితంగా ప్రీప్లాన్డ్‌తో ప్రభుత్వమే చేసిన సర్కారీ హత్యలని స్పష్టంగా మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మీరు నిన్న గాక మొన్న రెండు వేల మంది పోలీసులతో అక్కడ కవాతు చేయవలసిన అవసరం ఏమి వచ్చిందని మంత్రిగారిని నేను ప్రశ్నిస్తున్నాను. పెట్టుబడిదారులకు ఊడిగం చేయడానికి, ప్రైవేట్ వ్యక్తులకు ఊడిగం చేయడానికి ప్రజలను పరాయి దేశస్థులుగా భావించి వారిపైన యుద్ధం చేయాలనుకోవడం, కవాతు చేయాల్సిన అవసరం ఏమి వచ్చింది. వారు మాట్లాడుతూ మంచి పనులకోసమని, ప్రాజెక్టుల కోసమని చెబుతున్నారు. పేదవాడి కడుపులోకి వెళ్లాల్సిన తిండిని లాగి పెద్దవాడి కడుపుకు పెడతారా? ప్రాజెక్టులంటే అదా? నిరుపేదలు, మత్స్యకారులు సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూములను లాక్కొని ఒక్కడి కడుపు నింపడానికి చేసే పని పేదల కోసం చేసే పని అవుతుందా, లేక పెద్దలకోసం చేసే పని అవుతుందా అని ఆలోచించాలి. ప్రాజెక్టులు కట్టడం గురించి రాజశేఖరరెడ్డిగారు బతికి ఉన్నప్పుడు కూడా చెప్పారు. వ్యవసాయ భూములకు ఎటువంటి ఇబ్బంది కలిగించం, వ్యవసాయ భూములను ప్రాజెక్టులకు ఇవ్వమని చెప్పారు. కానీ రాజశేఖరరెడ్డిగారు చనిపోయిన వెంటనే ఆ మాట ఏమైపోయింది? కేంద్ర మంత్రి శ్రీ జైరాం రమేశ్‌గారు వారం రోజుల క్రితం రాష్ట్రానికి వచ్చి ఆ భూములకు ఎటువంటి ఇబ్బంది కలిగించమని కూడా చెప్పారు. వారు కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములు కాదా? అక్కడ పైపైన తేనె పూసినలు పలుకులు, చిలుక పలుకులు పలుకుతారు. ఇక్కడికి వచ్చేసరికి నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ వారితో ఉన్న బంధం ఏమిటో మాకు తెలియదు. ఆ బంధం కోసం పేదలను ఎంత మందిని చంపుతారని అడుగుతున్నాను. ఇవాళ ఇద్దరిని చంపారు. ఇంకా ఎంత మందిని చంపి వారి రక్తంతో ఈ రాష్ట్రాన్ని మలినం చేస్తారు? పెద్దలు, ముఖ్యమంత్రి రోశయ్యగారిని నేనొకటి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు సాత్వికులు, మీరు ఈ మురికిని, మలినాన్ని అంటించుకోకండి. ఇటువంటి తప్పు ఎవరుచేసినా సరే, దీనికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోండి. రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుగారిపైన నాకు వ్యక్తిగతంగా కోపం ఏమీ లేదు. నేను విధానపరంగా మాట్లాడుతున్నాను. రెవిన్యూ మంత్రిగా పేదల భూములను కాపాడవలసినవారు. వారి ప్రాణాలు పోవడానికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ కారణమైన ధర్మాన ప్రసాదరావుగారిని మంత్రివర్గం నుంచి తీసివేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగారిపై ఉంది. లేకపోతే వారే నైతిక బాధ్యత వహించి మంత్రివర్గం నుంచి వైదొలగాలి. లేదా ఆయన్ను మంత్రివర్గం నుంచి, సమష్టి బాధ్యతల నుంచి తొలగించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగారిపై ఉందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇవాళ పేదవారికి ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయం ఈ రాష్ట్రంలో జరుగుతున్నది. పేదవాడు ఒక సెంటు భూమి కావాలంటే వారిని తుపాకులతో కాల్చి చంపుతున్నారు. అదేమంటే చంద్రబాబు నాయుడుగారి గురించి గుర్తు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు కాలం గురించి మీకు ఎందుకు? ఆయన పని అయిపోయింది. ఆయన అక్కడ కూర్చున్నారు, మీరు ఇక్కడ కూర్చున్నారు. వారు చేసిన పనులన్నీ మీరూ చేస్తారా? ముదిగొండ పరిస్థితి ఏమిటి? అంతకు ముందు అడిగితే అదే చెప్పారు. పేదలు నివాసం ఉండడానికి అరవై గజాలు అడిగితే ఆరుగురిని పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపారు. నిన్న గాక మొన్న బయ్యారం పేరుతో లక్షా నలభై వేల ఎకరాలను ఒక వ్యక్తికి దానం చేస్తారు. సెజ్‌ల పేరుతో వేల ఎకరాలు దానం చేస్తారా?

* Expunged as ordered by the Chair.

MR.SPEAKER: Please confine to your subject.

శ్రీ కె.సాంబశివరావుః పరిశ్రమల పేరుతో దానం చేస్తారు. కానీ పేదలకు మాత్రం భూములను ఇవ్వరు. ఈ సంఘటనకు బాధ్యులు ఎవరో వారు కలెక్టర్ కావచ్చు, జిల్లా ఎస్పీ కావచ్చు. కాల్పుల్లో మృతి చెందినవారు శత్రుదేశ పౌరులు కాదు. ఈ దేశ పౌరులే, శ్రీకాకుళం జిల్లా వాసులే. వారిని కాపాడవలసిన వారే, వారికి వ్యతిరేకంగా పెద్దలను కాపాడే పనిలో భాగంగా పేదల ప్రాణాలు పోవడానికి కారకులైన జిల్లా కలెక్టర్, ఎస్పీని సస్పెండ్ చేయాలి. అలాగే అందుకు బాధ్యత వహించి రెవిన్యూ మంత్రిగారు వైదొలగాలి. చనిపోయినవారు యాదృచ్ఛికంగా, యాక్సిడెంట్‌లో, గొడవల్లో చనిపోలేదు. వారిని పోలీసులు కాల్చి చంపారు. చనిపోయినవారికి ఒక్కొక్కరికి ఇరవై లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఈ ప్రభుత్వం ప్రకటించాలి. ఎక్స్‌గ్రేషియా ఇవ్వడమే గాకుండా జ్యుడిషియల్ ఎంక్వైరీకి ఆదేశించాల్సిన అవసరముందని కోరుతున్నాను. చివరగా ఒక మాట మనవి చేయదలచుకున్నాను. అక్కడ జరిగింది తప్పే. ఇదే విధంగా పశ్చిమ బెంగాల్‌లో జరిగినా, కేరళలో జరిగినా తప్పే. సాంబశివరావు చేసినా తప్పే, మీరు చేసినా తప్పే. ఒక చోట తప్పు ఇంకొక చోట ఒప్పు కాదు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ కె.సాంబశివరావుః అధ్యక్షా, ఒక మాట చెప్పదలచుకున్నాను. ఈ విధంగా ప్రభుత్వం మేం అధికారంలో ఉన్నాం కాబట్టి, మాకు పోలీసులు ఉన్నారని, మా చేతుల్లో తుపాకులున్నాయని, మమ్మల్ని ఎవరూ ఆపలేరనుకుంటూ ఉంటే, అక్కడే శ్రీకాకుళం పోరాటం మొదలైంది. ఇంకొకవైపు నక్సల్బరీ ఉద్యమం మొదలైంది. ఇంకొకవైపు లాల్‌గఢ్ మొదలైంది. సీపీఐ(యం) పార్టీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లో నందిగ్రాం పోరాటం మొదలైంది. సోంపేటతో మరొక ఉద్యమం మొదలు కాబోతున్నది. దయచేసి ఇప్పటికైనా సరే జాగ్రత్తగా ఆలోచించండి. పేదలకు అన్యాయం చేసే ఎటువంటి పనులకు పాల్పడకండి. పేదల కడుపుకొట్టి పెద్దల కడుపు నింపే పనులకు పాల్పడకండి. ప్రజలను రెచ్చగొట్టకండి, ప్రజలు తిరుగుబాటు చేస్తారు. ప్రజలు పిల్లులలాగా ఉన్నారు. పిల్లిని అయినా గదిలో బంధించి కొడితే పిల్లి పులి అవుతుంది.

(ప్రభుత్వ చీఫ్ విప్‌నుంచి అంతరాయం)

ఏమి మాట్లాడాలో, ఎవరి తరపున నిలబడాలో మాకు తెలుసు. దయచేసి వినండి. ఇప్పటికైనా సరే న్యాయంకోసం నిలబడండి. ఈ తప్పుకు బాధ్యులైనవారిని గుర్తించి వారిని సస్పెండ్ చేయాలని, రెవిన్యూ శాఖ మంత్రిగారు రాజీనామా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః రెవిన్యూ మినిస్టర్ గారూ, మీరు ఇపుడు మాట్లాడతారా, తరువాత మాట్లాడతారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, మిగతా సభ్యులు మాట్లాడిన తర్వాత నేను మాట్లాడతాను.

(మంత్రిగారికి మాట్లాడే నైతిక హక్కు లేదని తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు)
(అంతరాయం)

నిన్న జరిగిన సంఘటనకు సంబంధం లేని విషయాలు అనేకం ప్రస్తావనకు వచ్చాయి. గౌరవసభ్యులు సాంబశివరావుగారు మాట్లాడుతూ నేను యాక్ట్ చేస్తున్నానని అన్నారు. అసలు సంఘటనలో ఆయన

గమనించవలసిన విషయం ఒకటి ఉంది. ఈ ప్రాజెక్టుకోసం ప్రభుత్వం భూసేకరణ చేసినట్లుగా, వ్యవసాయ భూములు సేకరించినట్లుగా చెబుతున్నారు. ఈ ప్రాజెక్టులో ప్రభుత్వం వ్యవసాయదారుల భూమిని సేకరించలేదు. సేకరించడానికి అధికారులను ఆదేశించలేదు. కావున ఒక్క ఎకరం భూమిని కూడా ప్రభుత్వం అక్వైర్ చేయలేదని సాంబశివరావుగారు జ్ఞాపకం చేసుకోవాలి. దానివలన అక్కడ ఉపాధి పోయిందని అన్నారు. అక్కడ ఉపాధి అంశం లేదు.

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

ఉపాధి అక్కడ నడవలేదనే విషయం సభకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 11-50AM)

మ.**12.00**

**( విరామానంతరం సభ మధ్యాహ్నం 12.06 గంటలకు సమావేశమయ్యింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

## వివరణ (కొనసాగింపు)

## 14-7-2010తేదీన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బీలా వద్ద పోలీసు కాల్పుల సంఘటనపై హోంశాఖమంత్రి వివరణ

మిస్టర్ స్పీకర్ః ఐ రిక్వెస్ట్ దట్ ఉయ్ హేవ్ టు ఫినిష్ లాటాఫ్ సబ్జెక్ట్స్........

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, ..........

(తెలుగుదేశం పక్ష సభ్యులచే అంతరాయం )

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(మైకు లేకుండా) ః హంతకులకు మాట్లాడడానికి ఎలా అవకాశమిస్తారు సార్?

మిస్టర్ స్పీకర్ః ఉరి శిక్ష వేసిన వాళ్లకు కూడా ఆఖరి కోరిక అడుగుతారు. మీ ఇష్టమొచ్చినట్లు పేర్లు చెప్పేసి, అలిగేషన్స్ చేసి మాట్లాడకూడదంటే ఇటీజ్ నాట్ కరెక్ట్ ఇటీజ్ నాట్ పార్లమెంటరీ ప్రాక్టీస్...... మనకు వినే ఓపిక ఉండాలి. మీ పాయింటాఫ్‌వ్యూ మీరు చెప్పారు. ఆయన పేరు అనేకమార్లు తీసుకున్నారు. సమాధానం చెప్పేదానికి ఆయనకు పూర్తి హక్కు ఉంది. మోరోవర్ హీ ఈజ్ లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ ఆల్సో......

(తెలుగుదేశం పక్ష సభ్యులచే అంతరాయం )

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, నర్సింహులు గారికి, ఇతర తెలుగుదేశం సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే మీరు నిజంగానే కొన్ని అంశాలు లేవనెత్తారు. మీకు తెలుసుకోవాలన్న ఆసక్తి కూడా మీలో ఉన్నట్లు నాకు తెలిసింది. నా అభిప్రాయాలు వినండి. ఏమి జరిగిందో తెలుసుకోండి. దీనికి సంబంధించి రెండు అంశాల గురించి చెప్పాలని నేను అనుకుంటున్నాను. నిన్న అక్కడ జరిగిన సంఘటన దురదృష్టకరం.......

(ఈ దశలో పలువురు తెలుగుదేశం పక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ గో బ్యాక్........ డోన్ట్ మేకిట్ ఎ హేబిట్...... అదర్‌వైజ్ ఐ హేవ్‌టునేమ్ యు......

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, అది ఒక దురదృష్టకర సంఘటన అని మేము అంగీకరించాము. మన రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాలలో శ్రీకాకుళం జిల్లా ఒకటని మీకు నేను మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో మీరు చూడండి.........

(పోడియం వద్ద కూర్చున్న తెలుగుదేశం పక్ష సభ్యులు " మంత్రి ధర్మానకు మాట్లాడే హక్కు లేదు...." అని నినాదాలు చేశారు )

మిస్టర్ స్పీకర్ః హౌస్ ఈజ్ అడ్జర్న్డ్ ఫర్ ఫిఫ్టీన్ మినిట్స్.

(మధ్యాహ్నం 12.08 కి 15 నిమిషాల కోసం సభ వాయిదా పడింది.)

మ.12.30

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉ.12.39 నిమిషాలకు పునః ప్రారంభమయ్యింది.)
(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

## వివరణ(కొనసాగింపు)
## 14-7-2010తేదీన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బీలా వద్ద పోలీసు కాల్పుల సంఘటనపై హోంశాఖమంత్రి వివరణ

మిస్టర్ స్పీకర్ : ఎస్.. మినిస్టర్ గారూ...

(ఈ సందర్భంలో "సార్... సార్.." అంటూ తమ తమ స్థానాల వద్ద నిలబడి సీపీఎం పార్టీ మరియు ప్రధాన ప్రతిపక్షానికి చెందిన కొందరు గౌరవ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్... ఒక్క నిమిషం ....

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా.. అధ్యక్షా.... తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవనీయులు నర్సింహులు గారు నా పేరు ప్రస్తావన చేశారు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్... ఒక్క నిమిషం ....

MR. SPEAKER: Let the Minister first finish his speech. I will give you opportunity.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః పేరు ప్రస్తావనే కాదు. ఆ పోలీసు కాల్పులకు ఆదేశించానని కూడా చెప్పారు...

(ఈ దశలో అప్పటికే తమ, తమ స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగిస్తున్న కొందరు ప్రధాన ప్రతిపక్ష సభ్యులు మరియు సీపీఎం పార్టీ సభ్యుడు శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు వెల్‌లోకి రావడం ప్రారంభించారు)

MR.SPEAKER: Please go back and sit down. It is not proper.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఆ జిల్లాకు సంబంధించినటువంటి వ్యక్తినీ, లెజిస్లేటివ్ ఎఫైర్స్‌ను ఈ శాసన సభలో నిర్వహిస్తున్నటువంటి వ్యక్తిని నేను మాట్లాడతానంటే కూడా, నా వివరణ ఇస్తానంటే కూడా అవకాశం కలిగించకుండా మోహరించి ఈ సభా కార్యక్రమాలను అడ్డుకోవడం వెనక అర్థమైపోతుంది అధ్యక్షా...

(ఈ సందర్భంలో అప్పటికే వెల్‌లోకి వచ్చిన సీపీఎం సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు గౌరవ సభాపతి గారితో వాగ్వివాదానికి దిగారు)

MR.SPEAKER: It is not proper. Please resume your seats. I don't expect this from you - Mr. Ranga Reddy Garu. Please go back and resume your seats.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః నేను మాట్లాడే మాటల్ని అడ్డుకుని, వాస్తవాలను వెలుగులోకి తేవడమనేది వాళ్లకు ఇష్టం లేదనే విషయం స్పష్టంగా దీంట్లో అర్థమైపోతుంది. అధ్యక్షా... హోంమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ చేశారు.

(అంతరాయం కొనసాగింపు)

మ.12.40

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డి గారు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ : అవకాశమివ్వాలా, లేదా అనేది మీ ఇష్టం కాదండీ. నా ఇష్టం. Please sit down. You have asked for an opportunity, I will give you an opportunity. Leave it there. Leave it to my discretion.

డా.కె.రోశయ్య (ముఖ్యమంత్రి)ః అధ్యక్షా,అత్యంత బాధాకరమైనటువంటి జరగకూడనటువంటి ఒక సంఘటన జరిగింది. దాని పైన మామూలు స్టేట్‌మెంట్ కాకుండా తమరు కొంత క్లారిఫికేషన్ ఇప్పించే దానికోసం ప్రయత్నం చేస్తున్నారు. అది అవసరం కూడా. సందర్భవశాత్తూ మంత్రిగారి ప్రస్తావన రావడం కూడా జరిగింది. ప్రస్తావన వచ్చింది కాబట్టి, ఆయన రియాక్ట్ కావడం కాదు. ఆ ప్రాంతంలో జరిగిన సంఘటన గురించి వారు చెప్పేది మనం వినడం గౌరవ ప్రదంగా ఉంటుంది. మీరు మాట్లాడటానికే వీల్లేదు..

(ఈ సందర్భంలో " ముందు ప్రతిపక్షాలు మాట్లాడాలి సార్ " అని గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అన్నారు.)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ముఖ్యమంత్రిగా మీరు వారిని బర్తరఫ్ చేసి మీరు మాట్లాడండి.

డా.కె.రోశయ్య : నర్సింహులు గారూ.. ప్రారంభంలోనే మీరు మాట్లాడుతున్నప్పుడు నేను ఇక్కడ కూర్చొని ప్రశాంతంగా విన్నాను. మీరేం మాట్లాడలేదు. అసలు విషయం వదిలిపెట్టి మిగతా విషయాలు మాట్లాడారు. మీ మాటలు సభలో ఉన్న సభ్యులందరూ విన్నారు. అవి రికార్డ్ అయి ఉన్నాయి. నేనేమి మాట్లాడలేదంటే ఎట్లా? మాట్లాడినంత వరకు మాట్లాడారు. That is different. నా మనవి ఒక్కటే, మంత్రిగారికి కూడా అవకాశం ఇవ్వాలి. వారు కూడా సమాధానం చెప్పుకోవాలి. వారిని ఇక్కడ కూర్చోబెట్టి వారి మీద డైరెక్ట్‌గా accusation చేసినప్పుడు, he must have a chance. సభ కూడా వినేదానికి తయారుగా ఉండాలి. తమరు ఎంత సేపు అనుమతిస్తే, అంతసేపు సభను నడపండి మాకు అభ్యంతరం లేదు. కాని, మంత్రిగారు మాట్లాడటానికే వీల్లేదు, మేమే మాట్లాడాలి అనడం న్యాయం కాదు. వారి మీద.. సార్ తమరు చూస్తున్నారు. ఎక్కడైనా ఒక మనిషి ఒక మెంబర్‌ని గురించి ప్రస్తావన వస్తే, ఆ మెంబర్‌కు తమరు అవకాశం ఇస్తున్నారు. ఇది వాంఛనీయం కూడా..

శ్రీ పయ్యావుల కేశవ్ : ప్రతిపక్షాలు మాట్లాడటం అయిపోయిన తరువాత మాట్లాడమనండి.

డా.కె.రోశయ్య : అయిపోవడమంటే ఎంత వరకు ...

శ్రీ పయ్యావుల కేశవ్ : మధ్యలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడాలి సార్.

డా.కె.రోశయ్య : మాట్లాడవలసిన వారందరూ మాట్లాడేదాక అక్కర్లేదు. ఎవరు మాట్లాడారో ఆ మాటల్లో.. వారి ప్రస్తావన వచ్చినప్పుడు, he must be given a chance. దయచేసి సభా మర్యాదల్ని మనం కాపాడుకుందాం. స్పీకర్ గారూ... ఇది వరకు ఎలా వుందో తమరు చూచి, సాంప్రదాయం ప్రకారంగా ఎలా ఉంటే అలా చేయవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Yes Minister garu….

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వారి, వారి స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ పయ్యావుల కేశవ్ : ఇది అన్యాయం సార్.

MR.SPEAKER: Please sit down. I will give you an opportunity.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, హోం మినిస్టర్ గారు చేసినటువంటి స్టేట్‌మెంట్ మీద ..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వారి, వారి స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

గౌరవ సభ్యులు అడిగిన క్లారిఫికేషన్ జోలికి నేను పోను. అయితే, నా పైన వ్యక్తిగతంగానూ కొన్ని, బాధ్యతారహితంగా కొన్ని ఆరోపణలు చేసినటువంటి సందర్భంలో, నేను ఈ సభలో లెజిస్లేటివ్ ఎఫైయిర్స్‌ని కూడా చూస్తున్నాను. ఆ జిల్లాకు చెందినటువంటి మంత్రిని. నేరుగా నాపైన కొన్ని ఆరోపణలను చేసి నన్ను మాట్లాడవద్దనంటే వారి పిరికితనం అర్థమైపోతుంది కదా!

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి స్థానాలను విడచి వెల్‌లోకి వచ్చి నిలబడి " హంతకుడు ధర్మాన – రాజీనామా చేయాలి " అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: I don't think this is proper. Please name the people who are in the well. (Addressing the Minister for Legislative Affair). You cannot go on like this. Please go and sit down. I will have to take extreme step. It is left to you. Ranga Reddy garu, please resume your seat. I am naming the people in the well. Please prepare the list. (Directing the Legislature Secretary)

శ్రీ ధర్మాన ప్రసాద రావు: ఇది మంచి సాంప్రదాయం కాదు. ఒక అంశం మీద ప్రభుత్వ వెర్షన్ వినిపించడానికి కూడా అవకాశం లేకపోతే ఎట్లా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : హౌసు ఏ విధంగా నడపాలో మీరు మాకు చెప్పాల్సిన అవసరం లేదండీ. I know and I am going according to the Rules. Please prepare the list. (Directing the Legislature Secretary)

శ్రీ ధర్మాన ప్రసాద రావు: సభ నిర్వహించుకోవడం అనేది చాలా అవసరం గనుక, ఇది కేవలం సభ్యులకే కాదు, రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన అంశంగా దీనిని భావించాలి. వారికి ఈ శాసనసభలో జరిగినటువంటి చర్చ ద్వారా అన్ని వివరాలను తెలియజేయాల్సిన అవసరం ఉంది గనుక, తప్పనిసరి పరిస్థితుల్లో మరి వారిని..

MR.SPEAKER: I request you to resume your seats.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : గౌరవప్రదంగా బయటకు పంపించి సభా కార్యక్రమాలను మీరు నిర్వహించండి.

(అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: This is not proper. This is not parliamentary practice. Once you have taken the name of a Minister or anyone మనం అవకాశం ఇస్తున్నాము. ఆ జిల్లా మంత్రిగా వారికి చెప్పుకునే హక్కూ, బాధ్యత పూర్తిగా ఉంది. Prepare the list (Directing the Legislature Secretary).

…

(అంతరాయం కొనసాగింది)

## ప్రభుత్వ తీర్మానము

### సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గించే సభ్యుల సస్పెన్షన్ గురించి

MR.SPEAKER: Please move the Resolution….

(అంతరాయం కొనసాగింది)

SRI GADE VENKAT REDDY (MINISTER FOR ENDOWMENTS): Speaker Sir……..

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వెల్‌లో నిలబడి " గోవిందా .... గోవిందా... అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఇప్పుడూ, ఎప్పుడూ కూడా సభా సాంప్రదాయాలను కాపాడుకోకుండా ఉండి, వారు చెప్పిందే వేదంగా భావించి, ఈ సభను నడుపుకోవాలనే ఆలోచన విధానం, సమయాన్ని హైజాక్ చేయడమనేది చాలా దురదృష్టకరమైన విషయం. అందువలన we are compelled to take this extreme step ......................…

(అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: Again I appeal. Please go and resume your seats.

SRI GADE VENKAT REDDY: Sir I beg to move :

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of House for today."

1. Sri Vooke Abbaiah
2. Sri P. Abdul Ghani
3. Sri N.Amaranatha Reddy
4. Sri N. Ananda Babu
5. Smt. D. Anasuya
6. Smt A. Annapurna
7. Sri P. Ashok Gajapathi Raju
8. Sri Ambati Brahmanaiah
9. Sri Ravula Chandrasekar Reddy
10. Sri M. Chandra Shekar
11. Sri Errabelli Dayakar Rao
12. Sri K. Dayakar Reddy
13. Sri B. Durga Prasad Rao
14. Sri Bojjala Gopala Krishna Reddy

15. Sri G. Govardhan
16. Sri  Hanumanth Shinde
17. Smt H.Hemalatha
18. Sri Payyavula Keshav
19. Sri M. Kishan Reddy
20. Smt K. Lalitha Kumari
21. Sri M. Linga Reddy
22. Sri K. Meenakshi Naidu
23. Sri Gali Muddukrishnama Naidu
24. Sri Thummala Nageswara Rao
25. Sri K. Narayana Reddy
26. Sri D. Narendra Kumar
27. Sri M.Narsimhulu
28. Sri Ch. Prabhakar
29. Sri B.K. Partha Sarathi
30. Sri P.Pulla Rao
31. Sri Palle Raghunatha Reddy
32. Sri S. Rajagopal
33. Sri V. Ramakrishna Babu
34. Sri K. Ramakrishna
35. Sri Ch. Ramakotaiah
36. Sri T.V. Rama Rao
37. Sri G. Ramanaidu
38. Sri P.Ramulu
39. Sri A. Revanth Reddy
40. Smt. Satyavathi Rathod
41. Smt.Seetha Dayakar Reddy
42. Sri S.Soma
43. Sri Y. Srinivasa Rao
44. Sri Pocharam Srinivas Reddy
45. Sri P. Srisatyanarayana Murthy
46. Smt. Suman Rathod
47. Smt. Paritala Sunithamma
48. Sri A. Uma Madhava Reddy
49. Sri Devineni Uma Maheswara Rao
50. Smt T. Vanita
51. Sri D. Venkata Bala Vardhan Rao
52. Sri K. Venkata Prasad
53. Sri A. Venkata Praveen Kumar Reddy
54. Sri G. Venkata Seeta Ramanjaneyulu
55. Sri S. Venkata Veeraiah
56. Sri M. Venkateshwara Rao
57. Sri Y. Yella Reddy

MR.SPEAKER:  Motion moved.  The question is:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of House for today."

1.Sri Vooke Abbaiah
2.Sri P. Abdul Ghani
3.Sri N.Amaranatha Reddy
4.Sri N. Ananda Babu
5.Smt. D. Anasuya
6.Smt A. Annapurna
7.Sri P. Ashok Gajapathi Raju
8.Sri Ambati Brahmanaiah
9.Sri Ravula Chandrasekar Reddy
10.Sri M. Chandra Shekar
11.Sri Errabelli Dayakar Rao
12.Sri K. Dayakar Reddy
13.Sri B. Durga Prasad Rao
14.Sri Bojjala Gopala Krishna Reddy
15.Sri G. Govardhan
16.Sri Hanumanth Shinde
17.Smt H.Hemalatha
18.Sri Payyavula Keshav
19.Sri M. Kishan Reddy
20.Smt K. Lalitha Kumari
21.Sri M. Linga Reddy
22.Sri K. Meenakshi Naidu
23.Sri Gali Muddukrishnama Naidu
24.Sri Thummala Nageswara Rao
25.Sri K. Narayana Reddy
26.Sri D. Narendra Kumar
27.Sri M.Narsimhulu
28.Sri Ch. Prabhakar
29.Sri B.K. Partha Sarathi
30.Sri P.Pulla Rao
31.Sri Palle Raghunatha Reddy
32.Sri S. Rajagopal
33.Sri V. Ramakrishna Babu
34.Sri K. Ramakrishna
35.Sri Ch. Ramakotaiah
36.Sri T.V. Rama Rao
37.Sri G. Ramanaidu
38.Sri P.Ramulu
39.Sri A. Revanth Reddy
40.Smt. Satyavathi Rathod
41.Smt.Seetha Dayakar Reddy
42.Sri S.Soma
43.Sri Y. Srinivasa Rao
44.Sri Pocharam Srinivas Reddy
45.Sri P. Srisatyanarayana Murthy
46.Smt. Suman Rathod
47.Smt. Paritala Sunithamma
48.Sri A. Uma Madhava Reddy
49.Sri Devineni Uma Maheswara Rao
50.Smt T. Vanita
51.Sri D. Venkata Bala Vardhan Rao
52.Sri K. Venkata Prasad
53.Sri A. Venkata Praveen Kumar Reddy
54.Sri G. Venkata Seeta Ramanjaneyulu
55.Sri S. Venkata Veeraiah

56.Sri M. Venkateshwara Rao
57.Sri Y. Yella Reddy

(PAUSE)

The motion was carried and the Members named were suspended from the service of the House for today.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వెల్‌లో నిలబడి " పేదల పై తూటాల వర్షం కురిపించిన మంత్రిని వెంటనే సస్పెండ్ చేయాలి " అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: I request the suspended Members to leave the House.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఇది అప్రజాస్వామికం సార్...

MR.SPEAKER: Let us follow some good traditions.

(అంతరాయం కొనసాగింది)

I request you to kindly leave the House.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఒక మంత్రిని వెనకేసుకొని రావడం, ఇంత మందిని సస్పెండ్ చేయడం సమర్ధనీయం కాదు సార్. మీ గౌరవాన్ని...

MR.SPEAKER: I request all the Members suspended to leave the House. Let us follow some good traditions.

(ఈ సందర్భంలో అప్పటికే వెల్‌లోకి ప్రవేశించిన తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు " పేదలపై తూటాల వర్షం కురిపించిన మంత్రిని వెంటనే సస్పెండ్ చేయాలి " అంటూ తిరిగి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

I request you to kindly leave the House. It is not proper.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే సభకు తిరిగి అంతరాయం)

All the Members suspended, please leave the House.

(అంతరాయం కొనసాగింది)

I don't like Marshals to come in. Once you are suspended, please leave the House. Please leave the House. I request you to kindly leave the House.

(నినాదాలు కొనసాగాయి)

It is not proper. It is not good tradition. You are suspended from the House for today. Please leave the House.

(అంతరాయం కొనసాగింది)

I request you to kindly leave the House.

(అంతరాయం కొనసాగింది)

మ.12.50

(టి.డి.పి సభ్యులు మంత్రి ధర్మాన ప్రసాదరావును వెంటనే బర్తరఫ్ చేయాలని అనసాగారు)

MR.SPEAKER: I request the suspended Members to leave the House.

(టి.డి.పి సభ్యులు 'అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న మంత్రి ధర్మానను వెంటనే అరెస్ట్ చేయాల'ని నినాదాలు చేయసాగారు)

( " మంత్రి వర్గం నుంచి మంత్రి ధర్మానను బర్తరఫ్ చేయాల' ని టి.డి.పి సభ్యులునినాదాలు చేయసాగారు)

("ప్రజా వ్యతిరేకి ధర్మానను వెంటనే అరెస్ట్ చేయాల 'ని ప్రధాన ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

MR.SPEAKER: I request you to kindly leave the House. It is not proper. All the suspended Members please leave the House. As Members of the Legislative Assembly, this is not the way to behave.

(టి.డి.పి సభ్యులు 'అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న మంత్రి ధర్మానను వెంటనే అరెస్ట్ చేయాల'ని నినాదాలు చేయసాగారు)

("మంత్రి వర్గం నుంచి మంత్రి ధర్మానను బర్తరఫ్ చేయా 'ని టి.డి.పి సభ్యులు నినాదాలు చేయసాగారు)

("ప్రజా వ్యతిరేకి ధర్మానను వెంటనే అరెస్ట్ చేయాల'ని ప్రధాన ప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

(At that Juncture, Marshals entered the House)

MR.SPEAKER: Marshals please do your duty. I request the suspended Members to leave the House. It is not proper. You are degrading yourselves. This is not the way for Members to behave.

మ.1.00

(సభనుంచి సస్పెండ్ అయినటువంటి ప్రధాన ప్రతిపక్షపార్టీకి చెందిన గౌరవ సభ్యులు, సర్వశ్రీ మోత్కుపల్లి నర్సింహులు, దేవినేని ఉమామహేశ్వరరావు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, గాలి ముద్దుకృష్ణమనాయుడు, ఎం.లింగారెడ్డి, ఎ.రేవంత్‌రెడ్డి, కె.దయాకర్‌రెడ్డి, చిన్నం రామకోటయ్య, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పి. అశోక్ గజపతి రాజు, సండ్ర వెంకట వీరయ్య, పి.రాములు, పయ్యావుల కేశవ్, తుమ్మల నాగేశ్వరరావు, టి.వి.రామారావు, తుమ్మల నాగేశ్వరరావు, పల్లె రఘునాథరెడ్డి, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, ఎస్.సోమ తదితరులు సభ నుంచి వెలుపలకు వెళ్లకుండా పోడియాన్ని చుట్టుముట్టి ప్రభుత్వానికి, రెవెన్యూ శాఖామంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.)

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

MR.SPEAKER: Please leave the House. This is not the way. Please Ms.L.A., I request the suspended Ms.L.A. to go out. Let the Marshals do their duty. This is not proper. You are degrading yourself. No, this is not the way for Ms.L.A. to behave.

(మైక్ లేకుండా పోడియం వద్ద నుంచే ప్రజా హంతకుడైన, అమాయక ప్రజలను తుపాకి తూటాలకు గురిచేసిన రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, అరెస్టు చేయాలని, సస్పెండ్ అయిన తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం దగ్గర నుంచి నినాదాలు చేశారు).

(ట్రెజరీ బెంచి సభ్యులు మరియు ప్రతిపక్షపార్టీ సభ్యుల మధ్య వాగ్వాదం)
(సభకు అంతరాయం)

మ.1.10

(ఈ సందర్భంలో సస్పెండ్ కాబడిన తెలుగు దేశం పార్టీ సభ్యులను మార్షల్స్ సభ నుండి వెలుపలికి తీసుకుని వెళ్లారు.)

## వివరణ(కొనసాగింపు)
## 14-7-2010తేదీన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బీలా వద్ద పోలీసు కాల్పుల సంఘటనపై హోంశాఖమంత్రి వివరణ

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: నాగేందర్ గారు మాట్లాడండి.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, శాసనసభ చరిత్రలోనే ఈ రోజు మేము అనుకుంటాము ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఇక్కడ ఏదైతే ప్రవర్తన చేసిందో ఇది ఒక బ్లాక్ డేగా మేము పరిగణిస్తున్నాము. I would like to draw your attention to Rule 365 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly which is as follows.

"When a Member deliberately causes damage to the property of the House, the value thereof as determined by the Speaker or an officer authorised by him shall be recovered from the Member."

ఈ రోజు వారు ఇక్కడ చేసినటువంటి డ్యామేజ్ వారితోనే recover చేయాలి. ఈ రోజు శాసనసభ స్పీకర్ గారు ఒక రూలింగ్ ఇచ్చిన తర్వాత, సబ్జెక్ట్ మీద ఏవైతే different versions ఉన్నాయో, మీరొక్కసారి చూసినట్లైతే Kaul and Shakdher Page No. 919 ఒక మెంబర్ మీద ఒక ఎలిగేషన్ వచ్చినప్పుడు he has every right to give the explanation sir. దానికి సంబంధించి పూర్తి explanation ఇచ్చేటువంటి right ఉందని అది మన రూల్ చెబుతుంది. కాని, రూల్‌ను ఇన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా సభ్యులు వారికి అవకాశం ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా వారిని టార్గెట్ చేసి ఒక మినిస్టర్‌ను, ఒక మెంబర్‌ని సార్, వారిని ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. అయితే ఈ రోజు ఈ సభ్యుల ఇదితో శాసన సభ గౌరవాన్ని సిగ్గుతో తలవంచుకునే విధంగా వీళ్లు చేశారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Please leave it there. They are not here. They are suspended Members. We do not have to talk about them.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ హోం మంత్రి గారు చేసినటువంటి స్టేట్‌మెంట్ మీద కొన్ని పార్టీలకు చెందినటువంటి సభ్యులు ఈ స్టేట్‌మెంట్‌కు సంబంధం లేని అంశాలను ప్రస్తావన చేసి అవమానించే విధంగా మాట్లాడిన సందర్భం కూడా మీరు చూశారు. నేను స్టేట్‌మెంట్‌కు సంబంధించిన clarifications కు సంబంధించి ఒకరూ ఇద్దరు అడిగితే, ఆ clarificationsకు సంబంధించి సంబంధిత మంత్రి చెప్తుతారు. దాని జోలికి నేను పోను. ఈ స్టేట్‌మెంట్‌కు సంబంధం లేని అంశాలుగా కొన్ని విస్తృత్తమైన అంశాల గురించి ప్రస్తావించారు. ఈ రాష్ట్రములో శ్రీకాకుళం జిల్లా బాగా వెనుకబడిన జిల్లా. నిన్న జరిగినటువంటి incident ను మీరే కాదు, ఏ ఒక్కరూ కూడా సమర్ధించరు. ఏ ఒకరూ కూడా హర్షం వ్యక్తం చేయరు. ఈ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వాలు ఉన్నప్పుడు అనేక సంఘటనలు జరిగినాయి. ఆ సంఘటనల సందర్భంగా అనేక మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. జరిగినప్పుడు ఎవరిది తప్పు అన్నది తర్వాత నిర్ధారణ అవుతుంది. ఎవరిది తప్పు అయినప్పటికీ కూడా ఒకరి ప్రాణం పోవడం అనేది ఆ ప్రాణాల పట్ల ఏ ఒక వ్యక్తులు కూడా తక్కువగా అంచనా వేయరు. రాజకీయ పార్టీలు అంత కన్నా తక్కువ అంచనా వేయవు. దానిని సమర్ధించే సందర్భంలో ఇది దురదృష్టకరమైన సంఘటన అని, సంఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి గారు ఢిల్లీ నుంచి స్పందించి చెప్పారు. హోం మంత్రి గారు ఇక్కడ నుంచి చెప్పారు. ప్రభుత్వం తరఫున వారు చెప్పిన మాటలను నేను ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా నుంచి నేను ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు చాలా రకాలైన jealousyలు కలుగుతుంటాయని గమనించడమైంది. మీరు చూడండి. మా జిల్లాలో ఉండేటటువంటి చదువుకున్న పిల్లలందరూ కూడా టెన్త్ క్లాస్ అయిన తర్వాతనో, ఇంటర్మీడియేట్ అయిన తర్వాతనో, డిగ్రీ అయిన తర్వాతనో నేరుగా ఒక మూట చేతపట్టుకొని రాష్ట్రంలోనో, ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయినటువంటి సందర్భం కనిపిస్తుంది. ఎవరైతే తల్లిదండ్రులు వాళ్లను కని, పెంచి పెద్ద చేసి మా వృద్ధాప్యంలో మమ్మల్ని ఆదుకుంటారు మా బిడ్డలు అనేటటువంటి ప్రేమతో పెంచి పెద్ద చేస్తారో ఆ బిడ్డలు తర్వాత శ్రీకాకుళం జిల్లాకు వచ్చేది ఉండదు. ఎందుకు అని అంటే తన తల్లిదండ్రులకు కడుపు నిండ తిండి పెట్టడం కాదు. తాను కడుపు నిండ నాలుగు ముద్దలు తినాలంటే జిల్లా వదిలి ఇంకొక ప్రాంతానికి వెళ్లిపోయి ఆరకొరమైనటువంటి తిండితింటూ, అనారోగ్యం పాలు అయినటువంటి పరిస్థితిల్లో బ్రతుకు వెళ్లదీస్తున్న సందర్భం ఉంది. అలాంటి పరిస్థితి కలిగినటువంటి జిల్లా. ఒక మేజర్ ఇండస్ట్రీ లేనటువంటి జిల్లా. ఇందులో రెండు పార్ట్‌ల క్రింద ఈ అంశాన్ని చూడమని చెబుతున్నాను. మొదటిది నిన్న జరిగినటువంటి సంఘటన. లా అండ్ ఆర్డర్ కు సంబంధించిన అంశం. ఆ జోలికి నేను పోను. జిల్లాలో, రాష్ట్రంలో, దేశంలో థర్మల్ పవర్ ప్రాజెక్టులు పెట్టడమూ, వాటి ప్రయోజనాలు ఏమిటీ అనేటటువంటి అంశం రెండవది. ఇలాంటి శ్రీకాకుళం జిల్లాలో ఏదైనా ఒక ఇండస్ట్రీ వస్తుందంటే నేనే కాదు, మా జిల్లాలో ఉండే ప్రతిఒకరూ సంతోషిస్తారు. ఎందుకంటే ఆ ప్రాంతంలో పదో, పాతికో ఉద్యోగాలు వస్తాయి. ఆ ప్రాంతంలో ఒక economic activity వస్తే, నిరాధరణకు గురైనటువంటి ఆ జిల్లా ఒక టౌన్‌షిప్ కొత్తది ఏర్పడితే అక్కడ కొంచెం activity వస్తే పది మంది బ్రతుకుతారనేటటువంటి తాపత్రయం. ప్రజాప్రతినిధులకు ప్రభుత్వంలో ఉన్నటువంటి మాలాంటి వారికి మరీ ఎక్కువగా ఆ కోరిక ఉంటుంది. మనం ఉండే కాలంలోనే నాలుగు ఇండస్ట్రీస్ వచ్చి కొన్ని వేల మంది బ్రతికే కార్యక్రమం ఉంటే ఇతర ప్రాంతాలకు పొట్ట చేతపట్టుకొని వెళ్లేటటువంటి వాళ్ల సంఖ్య తగ్గి, మన ప్రాంతంలోనే మన వాళ్లు పని చేసుకొని ఉండే పరిస్థితి మేము బ్రతికి ఉండగానే చూడాలని కోరుకునేటటువంటి తపన ధర్మాన ప్రసాదరావుకు కూడా అందరిలాగే ఉంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

(సభలో చప్పట్లు)

ఇది తప్పు కాదు. గడిచిన ఆరు సంవత్సరాలుగా ఆ దిశగా చాలా పెద్ద ఎత్తున పని చేస్తున్నాము. ఇప్పుడు సోం పేటలో మన దగ్గర ఉన్నటువంటి Industrial Infrastructure Corporation ఇచ్చినటువంటి 970 ఎకరాల

భూమి గాని, లేదు కోటబొమ్మాల దగ్గర ఇంకొక industryకి ఇచ్చినటువంటి భూమి గాని, లేదు కేంద్రప్రభుత్వం నిర్మించబోతున్నటువంటి ఇంకొక nuclear power projectకు ఇచ్చినదిగాని ఇవి అన్నీ కలిసి 85 వేల కోట్ల రూపాయల investment శ్రీకాకుళం జిల్లాకు ఈ ఆరు సంవత్సరాలుగా చేసినటువంటి ప్రయత్నం వల్ల రాబోతుంది అధ్యక్షా. దీని వల్ల కొన్ని వేల ఉద్యోగాలు వస్తాయి. కొత్త టౌన్‌షిప్స్ వస్తాయి, economic activity పెరుగుతుంది. ఈ టౌన్‌షిప్స్‌కు అవసరం అయినటువంటి హోటళ్లు, హాస్పిటళ్లు, విద్యాలయాలు ఇటువంటి business establishments వచ్చి కొత్త టౌన్‌షిప్స్ వస్తాయి. కొత్త పరిస్థితులు మా జిల్లాలో వస్తాయని ఆనందంగా చూడడంలో తప్పు లేదని అనుకుంటాను. గౌరవ సభ్యులు నర్సింహులు లాంటి వారికి అర్థం కాకపోవచ్చు. నాలాంటి వాడి ఆవేదన. నేను ఇప్పటికే ప్రజా జీవితంలో కొన్ని దశాబ్దాలు ఉన్నాను. ఇలాంటి పరిస్థితులు వచ్చినందుకు నేను ప్రతిరోజు సంతోషిస్తున్నాను. ఇవి ఎప్పటికి పూర్తి అవుతాయి? ఇలాంటి పరిస్థితులు ఈ జిల్లాలో ఎప్పుడు చూడాలి? దాని కోసం మనం మరింత వేగంగా ప్రయత్నం చేయాలి. అందరిని కన్విన్స్ చేయాలి. ఈ దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను, పని చేస్తున్నటువంటి సంస్థలను ఒప్పించాలని తాపత్రయ పడడంలో తప్పు లేదని అనుకుంటాను. నిజానికి అలాగ పడకపోతే తప్పు అనేది నా అభిప్రాయం. మా జిల్లాలో ఉండే ప్రజానీకానికి ఇది తెలుసు. ధర్మాన ప్రసాదరావు ఎక్కడైనా బాధ్యతలు స్వీకరిస్తే, ఆ బాధ్యతలలో ఈ జిల్లాలో ఉండే పరిస్థితులను మెరుగు చేయడానికి నిరంతరం ఎవరితోనైనా పోరాడ్డానికి, ఎవరి నైనా ఒప్పించడానికి ప్రయత్నం చేస్తారనేటటువంటి విషయంలో మా వాళ్లకు ఎవరికి సందేహం లేదు.

మ.1.20

అసలీ థర్మల్ పవర్‌ని ప్రాథమికంగా, సిద్ధాంతపరంగా ఈ రాష్ట్రంలోను, దేశంలోనూ ఎలవ్ చేస్తామా లేదా ఆలోచించాలి. థర్మల్ పవర్ ప్రాజెక్టు కట్టడమే ప్రజల తాలూకు ప్రాణాలు తీసేదిగా తెలిసీతెలియక మాట్లాడేస్తున్నారు. ఈ దేశంలో 1 లక్షా 48 వేల మెగావాట్ల విద్యుదుత్పాదన జరుగుతోంది, పబ్లిక్ సెక్టారులో గాని, ప్రైవేటు సెక్టారులో గాని. అయితే 1 లక్షా 5 వేల మెగావాట్ల విద్యుత్తు అంటే 75 శాతం కేవలం థర్మల్ విద్యుత్తే ఈ దేశంలో ఉత్పత్తి అవుతోందని ఎంతమంది సభ్యులకు తెలుసని అడుగుతున్నాను.

థర్మల్ విద్యుత్తు ప్రాణాలు తీసేదే అయితే, ఈ దేశంలో థర్మల్ విద్యుత్ ప్లాంట్లను మూసి వేస్తే, మన దేశంలోనూ, రాష్ట్రంలోనూ మనుగడ సాగించడం కష్టమని మనవి చేస్తున్నాను. ఇంతకంటే మెరుగైన విద్యుత్తును తేవడానికి ప్రయత్నం జరగవచ్చు. కాని ప్రస్తుతం దేశంలో థర్మల్ విద్యుత్తు మీదనే ఆధారపడ్డాము. 75 శాతం ఈ రాష్ట్రంలో, దేశంలో అదేనని మనవి చేస్తున్నాను. ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్తు ప్రాణాలు తీసేదే అయితే, ప్రమాదకరమైనదే అయితే, బాధ్యత కలిగిన ప్రతిపక్షాలు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ,చంద్రబాబు నాయుడు గారి శిక్షణలో పెరిగిన సభ్యులు, మీరు చెప్పండి, థర్మల్ విద్యుత్తు ప్రాణాలు తీసేదే అయితే, ప్రమాదకరమైనదే అయితే మరి మీ పార్టీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వర రావు గారు ఆయన పార్లమెంటులో నాయకు డుగా ఉన్నారు, ఆయన పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నారు. మీరు ఆయనని తీసేస్తారా? తొలగిస్తారా? నేనేం తప్పు అనడం లేదు. ప్రాణాలు తీసే ప్రాజెక్టు నిర్మిస్తున్నాడు కాబట్టి ఎందుకు ఆయనను వూరుకుంటున్నారు? తప్పు చేస్తున్నాడని నేను నామా నాగేశ్వర రావు గారిని అనడం లేదు. పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేయడం వల్ల ఆయన దేశానికి ప్రయోజనకరమైన పని చేస్తున్నాడని మేము అనుకుంటున్నాం. ఒకవేళ మీరు ఇలా అనుకోక పోతే నామా నాగేశ్వర రావుని తొలగించేసి, ఆ ప్రాజెక్టును ఆపించేసి, పార్టీ నుంచి సస్పెండు ఎందుకు చెయ్యరు?

ధర్మాన ప్రసాదరావును రిజైన్ చేయమని అడుగుతున్నావే. అడిగే ముందు మీ పార్టీకి అలాంటి బాధ్యత లేదా అని అడుగుతున్నాను. బాధ్యత లేకుండా, నర్సింహులు లాంటి ఒక వీకర్ సెక్షన్ వ్యక్తితో మాట్లాడించేస్తే ఎవరూ ఏమీ అనరని అనుకుంటున్నారా? ఇది ఒక విధానపరమైన నిర్ణయం. ఇది చేద్దామా వద్దా? సోంపేట ఇష్యూకి చెందిన మిత్రులు సాంబశివరావు గారు కూడా మాట్లాడేరు, అక్కడేదో ప్రజల భూమిని ఎక్వయిర్ చేసినట్లు. సాంబశివరావు గారూ మీకు తెలియదు. అక్కడ ఒక్క ఎకరం భూమి కూడా రైతులది రాష్ట్ర ప్రభుత్వం ఎక్వయిర్ చేయలేదన్న విషయం మీకు తెలుసా? మీరు పంట భూముల్ని తీసుకున్నారన్నారు. మీరు ఏం మాట్లాడుతున్నారు. ఏదో రొటీన్‌గా మాట్లాడినట్లు మాట్లాడటం తప్పు కాదా అంటున్నాను. బాధ్యత కలిగిన సిపిఐ పార్టీ. జాతీయ పార్టీ. మీరు కూడా అందరిలాగా చౌకబారు మాటలు మాట్లాడటం ధర్మమా అని అడుగుతున్నాను.

(శ్రీ కె. సాంబశివరావు అభ్యంతరాలు)

అది కరెక్టు కాదండీ. ఒక్క సెంటు భూమి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎక్వయిర్ చేయలేదు. పచ్చని పంట భూముల్ని రాష్ట్ర ప్రభుత్వం ఎక్వయిర్ చేసిందని మీకు మైకు ఇచ్చారు కదాని చెప్పేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 970 ఎకరాల భూమి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు మేము ఇస్తే, దానిని 3 సంవత్సరాల క్రితం వారికి ఎలాట్ చేసిన సందర్భం తప్ప మరొకటి కాదని మీకు మనవి చేస్తున్నాను. Not fit for cultivation భూమి అని, బేల భూమి అని, అంటే సముద్రం లోతున ఉండేది, కేవలం సముద్ర మట్టానికి 2 మీటర్ల ఎత్తున ఉన్న భూమి అది. దానిని వారికి కేటాయించడం జరిగింది. రైతులకు అన్యాయం జరిగినట్లు చెప్పేస్తున్నారు. అక్కడ థర్మల్ పవర్ ప్రాజెక్టు పెట్టడం వల్ల తమ ప్రాణాలు పోతాయి అని ఇన్నోసెంట్ పీపుల్ అనుకుంటున్నారు చాలా కాలం నుంచి. ఆ దురభిప్రాయం తొలగించవలసిన బాధ్యత మన అందరి మీద ఉంది. మనమే, పొలిటికల్ పార్టీలే అలా మాట్లాడితే ప్రజలు అమాయకులై రెండు పార్టీలై కొట్టుకుంటున్నారు. అనేక ఇళ్లు లూటీలవుతున్నాయి. ఎవరు బాధ్యత వహిస్తారు? ఇది మనం కోరుకుంటున్నామా?

మీరు మాట్లాడిన దాంట్లో ఏం తప్పుందో... అది కొంత ఈనాడు పేపర్లో వచ్చింది చదివి చెప్పేరు. నేను అన్నది అక్కడ ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి నేను, కొంతమంది ఎమ్మెల్యేలు, ఎంపి కలిసి అక్కడకు పోతే ఒక పది మంది రోడ్డు మీద అడ్డగించి, ఆ కార్యక్రమాన్ని అడ్డగించాలని ప్రయత్నం చేస్తే చెప్పేను, కేవలం మీరు పది మంది మాత్రమే ఉన్నారు, నన్ను అడ్డుకోలేరు, ఆపెయ్యలేరు, ఇది ప్రభుత్వ కార్యక్రమం, మమ్మల్ని విడిచిపెట్టండి అని. ఇలా ఒక రాజకీయ పార్టీకి చెందిన వాళ్లు పది మంది వచ్చి నన్ను ఆపెయ్యాలనుకుంటే, మా రాజకీయ పార్టీ కాంగ్రెసు చేతులు ముడుచుకుని కూర్చోదు. లక్షలాది కార్యకర్తలు కలిగిన పార్టీ మాది. ఇలాంటి కార్యక్రమాల్ని మేము ఎదుర్కోగలం. కాని అది మా పద్ధతి కాదు. ఇక్కడి థర్మల్ ప్రాజెక్టు గురించి మీరు నిజంగా ఆవేదన చెందితే, థర్మల్ ప్రాజెక్టు కట్టడం వల్లనే ప్రాణాలు పోతాయని ఎవరైనా భావిస్తే, ఆ ప్రాజెక్టు కట్టడం వల్ల ఒకరి ప్రాణం పోయినా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని నేనన్న మాట వాస్తవమే. ఇప్పటికీ నేను దానికి నిలబడుతున్నాను. ఎందుకంటే, సింహాద్రి ప్రాజెక్టు విశాఖపట్నంలో నగరం నడిబొడ్డున మహా నగరంలో నిర్మాణం చేశాము. కెటిపిఎస్ విజయవాడలో నిర్మాణం చేశాం. రామగుండంలో ఎంతమంది చచ్చిపోయారని మనం రామగుండం ప్రాజెక్టుని ఆపేశామా? చనిపోయారా ఎవరైనా అక్కడ? అక్కడ టౌన్‌షిప్ ఏర్పడలేదా? అభివృద్ధి చెందలేదా ఆ ప్రాంతం? మద్రాసులో 450 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు సిటీలో లేదా? బాధ్యత కలిగిన పార్టీలు ఇలాగేనా లీడ్ చేసేది? ఒకప్పుడు మా ప్రాంతంలో మా రాష్ట్రంలో ఇండస్ట్రీ రావాలని ఉద్యమాలు చేసేవారు. ఎందుకంటే, మా తరం అయిపోయింది. మా తర్వాతి తరమైనా హాయిగా ఇక్కడ ఉద్యోగాలు చేసు

కోవాలని, ఇండస్ట్రీ కావాలని ప్రాణాలు అర్పించేవారు. ఇప్పుడు మనలాంటి బాధ్యత లేని కొన్ని పార్టీలు మొన్న లేని వాళ్లు నేడు అభివృద్ధికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మాణం చేసి సంతోషపడి చేతులు కొట్టుకుంటున్నారు. ఇది రాష్ట్రానికి గాని, దేశానికి గాని, సమాజానికి గాని ప్రయోజనకరమా అని నేను అడుగుతున్నాను. ఏం, మా జిల్లాలో వంటి నిండా బట్ట కట్టుకోలేని ప్రజలను చూసి మేము ఆవేదన చెంది, అన్ని రాష్ట్రాల లాగే, అన్ని జిల్లాల లాగే, మా జిల్లా కూడా ఎదగాలని మేము ప్రయత్నం చేయడం సిగ్గులేని తనమా? మా జిల్లాలో కడుపు నిండా తిండి పెట్టలేని పరిస్థితులు, ఉన్న పిల్లలు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన పరిస్థితులలో అక్కడేమైనా అభి వృద్ధి జరిగితే ముందు నడుము కట్టి నాయకత్వం వహించడం తప్పా అని అడుగుతున్నాను. దాని వల్ల నాలుగు ఓట్లు పోయినా నేను భయపడనని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే కడుపు నిండా తిండి, వొంటి నిండా బట్ట లేని పరిస్థితి మారితే మా ప్రాతినిధ్యానికి, మేము వహిస్తున్న బాధ్యతకి న్యాయం చేసినవారం అయినామనే తృప్తి మాకు ఉంటుంది కనుక ఆ విధంగా మేము ప్రయత్నం చేస్తున్నామని నర్సింహులు గారికి చెబుతున్నా. సిగ్గు పడాల్సి వస్తే మీరు పడాలి తప్ప, ఈ సమాజంలో చేయాల్సిన పని చేయ కుండా, తప్పు దారి పట్టి ఆ దిశ వైపు అమాయకులను నడిపించి, ఇలా ప్రాణాలు కోల్పోడానికి కారకులైన వారు మీరవుతారు తప్ప మేము కాదు, మేము సిగ్గు పడాల్సిన అవసరం లేదు. మేము గర్వ పడుతున్నాం. ఓట్లు అనేవి కొన్ని సందర్భాలలో రాకపోవచ్చు. కాని సరైన దిశ రాజకీయ పార్టీలకు ఉండాలి.

అధ్యక్షా, కొన్ని విషయాలు చెప్పాలి. విశాఖ ఉక్కు కోసం చాలా మంది ప్రాణాలు తీసుకున్నారు. ఎందుకు? కేవలం మా ప్రాంతంలో ఇండస్ట్రీస్ వస్తే దాని వల్ల మా పరిస్థితులు మెరుగుపడతాయి, మా తరం కాకపోయినా తర్వాతి తరం బాగు పడుతుంది అని. నిజంగా అలాగే జరిగింది. విశాఖపట్నం ప్రాంతం ఆ ఇండస్ట్రీ వచ్చేక దాని రూపు రేఖలే మారిపోయాయి. మా జిల్లాలో ప్రతి గ్రామం నుంచి కనీసం 10 కుటుంబాలు ఆ ప్రాంతంలో ఉద్యోగం చేసుకుని, ఇక్కడ వ్యవసాయం కష్ట కాలం ఉన్నా, అక్కడ బిడ్డ ఉన్నాడు, వాడు పోషి స్తాడు అనే ధైర్యం మా ప్రాంతంలో చాలా ఇళ్లల్లో ఉంది. స్టీల్ ప్లాంటు మమ్మల్ని ఆదుకుంది. దానికి ఆ నాడు ప్రాణాలు అర్పించిన వారికి మేము ఈనాటికీ నివాళులు అర్పిస్తున్నాం.

అలా కాకుండా, ఇండస్ట్రీ రావడానికి ఇదా నువ్వు అనుసరించే పద్ధతి. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలూ మా రాష్ట్రానికి రండి మా రాష్ట్రానికి రండి ఇండస్ట్రీస్‌కు రాయితీలు ఇస్తాం అంటూ ఆకర్షిస్తూ వుంటే, మన రాష్ట్రంలో పొలిటికల్ పార్టీలే ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రీ పెడితే మనం బతకలేం, మన ఇన్వెస్టుమెంటు మిగలదు అనే పరిస్థితికి వస్తే ఎవడు వస్తాడు ఈ రాష్ట్రానికి ఇన్వెస్టుమెంటు పెట్టడానికి? ప్రపంచం అంతా నేడు ఇండస్ట్రీస్ వైపు పరు గులు పెడుతోంది. మనం కూడా అలా వెళ్లాల్సిన అవసరం ఉంది. ఉన్న 8 కోట్ల మంది కడుపు నింపడానికి, మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నడపడానికి ఒక వైపు ఉద్యోగ అవకాశాలే కాదు, ప్రభుత్వానికి రెవెన్యూ రావాలంటే ఇండస్ట్రీస్ వచ్చి తీరాలి అధ్యక్షా. అందుకే గడచిన 6 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమం మీద మేము గట్టిగా పని చేస్తున్నామన్న సంగతి మీకు మనవి చేస్తున్నాను.

ఇక్కడ చాలా విషయాలు తప్పుదోవ పట్టించారు. నిజానికి అక్కడ ఒక్క గ్రామమైనా డిస్‌ప్లేస్ అయిందా? బైటి ప్రజలు ఏమనుకుంటున్నారంటే, పాపం అక్కడి గ్రామాల ప్రజలనందరినీ నిర్దాక్షిణ్యంగా తర లించేశారని. నిజానికి ఒక్క గ్రామాన్ని కూడా డిస్‌ప్లేస్ చేయలేదు. ఒక్క ఎకరం పొలాన్ని కూడా ప్రభుత్వం ఎక్వ యిర్ చేయలేదు. ప్రభుత్వ బేల భూమి, not fit for cultivation అనే భూమిని వారు అడిగితే కేటా యించడం జరిగింది. ఇండస్ట్రీ వస్తుందా రాదా అనేది నేను మాట్లాడను. ఎందుకంటే పర్యావరణం అనేది

కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది. అనుమతి ఇస్తే ఇండస్ట్రీ వస్తుంది. అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి ఇస్తే వస్తుంది. ఫైనాన్సు మినిస్ట్రీ ముందుకు వస్తే వస్తుంది. ఆ దిశలో ఆ ప్రాంతపు వాసిగా ఈ ప్రభుత్వంలో ఈ ప్రభుత్వ విధానానికి అనుగుణంగా మా జిల్లా ప్రజల క్షేమం కోరి ప్రయత్నం చేస్తాం. మీరైతే చెప్పండి. ఎర్రన్నాయుడు గారు మాట్లాడుతున్నారు, మీ పార్లమెంటరీ నాయకుడిగా వుండేవాడు. నేను ఆయన్ని విమర్శించను. ఆయన నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి జరగాలి గాని, సోంపేటలో జరగకూడదా? సోంపేటకు చెందిన మాజీ మంత్రి శ్యామ సుందర శివాజి ఉన్నారు. ఆయన గౌతు లచ్చన్న గారి అబ్బాయి. ఆ ప్రాంతానికి 30 సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించినవారు. ఆయన నాకు స్నేహితుడు. ఆయన ఇండస్ట్రీ కావాలని అడుగుతున్నాడు. ఏమిటి మీ ద్వంద్వ వైఖరి? ప్రజలని అయోమయంలో పెట్టి, వారికి ఘర్షణ పెట్టి, ఎక్కడైనా థర్మల్ ప్రాజెక్టు పెడితే ప్రజలు చనిపోతారని చెప్పి, దానికి నాయకత్వం వహించడం సిగ్గు కాదా? పొలిటికల్ పార్టీస్ సిగ్గు కాదా?

మ.1.30

ఈ పరిస్థితి, ఇది తప్పు. ఈ పరిశ్రమ కోసం అని కాదు. ఇటువంటి పరిస్థితే మీరు రేపు అపోజిషన్‌లో ఉన్నా, మీరు ఉన్నా, ఎవరు ఉన్నా, ప్రజలకు ఇటువంటి వాటికి నాయకత్వం వహిస్తే పోలీసులు... పోలీసులు ఎవరు? ఈ రోజు 40,50 మంది పోలీసులు ఆసుపత్రిలో పడి ఉన్నారు. పోలీసులు కూడా మన పౌరులే. ఇటువంటి ఘర్షణలు సృష్టించి దానికి నాయకత్వం వహించడం గొప్పనుకొంటే నేను అది అంగీకరించను. ఈ రోజు చంద్రబాబునాయుడు గారు ఆ ప్రాంతానికి వెళ్లారు. ఇప్పుడు అక్కడ లూటీలు జరుగుతున్నాయి. సోంపేట తాలూక హెడ్ క్వార్టర్, మండల హెడ్ క్వార్టర్. కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన ఎమ్.పి.టి.సి. ఇళ్ల లూటీ జరిగింది. కాంగ్రేస్ పార్టీకి చెందిన జడ్.పి.టి.సి. కాలేజీని ధ్వంసం చేశారు. ఇటువంటి సందర్భాలో ప్రభుత్వాన్ని నడపడం అంటే... మనం ఇక్కడ శాసనసభలో పోలీసులను నిర్వీర్యం చేసినట్లు మాట్లాడితే, ఇతర ప్రజల మాన ప్రాణాలను రక్షించలేం కదా. ఈ బాధ్యత మనకు ఉండాలి కదా. అందుకనే, ఇటువంటి సందర్భాలో, నిన్న పదే పదే హోం మంత్రి గార్ని రిక్వెస్ట్ చేసింది 'అక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది. దయచేసి కొంత మీరు రిస్ట్రెయిన్ కావాల్సిన అవసరం ఉంది' అని రిక్వెస్ట్ చేశాను. లూటీలు జరిగాయి. అనేకమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాలన్నీ ఇప్పుడే వచ్చాయి. పోలీసులు అవసరమైన కేర్ తీసుకోమని చెప్పారు. ఈ మరణాలను ప్రభుత్వం కోరుకోలేదు. ప్రభుత్వమే కాదు, ఏ వ్యక్తి కోరుకోడు. సాటి పౌరుడి మరణాలను ఎవరైనా కోరుకొంటారా? తీవ్రమైన విచారాన్ని వ్యక్తం చేస్తున్నాం. ఒక ఘర్షణ వాతావరణానికి నాయకత్వం వహించడం ధర్మం కాదని అనుకొంటున్నాం. దీంట్లో 'దర్మాన' రాజీనామా చేస్తే, చేసినంత మాత్రానా, చేయనంత మాత్రానా దేశం ఏమీ మునిగిపోదు.అంత పెద్ద ఇష్యూ ఏమీ కాదు. కానీ, పర్మనెంట్‌గా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమనే ప్రక్రియలో కేవలం ఇటువంటి చీప్ పొలిటిక్స్ తెలుగుదేశం చేయడం... కేవలం అధికారం ఒక్కటే 'రాష్ట్రంలో మాకు మిగిలి ఉంది, అధికారం సంపాదిస్తే చాలు, సాంప్రదాయాలకు భిన్నంగా, రాష్ట్రాభివృద్ధికి భిన్నంగా అమాయక ప్రజలకు నాయకత్వం వహించడానికి మేము సిద్ధం' అన్న స్థితికి దిగజారిపోతే, ఈ పార్టీల తాలూక పరిస్థితిని అర్థం చేసుకొనే చైతన్యవంతమైన స్థితి ప్రజలకు ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ పేపర్స్‌లో (పేపర్స్‌నిచూపిస్తూ) నేను చెప్పిందేమిటి? 'థర్మల్ పవర్‌స్టేషన్ పెట్టడం వల్ల ఒక్క వ్యక్తి చనిపోయినా దానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది' ఎందుకు చెప్పానంటే, దేశమంతా చట్ట పరంగా వస్తున్న థర్మల్ పవర్ జనరేషన్ అది. ఆ ప్రొసీజర్‌ని మనం అలా చేశాం. ముఖ్యమైన పట్టణాల్లో పెట్టాం. ఈ దేశంలో 75శాతం అదే జరుగుతోంది. ఆ నేపధ్యంలో చెప్పినటువంటి మాట అది. ఎవరైనా సభ్యులు

స్టడీ చేసి చదవండి. దాన్ని వక్రీకరించి మేం చదవం, పైన పోర్షన్, క్రింద పోర్షన్ వదిలి మధ్యలోని పోర్షన్ మాత్రమే చదువుతాం, చదివి జనాన్ని తప్పుద్రోవ పట్టిస్తా అంటే పద్ధతికాదు. ఈ రోజు కూడా నాయకత్వం వహిస్తామని అంటున్నారు. ఇటువంటి మాటలతో, ఇటువంటి వార్తలతో నాయకత్వం వహించి ప్రజలను మోసగించాలన్న తాపత్రయం ఏమిటని అడుగుతున్నాను. ఇది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో అనేక సంఘటనలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం యొక్క అజమాయిషీ వల్ల తప్పు జరగవచ్చు. ప్రభుత్వ సూపర్‌విజన్ సరిగా లేకపోవడం వల్ల, నిర్ణయం తీసుకోవడం వల్ల జరగవచ్చు. కొన్ని సందర్భాలో కొంత మంది వ్యక్తుల వల్ల, పౌరుల వల్ల పొరపాట్లు జరగవచ్చు. వారికి సంబంధించిన సమాధానం క్లారిఫికేషన్స్ హోం శాఖ మంత్రి గారు ఇస్తారు. డిపార్ట్‌మెంట్ వారిది కనుక వారు స్టడీ చేసి డీటేల్డ్‌గా చెపుతారు. ఇంకా ఇతర విషయాలన్నింటిపై గౌరవ పెద్దలు ముఖ్యమంత్రి గారు ఇక్కడున్నారు. కాబట్టి, వారు సమాధానం ఇస్తారు. సాంబశివరావు గారు నన్ను అది ఇది అని అన్నారు. మీరు నన్ను కించపరిచినంత మాత్రాన నేను బాధ పడను. ప్రజా జీవితంలో ఉన్నాం. నటించాల్సిన అవసరం నాకు లేదని మనవి చేస్తున్నాను. మా జిల్లాలో పది శాసనసభా స్థానాలు ఉంటే, కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అభిమానం ఏర్పరచుకోవడంవల్ల, కాంగ్రెస్ విధానాలతో మేము తొమ్మిది సీట్లను గెలుచుకొన్నాం. ఏ క్షణమైనా ప్రజల ఇంట్రెస్ట్‌కి మేము వ్యతిరేకంగా పనిచేసే వారం కాదు. మీరు మమ్మల్ని, కాంగ్రెస్ పార్టీని కించపరిచేట్లు మాట్లాడారు. మీ గురించి కూడా మాట్లాడతారు. మీరు చేసిన ఉద్యమాలు ఎలా ఉన్నాయంటే, అక్కడ ఎవరైనా కొంత మంది అమాయకులు ఉద్యమాలు చేస్తుంటే, వారి ముందు రెండు జండాలను పట్టుకొని పోయి నిలబడి సి.పి.ఐ. అని చెప్పడానికి తాపత్రయ పడతారు. మీకు ఈ కక్కుర్తి వద్దని చెపుతున్నాను. రాజకీయపార్టీలకు కావాల్సింది ఇది కాదని సాంబశివరావు గార్కి మనవి చేస్తున్నాను. కేవలం కొంత మంది నిలబడితే చాలు, ముందుకు వెళ్లి జండా పట్టుకొని సి.పి.ఐ. జిందాబాద్ అనడం కరెక్టు కాదు. ఈ దేశంలో ఉన్న ప్రతి పౌరుడి ఇంట్రెస్ట్ కాపాడడానికి ఎప్పుడూ కూడా ప్రాణాలు వదలడానికి నిలబడ్డామేతప్ప ఇటువంటి తప్పుదారి పట్టించే కార్యక్రమానికి కాంగ్రెస్‌పార్టీ, ప్రభుత్వాలు వెళ్లదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నా పేరు తీసుకొచ్చినంత మాత్రాన నేను బాధ పడను. కానీ, ప్రభుత్వానికి, కాంగ్రెస్‌పార్టీకి సంబంధించి మీరందరూ మాట్లాడినంత మాత్రాన నేను ఎప్పుడూ కూడా భయపడి పోను. బాధ పడిపోను. మా ద్రోవ ఏదో ఉంది, మా బాట ఏదో ఉంది, మా కాంగ్రెస్ బాటలో మేమంతా, ప్రయాణం చేస్తున్నామన్నమాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. స్టేట్‌మెంట్‌పై క్లారిఫికేషన్ అడగండి. మాకు ఎటువంటి అభ్యంతరంలేదు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మీరు స్పందించడం ధర్మం. ప్రజా ప్రతినిధులుగా ఉన్నటువంటివారుగా మీరు అనేక క్లారిఫికేషన్స్‌ని అడగవచ్చు. మంత్రులు జవాబు చెపుతారు. ఏదైనా అవసరం వుంటే ముఖ్యమంత్రి గారు కూడా ఇంటర్వీన్ కావడానికే ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అవసరమైతే చెపుతారు కానీ, ఈ విధంగా కించపరిచే మాటలు కరెక్టు కాదని, అంతకంటే ఎక్కువగా మాట్లాడ గలనని, మంత్రిగా ఉన్నాను కానీ లేకపోతే, ఇంతకంటే నాలుగురెట్లు ఎక్కువగా మాట్లాడగలనని ఈ సందర్భంగా మనవి చేస్తూ మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, సోంపేటలో ఎందుకు కాల్పులు జరిగాయో మంత్రి గారి ఉపన్యాసం విన్న తరువాత తెలిసింది. ఎందుకంటే, ఒక బాధ్యతగల ప్రభుత్వం మనది. సంక్షేమ రాజ్యంలో మనం ఉన్నాం. సంక్షేమ రాజ్యంలో ఉన్నప్పుడు, తెలిసో తెలియకో కొన్ని నిరసనలు, ఉద్యమాలు చేసే అధికారం ప్రజలకు ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు ఆ అధికారం, హక్కు ఉంటుంది. కానీ, బాధ్యత కల ప్రభుత్వంగా ఆ ప్రజలను ఒప్పించాలి, మెప్పించాలే తప్ప 'మేం పెద్ద తుపాకులు వాడలేదు, చిన్న తుపాకులతోనే ఉద్యమాలు అణచివేస్తాం' అని చెప్పడం సబబుకాదు. ఈ రోజు మంత్రి గారు ఏవిధంగా ఎదురుదాడి చేశారో

మీరు గమనించాలి. మంత్రి గారి స్టేట్‌మెంట్ చూడండి. 'అడ్డు పడితే అణచివేస్తాం' 11వతేదీ ఏప్రియల్ 2010లో మంత్రి గారు సోంపేటలో ఇచ్చిన స్టేట్‌మెంట్ అది. బాధ్యత కల మంత్రిగా అక్కడున్న ప్రజలను కలుపుకొని తీసుకువెళ్లాల్సిన మీరు ఏ రకంగా అయితే శాసనసభలో మాట్లాడారో అదే విధంగా అక్కడి ప్రజలను రెచ్చకొట్టారు. నాకు తెలిసినంతవరకు ఆ ప్రజల వెనుక ఏ రాజకీయ పార్టీ లేదు. ప్రజలే స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొంటున్నారు. కాబట్టి, ఈ సంఘటన పూర్తిగా మీ ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని తెలియజేస్తున్నాను. 145 మంది గాయపడ్డట్లు ఇప్పుడు చెప్పారు. అక్కడకు మూడు జిల్లాల నుండి పోలీసులు రావాల్సి వచ్చింది. నిన్న ఒక్క రోజు భూమి చదును చేయకపోతే ఏమైంది? ప్రజలను ఒప్పిద్దాం. అన్ని పార్టీల మీటింగ్ జిల్లాలో పెట్టండి. ఇక్కడకు పిలవండి. అందర్నీ ఒప్పించండి. మాట్లాడండి. అది కాకుండా మీరు పోలీసుల కవాతుతో, 144 సెక్షన్ పెట్టి ప్రాజెక్టు ఏ విధంగా కడతారు? ఈ రోజు మంత్రి గారు చెప్పారు. సింహాద్రి పవర్ ప్రాజెక్టు కట్టినప్పుడు కాల్పులు జరిపారా?144 సెక్షన్ విధించారా? అది కట్టినప్పుడు అక్కడేమీ సమస్యలు రాలేదు కదా. ఇది వీరి వైఫల్యం కాదా. విజయవాడలో థర్మల్ పవర్ ప్రాజెక్టు కట్టినప్పుడు అక్కడెవరూ చనిపోలేదు. అక్కడ ప్రాజెక్టు కట్టారు. ఇక్కడ మీ వైఫల్యం కాదా. రామగుండంలో థర్మల్ పవర్ ప్రాజెక్టు కట్టారు. అక్కడ కూడా ఏమీ గొడవ కాలేదు. ఇక్కడ గొడవ జరిగిందంటే, మీ తప్పు ఉంది. మీ వైఫల్యం ఉంది. మీరు ప్రజలను ఒప్పించడంలో, మెప్పించడంలో పొరపాటు చేశారు. కాబట్టే ఈ రకమైన పరిస్థితి వచ్చింది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. తమీరు హసీల్దార్, ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ వెళ్లారు. పోలీసులు కవాతులు చేశారు. అంత అవసరం, పట్టుదల ఏమి ఉంది? రెండు రోజుల ఆలస్యమైతే ఏమౌతుంది? ముఖ్యమంత్రి గారో, లేక మంత్రులో వారిని పిలిపించి మాట్లాడితే సరిపోయేది. లేకపోతే రాజకీయ పార్టీలను భాగస్వామ్యులను చేస్తే పరిస్థితి ఈ రకంగా ఉండేది కాదు. కానీ మీ ప్రభుత్వం యొక్క తొందరపాటు చర్య ఇది. కవాతులు ఎందుకు? పోలీసులు మైక్స్ కూడా పట్టుకొని పోయి మట్లాడారు. అదేమైనా పాకిస్థాన్ బార్డరా అంతమంది పోలీసులు వెళ్లడానికి? అక్కడేమైనా ఆస్థులు ఉన్నాయా? ఓపెన్ ల్యాండ్ అది. ఓపెన్ ల్యాండ్‌లో ఒకవేళ ప్రజలు అడ్డుకొంటే వెనక్కు రావచ్చు. వారితో మాట్లాడి మళ్లీ రెండు, మూడు రోజుల తరువాత వెళ్లి చేయవచ్చు. అలా చేయలేదు. ఈ రోజు లూఠీలు జరుగుతున్నట్లు మంత్రిగారు చెప్పారు. నాకైతే తెలియదు. లూఠీలు జరిగాయంటే, కాల్పులు జరిగాయంటే ఈ ప్రభుత్వం యొక్క మొండి వైఖరి వల్ల ప్రభుత్వ నియంతృత్వ విధానం వల్ల కాదా అని నేను అడుగుతున్నాను. ఈ విషయాన్ని ఆలోచించాలి. 'మేం పెద్ద తుపాకులు వాడలేదు, చిన్న తుపాకులతోనే ఉద్యమాలు అణచివేస్తాం' అని మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది స్టేట్‌మెంటా? ఏ తుపాకులు వాడినా మనుషులు చచ్చారా లేదా? 148 మందికి గాయాలు అయ్యాయని ఈ రోజు రాష్ట్ర మంతా అట్టుడుకుతోందా లేదా? ఇది ప్రధానమైన సమస్య. టీవీల్లో చూశాం. నిన్న పేద కుటుంబం నుండి వచ్చిన ఒక వృద్ధురాల్ని పోలీసులు కొడుతుంటే హృదయం తరుక్కుపోయింది. ఆ ప్రజలు ఓట్లు వేస్తే మనం ఇక్కడకి వచ్చి కూర్చున్నాం. మీరు ఆ జిల్లాలో పది శాసనసభ స్థానాలకు తొమ్మిది గెలిచారంటే ఆ పేద ప్రజలే మీకు ఓటు వేశారు. ఆ పేద ప్రజలను ఒప్పించి, మెప్పించాల్సిన బాధ్యత మీది. కానీ తుపాకులతోనో, మీకు పోలీసు లాఠీలతోనో ఓటు వేసిన ప్రజలను ఆ రకంగా హింసించి మీరు ప్రాజెక్టులను కడతామని అనుకొంటే అది మీ పొరపాటని తెలియజేస్తున్నాను.

మ.1.40

మంత్రి గారు తపన వుంది అని అంటున్నారు. తపన వుండాలి. తపన అందరికీ వుండాలి. నాకు తెలిసినంతవరకూ ఏ పార్టీ కూడా ప్రాజెక్టులు రాకూడదని కోరుకోదు. ఆ రకంగా కోరుకుంటే తప్పు.

ప్రాజెక్టులు రావలసిన అవసరం వుంది. కాని వాటికి కొన్ని విధానాలుంటాయి, పద్ధతులు వుంటాయి. దాని కొరకు ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ విధంగా అధికార దుర్వినియోగం చేయడంగాని, బాధ్యతా రహితంగా వ్యవహరించడం గాని, పోలీసులు గాని, ప్రభుత్వం గాని సంయమనం పాటించకపోవడం గాని చేయడం మంచిది కాదు. ఈ రోజు మంత్రి గారు తమ వ్యక్తిగత పట్టింపులకు పోవడం మూలంగా , వారి దుందుడుకు చర్య కారణంగా ఈ రకంగా అక్కడ జరిగిందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా , అక్కడ ప్రజలు 4 లేక 5 విషయాలలో బాధపడుతున్నారు. అందుకు ప్రభుత్వం క్లారిఫికేషన్సు యివ్వాల్సిన అవసరం వుంది. అక్కడ జల కాలుష్యం వస్తుందని ప్రజలు భయపడుతున్నారు. వాతావరణ కాలుష్యం వస్తుందని భయపడుతున్నారు. పంటపొలాలు దెబ్బతింటాయని బాధపడుతున్నారు. అందువల్ల మీరు ప్రజలను ఇవేమీ కాదు, ఇలాంటివి జరుగకుండా మేం మీకు అండగా వుంటామని చెప్పాలి. ఆ విధంగా ప్రజలను ఒప్పించి మెప్పించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి వుంది. అధ్యక్షా, ఆ ప్రాంతంలో ఈ రోజు విదేశీ పక్షులు వస్తాయి. అవి వచ్చి ఎక్కడైతే ఆహారం తీసుకుంటాయో అక్కడ మీరు ప్రాజెక్టు కడుతున్నారు. కాబట్టి ఈ విషయాలన్నింటినీ కూడా ప్రభుత్వం మరోసారి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, మంత్రి గారు స్టేట్‌మెంట్ చేసిన తర్వాత , ఇప్పుడు అక్కడి పరిస్థితుల గురించి నేను దానిలోకి వెళ్లను. క్లారిఫికేషన్సు ఏవైనా అడిగితే దేర్ విల్‌బి ఎండ్. అలాకాకుండా కిషన్ రెడ్డి గారు మాట్లాడి, మిగతా మెంబర్స్ అందరూ మాట్లాడుతూ వుంటే, ( సభ్యులు జె.రంగా రెడ్డి గారిని, జి.కిషన్ రెడ్డి గారిని ఉద్దేశించి) మాట్లాడరా? మాట్లాడలేదా? మీరు మాట్లాడరా అని అంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : స్టేట్‌మెంట్ పైన ఓన్లీ క్లారిఫికేషన్స్‌నే ఎలవ్ చేస్తాను.

డా. కె. రోశయ్య : కిషన్ రెడ్డి గారు మాట్లాడారు. మరలా వారు ఇష్యూలోకి వెడుతున్నారు తప్ప క్లారిఫికేషన్సు అడగలేదనే మాట చెబుతున్నాను. మీరు కిషన్ రెడ్డి గారి తరఫున వకాలత్పాపుచ్చుకున్నారో, మీ తరఫునో నాకు అర్థం కావడం లేదు అంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : వారు ముందర మాట్లాడలేదు. ఇప్పుడే మాట్లాడుతున్నాము అంటున్నారు.

డా. కె. రోశయ్య : సార్, ఇప్పుడు మాట్లాడక పోయినా, యిది సంక్షోభకరమైన పరిస్థితి. స్టేట్‌మెంట్ అయిన తర్వాత వారు మాట్లాడాలి. సార్,చూడండి యిక్కడి పరిస్థితి. ఈ రోజు సెషన్సులో లాస్ట్‌డే. కౌన్సిల్‌లో బిజినెస్ వుంది. నేను పొద్దున నుంచీ యిక్కడే కూర్చుని వున్నాను. ఇంకా కౌన్సిల్‌కి వెళ్లి అటెండు కావలసిన అవసరం వుంది. రావు గారు కౌన్సిల్‌లో మాట్లాడవలసిన అవసరం వుంది. నా రిక్వెస్ట్ ఏమిటంటే, కిషన్ రెడ్డి గారు గాని, రంగా రెడ్డి గారు గాని పాయింటెడ్‌గా క్లారిఫికేషన్స్ అడిగితే మంత్రి గారు క్లారిఫై చేస్తారు. దెన్ వియ్ కెన్ గో టు అదర్ ఇష్యూ. అలాగే నేను గాని, మరొకరం గాని అక్కడ హౌస్ లోకి వెళ్లి మాట్లాడడానికి ఆస్కారం వుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఒక చిన్న కథ చెబుతాను వినండి. అందరికీ ఉపయోగపడేదే, ఒక వ్యక్తి ఒక గ్రామంలో దుకాణానికి వెళ్లి మామూళ్లు తీసుకుని దౌర్జన్యం చేసే వాడు. ఆ రకంగా అందరూ అతనిని అసహ్యించుకునే వారు. అతను వృద్ధుడైన తర్వాత చనిపోయే ముందు అతని వద్దకు కొడుకు వచ్చాడు. నాన్నా నీవు చనిపోతున్నావు కదా అన్నాడు. అప్పుడు ఆ వృద్ధుడు కొడుకుతో, నాయనా నేను చనిపోతున్నాను. నీవన్నా మంచి పేరు తెచ్చుకో. నాలాగా చెడ్డ పేరు తెచ్చుకోవద్దు అని అన్నాడు. నేను పొరపాటు చేశాను. నాకు ఎలాగూ చెడ్డపేరు వచ్చింది. నీ మూలంగా అయినా మంచి పేరు నాకు వచ్చేట్లు నడుచుకో, నీవు పొరపాట్లు చేయకుండా మంచి పేరు వచ్చేట్లు నడుచుకో అన్నాడు. అయితే ఆ కొడుకు ఎవరినిపడితే వారినందరినీ కొట్టడం, ఆడవాళ్లను కొట్టడం, తిట్టడం చేయసాగాడు. అతనిని చూసిన ప్రజలు, అరే యితని తండ్రే మంచి వాడు, కొడుకు ఇంకా దరిద్రంగా తయారయ్యాడని అనుకోసాగారు. సార్, ఈ రోజు వీళ్లు పొరపాటు చేశారంటే, వాళ్లకంటే దౌర్జన్యం మీరు చేసి చెడ్డపేరు తెచ్చుకునే పరిస్థితి యిప్పుడు వుంది.

అధ్యక్షా, ఇప్పటికైనా మీరు ఈ పవర్ ప్రాజెక్టు విషయంలో ప్రజలను ఒప్పించేటువంటి ప్రయత్నం చేయండి. అంతే తప్ప అక్కడ పోలీసుల దౌర్జన్యంతో పవర్ ప్రాజెక్టు కడదామనుకుంటే అది చాలా దుర్మార్గం అవుతుంది. రెండో విషయం అక్కడ న్యాయ విచారణ జరిపించాలి. ఎవరికైతే ఈ పరిస్థితి వచ్చిందో, అక్కడ పోలీసులది తప్పులేదు. నాకు తెలిసినంత వరకూ ముఖ్యమంత్రి గారికి తెలుసోలేదో గాని, అక్కడ మంత్రి గారే ఇనిషియేషన్ తీసుకుని పోలీసులకు చెప్పారు. వారు అలా చేశారని అనిపిస్తున్నది. కాబట్టి యిది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం తప్ప మరొకటి కాదు.

రెండవది న్యాయ విచారణ గురించి అడుగుతున్నాను. అక్కడ చనిపోయిన వారికి నష్ట పరిహారం యివ్వండి. మంత్రి గారే దీనికి బాధ్యత వహించాలి. 225 రోజుల నుంచి అక్కడ ధర్నాలూ, ఆందోళనలూ జరుగుతున్నాయి. ప్రజలు మాకీ ప్రాజెక్టు వద్దు మహా ప్రభూ అంటున్నారు. ఈ నేపథ్యంలో ఖచ్చితంగా న్యాయ విచారణ జరిపించాలి. మంత్రి గారు దీనికి బాధ్యత వహించవలసిన అవసరం వుంది.

రాష్ట్రంలో అనేకరకమైన ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఎక్కడైనా కూడా ఈ రకమైన దుందుడుకు విధానంతో, తొందరపాటు చర్యతో అనాలోచితంగా మీరు ప్రాజెక్టులు కట్టాలనుకుంటే అది తప్పు అవుతుంది. కాబట్టి మీరు ప్రజలను ఒప్పించి, మెప్పించి అభివృద్ధి కార్యక్రమాలను గాని, ప్రాజెక్టులను గాని చేపట్టాలి. ఆ విధంగా ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టులు, పరిశ్రమలు రావాలని అందరం కోరుకుంటున్నాము. అందరం వెల్‌కం చేస్తున్నాము. దానిని ఎవరూ వ్యతిరేకించరు. తర్వాత గౌరవ రెవిన్యూ మంత్రి గారు ఇందాక చెప్పినప్పుడు ఎవరి దగ్గర నుంచీ , ఏ రైతుల దగ్గర నుంచీ పట్టాభూములు తీసుకోలేదని చెప్పారు. మన హోం మంత్రి గారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో 650 ఎకరాల పట్టాభూములను భూమి యజమానుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వం తీసుకోలేదని చెప్పారు. ప్రభుత్వం ల్యాండ్ అక్విజిషన్ చేయలేదని చెప్పారు.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి : సరే, సరే సార్. ఇప్పుడే టివిలో కూడా చూస్తున్నామని చెబుతున్నారు. అప్పిలేట్ అథారటీ ఎన్విరాన్‌మెంట్ వారు దానిని క్యాన్సిల్ చేస్తున్నట్లుగా ఒక ఆర్డరు యిచ్చినట్లుగా యిప్పుడే టివిలలో స్క్రోలింగ్ వస్తున్నట్లుగా చెబుతున్నారు. సార్, నేను గవర్నమెంటును ఏమంటున్నానంటే, అన్ని రకాల అనుమతులు వచ్చిన తర్వాతనే , ప్రభుత్వ పరంగా, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ గాని, పోలీసు డిపార్ట్‌మెంట్ గాని వారికి సహాయం చేయాలి. రైతులు కొంత మందికి కోర్టుకు వెళ్లారు. అక్కడ విచారణ జరుగుతున్నది. ఆ విచారణ పూర్తి కాలేదు. అంతే గాకుండా, వన్యప్రాణుల సంరక్షణ కమిటీ వారు స్వయంగా అక్కడకు వచ్చి చూశారు, చూసిన తర్వాత వారు యిచ్చిన స్టేట్ మెంట్‌లో, ' కింది రెవిన్యూ అధికారులు , ఫారెస్టు అధికారులు తప్పుడు సమాచారం యిచ్చారు,దాని ప్రకారం మేం అనుమతించాము. కాని మేం ఇక్కడకు వచ్చి చూసిన తర్వాత వున్న పరిస్థితి మాకు అర్థమైంది. కాబట్టి , యిక్కడ ఈ ఇండస్ట్రీ కట్టడం అన్నది సరైంది కాదు. మరొకచోట కట్టడం అవసరమని చెప్పి ' వన్య ప్రాణి సంరక్షణ సమితి వారు ప్రత్యేకంగా రెకమెండేషన్ చేయడం జరిగింది. ఇది వాస్తవమా కాదా? హైకోర్టులో ఈ రోజు విచారణ జరుగుతున్నది వాస్తవమా కాదా? ఒక వైపు హైకోర్టులో విచారణ జరుగుతుండగా, అలాగే వన్య ప్రాణి సంరక్షణ సమితి యిక్కడ కట్టడం పర్యావరణానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదని చెబుతూ రిపోర్టు తెచ్చిన తర్వాత కూడా మీరు పోలీసు బలగాలను ఏ రకంగా అక్కడకు పంపుతారు? ఈ విధంగా పోలీసు బలగాలను పంపడమూ, 144 సెక్షన్ పెట్టడం అన్నది ప్రభుత్వం యొక్క తప్పు కాదాని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది.

దీని వల్ల ఆ ప్రాంతం అంతా అభివృద్ధి జరుగుతుందని మన రాష్ట్రం వారు చెబుతున్నారు. మరి అక్కడ ఆ థర్మల్ ప్రాజెక్టులో తయారయ్యే విద్యుచ్ఛక్తిని మన రాష్ట్రానికి యిస్తామని ఏమన్నా ఒప్పందం చేసుకున్నారా? ఆ ప్రాంతంలోవున్నటువంటి నిరుద్యోగులకు యిన్ని వందల మందికి ఉద్యోగాలిప్పిస్తామని ఏమన్నా ఒప్పందంచేసుకున్నారా? అలాంటి ఒప్పందాలు ఏమీ లేవు. కాబట్టి, వాళ్లు కరెంటు అక్కడ తయారు చేసుకుని బయటి రాష్ట్రాలకు, బయటి దేశాలకు అమ్ముకోవడానికి అవకాశం వుంది. తన ఇష్టం వచ్చిన వారికి , బయటి రాష్ట్రాలకు.......

(ట్రెజరీ బెంచిల నుంచి అంతరాయం )

వినండి. వినండి. కాబట్టి మన రాష్ట్ర అవసరాలకు, మన ప్రభుత్వ అవసరాలకు, మన ప్రజల అవసరాలకు కరెంటు ఇన్ని యూనిట్స్ యిస్తామన్న ఒప్పందం ఏదైనా వుందా అంటే, ఆ రకమైన ఒప్పందం ఏమీ లేదు. స్థానికులకు కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామన్నటువంటి ఒప్పందంకూడా లేదు. మరి అలాంటి ఒప్పందాలు లేకుండానే ఎన్‌సిసి వారికి , వాళ్ల యిష్టం వచ్చినట్లుగా అక్కడ ఇండస్ట్రీ ఏర్పాటు చేసుకునేందుకు, ప్రభుత్వం ఈ రకమైన పూర్తి స్థాయిలో సహకారాన్ని అనుమతి లేకపోయినా ఎందుకు యిస్తున్నదో దానికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది.

మ.1.50

పోలీసు బలగాలు వెళ్లాయి. 3 జిల్లాలనుండి పోలీసు బలగాలను గేదర్‌చేసి 1500 మందిని దించారు. 144 సెక్షన్ పెట్టారు. 246 రోజులనుండి అక్కడ నిరాహార దీక్షలు చేస్తున్నారు. అసలు అక్కడకు పోవటమే

చట్టప్రకారం తప్పు. రైతులు హైకోర్ట్‌కు వెళ్లారు. కోర్టులో విచారణ జరుగుతుంది. అన్ని రకాల అనుమతులు రాకముందే పోలీసులను పంపించటం తప్పు. ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. గౌరవ మంత్రిగారు ఏమంటున్నారంటే 1500 మంది పోలీసులను రంగంలోకి దింపామంటున్నారు. అంటే ఎన్ని వేలమంది వ్యతిరేకిస్తే వారిని కంట్రోల్ చేయటానికి అంతమంది పోలీసులను దించవలసి వస్తుంది? పదుల సంఖ్యలోనో లేక వందల సంఖ్యలోనే ఉన్న ప్రజలు మాత్రమే దీనిని వ్యతిరేకించ లేదు. చాలా పెద్దయెత్తున ప్రజలు దానిని వ్యతిరేకిస్తున్నారు కాబట్టే వారిని అదుపు చేయాలంటే పెద్దయెత్తున పోలీసులను దించారు. పోలీసులనే కాదు పోలీసు కుక్కలను కూడా తీసుకెళ్లారు. అవి పోలీసు కుక్కలా లేక ఎన్.సి.సి. కుక్కలా తెలియదుగాని కుక్కలతో కూడా పరిగెత్తించటం జరిగింది. అక్కడ ఆందోళన జరుగుతున్నప్పుడు అదుపుచేయాలంటే కొన్ని పద్ధతులు ఉన్నాయి. మనం ఇంతకుముందు కూడా చర్చించుకున్నాము. కాల్పులు జరపవలసి వస్తే ఏరకంగా జరపాలి? ముందు రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించాలి. రకరకాల ప్రయోగాలు ఉన్నాయి. భాష్పవాయువు ప్రయోగించాలి, కాళ్లపైపు కాల్చాలి, ఇటువంటివి కొన్ని ఉన్నాయి. డైరెక్ట్‌గా ఫైర్ చేయటంవలన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఆ భూములన్నీ వృథాగా ఉంటున్నాయని చెబుతున్నారు. వృథాగా ఉన్న భూములే వారికి ఇవ్వటం జరిగిందని చెబుతున్నారు. అది తప్పు సర్. కొన్ని సంవత్సరాలనుండి వారు అక్కడ పంటలు పండించుకుంటున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా పంటలు పండించుకుంటున్నారనే విషయంలో ఎ.పి.ఐ.డి.సి. అక్కడ ఎన్ని స్కీమ్స్ ఉన్నాయి, ఎన్ని వందల ఎకరాల్లో ఆ స్కీమ్‌ల క్రింద పంట పండుతుందనేది రిపోర్ట్ రూపంలో ఇచ్చారు. అన్ని రకాల అనుమతులు రాలేదు. కొన్ని సంవత్సరాలనుండి పేదవారు ఆ భూములమీద ఆధారపడి పంటలు పండించుకుంటున్నారు కాబట్టి ఈ భూములుపోతే బ్రతకలేమని రైతులు అందరూ వ్యతిరేకిస్తున్నారు. కొంతమంది రైతులు ఇప్పటికీ డబ్బులు తీసుకోలేదు. కోర్టులలో డిపాజిట్ చేశారు. అందరూ డబ్బులు తీసుకున్నారని అంటున్నారు. మత్స్యకారులకు చేపల వేటకు అది మంచి లొకేషన్ కాబట్టి అక్కడ వద్దు మరొకచోట కట్టుకోమని మత్స్యకారులు కూడా చెప్పినప్పటికీ వినకుండా బలవంతంగా ఈ పవర్ ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించటం సరైనది కాదు. చీఫ్ విప్‌గారు సంతాపాన్ని కూడా ప్రకటించారు, సంతోషం. సంతాప సానుభూతిని తెలియచేశారు. మీకు వారిమీద అంత ప్రేమ, అభిమానం ఉన్నప్పుడు సానుభూతివరకే పరిమితంకాకండి. వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రే షియా ఈ హౌస్‌లోనే ప్రకటిస్తే అప్పుడు వారి యెడల సానుభూతి ఉన్నట్లు లెక్కగాని ఊరకనే సంతాప సానుభూతి తెలియచేస్తే దానివల్ల ఉపయోగం లేదు. అక్కడ ఆ ఫ్యాక్టరి కట్టటం సరికాదు. మరొకచోట, ప్రజలకు ఇబ్బంది లేనిచోట పవర్ ప్రాజెక్ట్ కట్టాలి. అన్ని వేలమంది అక్కడ వ్యతిరేకిస్తుంటే బలవంతం గా పోలీసుల బలగాలను పెట్టి ఫ్యాక్టరి కట్టటం సరైనది కాదు. దానిని విరమించుకోవాలి. అదేవిధంగా నిన్నటి కాల్పులపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరపాలి. చనిపోయినవారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. దానికి పూర్తి బాధ్యత ధర్మానగారా, హోంమంత్రిగారా, ముఖ్యమంత్రిగారా కాదు. ప్రభుత్వం దీనిపై పూర్తి బాధ్యత తీసుకోవాలి. ఆ జిల్లామంత్రిగా ధర్మానగారు ఉన్నారు కాబట్టి వారిపైన ఎక్కువ బాధ్యత ఉంటుంది. కాల్పులపైన హోంమంత్రిగారు కూడా బాధ్యత తీసుకోవాలి. దీనిపైన సమగ్రమైన విచారణ జరిపి దోషులపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జయప్రకాష్ నారాయణ(కూకట్‌పల్లి): నిన్న జరిగిన విషాదకర సంఘటనపై బాధపడనివారు ఈ సభలో ఎవ్వరూ ఉండరు. ఈ పార్టీ, ఆ పార్టీ సంబంధం లేకుండా ఇక్కడ ఉన్న సభ్యులుగాని, బయట ఉన్న సభ్యులుగాని బాధపడనివారు ఒక్కరు ఉండరు. సభలో ఉన్న సభ్యులతోపాటు మృతిచెందిన కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని, గాయపడ్డటువంటి పౌరులకుగాని, పోలీసు సిబ్బందికిగాని ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. ఇందాక మంత్రిగారు అన్నారు. పాతిక, ముప్ఫై ఏళ్ల క్రితం "విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు" అని ఈ రాష్ట్రంలో తుపాకీ గుళ్లు ఎదుర్కొన్నారు. ఆనాడు నేను 26,000 ఎకరాలను ఒక అధికారిగా విశాఖ ఉక్కు ప్రాజెక్ట్ కోసం సేకరించాను. నిర్వాసిత కుటుంబాలకు చెందిన యువత 8,000 మందికి శిక్షణ ఇచ్చి శాశ్వత ఉపాధి కల్పించాను. ఆనాడు పరిశ్రమలు కావాలని ఉద్యమాలు చేసిన రాష్ట్రంలో ఈనాడు పరిశ్రమలు వద్దని ప్రాణాలు కోల్పోయే స్థితి ఎందుకు వచ్చింది? పారిశ్రామిక ప్రగతి కావాలంటే భూములు కోల్పోయినా, ఉపాధి కోల్పోతున్నామని భయపడుతున్నా లేదంటే అప్పటివరకు ఉన్న జీవితం మారిపోతుందని ఆందోళనపడుతున్నా వారి ప్రయోజనాలను కాపాడతామనే విశ్వాసాన్ని కల్పించాలి, మరోవైపు రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా కాపాడాలి. విభిన్నమైన ప్రయోజనాలను కాపాడటమే కొన్ని సందర్భాలలో వైరుధ్యం ఉన్న ప్రయోజనాలను కాపాడటమే రాజకీయ ప్రధాన లక్ష్యం.

అధ్యక్షా, ఎవరినీ నేను ప్రత్యేకంగా తప్పుపట్టదలచుకోలేదు. కాని, ఎక్కడో ఈ ప్రయోజనాలను కాపాడుతున్నామనే విశ్వాసాన్ని కలుగచేయటంలో మనం లోటుచేశాము. దానిని మనం సరిదిద్దుకోవాలి. ఈ ఒక్కచోటే కాదు, అన్ని చోట్ల పాటించాలి. ఇక్కడంటే భూముల సేకరణ జరగలేదు. కాని ఉపాధి కోల్పోతున్నవారు ఉన్నారు. భూసేకరణ జరిగినా, ఉపాధిని కోల్పోతున్నా వారికి పరిహారాన్ని ఏర్పాటుచేయటంలోగాని, పునరావాసంలోగాని గట్టి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని, ఈ ఒక్కచోటే కాదు, ఒక బలమైన విశ్వాసం కల్పించలేకపోతున్నాము.

మూడవ విషయం ఏమంటే పునరావాసం కోసం, నష్టపరిహారం కోసం సరైన ఏర్పాట్లు చేసినప్పటికీ అమలుచేయటంలో ఖచ్చితంగా చాలా సందర్భాలలో అవినీతి, అవకతవకలు ఉంటున్నాయి. దీనివలన ప్రజలకు ఎప్పుడైతే విశ్వాసం పోతుందో ఏ పరిశ్రమ వచ్చినప్పటికీ ఒప్పుకోకపోగా మాకు వద్దు అని ఉద్యమాలు, ఆందోళనలు వస్తున్నాయి. అటువంటి ఉద్యమాలు ప్రజలనుండి వచ్చినప్పుడు ఉపయోగించుకునేవారు సహజంగానే చాలామంది ఉంటారు. ఈ నేపథ్యంలో అధికారంలో ఉన్నవారికి, కేవలం పార్టీలకే కాదు, అధికార యంత్రాంగానికి, ప్రజలకు మధ్య ఉన్న సంబంధం తెగిపోయింది. సునాయాసంగా భూములను సేకరించటం సాధ్యమైన రాష్ట్రంలో, భవిష్యత్తును నిర్మిస్తామని విశ్వసింపచేసి చేసిన హామీలను గతంలో నిలబెట్టుకున్న రాష్ట్రంలో ఉండే కొద్దీ ఆర్థిక ప్రగతికి సంబంధించి ఏ పథకం వచ్చినప్పటికీ వ్యతిరేకించే తత్వం వచ్చిందంటే అధికారులకు, ప్రజలకు మధ్య సంబంధం తెగిపోయింది. దానిని లోతుగా ఆలోచించాలి. కేవలం సోంపేటలోనే కాదు, తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ, కొత్తపల్లిలో మీరు తీసుకోండి. అక్కడ ప్రభుత్వరంగ సంస్థ పేరు చెప్పి ఒక ప్రైవేటు వ్యక్తితో ఎమ్.ఓ.యు. కుదిరించుకుని, ఆయన అధికార యంత్రాగాన్ని ఉపయోగించుకుని బలవంతంగా అక్కడ ప్రజలందరినుండి వసూలు చేశారు. మీరు ఇక్కడ సంతకం పెట్టకపోతే ఈరోజు మూడు లక్షలు వచ్చేది రేపు లక్ష రూపాయలు కూడా రాదు; ఇస్తారా, చస్తారా అని మభ్యపెట్టి, భయపెట్టి సంతకాలు పెట్టించుకున్నారు. ఎప్పుడైతే ఇటువంటి coercion ఉంటుందో, ఇటువంటి మోసం ఉంటుందనే భయం ఉంటుందో మనం నిజాయితీగా మంచి చేసినా ప్రజలలో అన్యాయం జరుగుతుందనే భావన వస్తుంది. అక్కడనుండి ఉద్యమాలు, ఆందోళనలు వస్తాయి.

అదేవిధంగా ప్రకాశం జిల్లా నాగులఉప్పలపాడు ప్రాంతంలో జెన్‌కో ప్రాజెక్ట్ ఒకటి చేపడుతుంటే అక్కడ రైతులంతా ఆందోళన చేస్తున్నారు. సుమారు 25 ఏళ్ల క్రితం మాకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ వచ్చాయి, రెండు పంటలు పండుతున్నాయని ఆందోళన చేస్తున్నారు. ఆ స్కీమ్‌లు 23 సంవత్సరాల క్రితం తెచ్చిన అదృష్టం నాకు దక్కింది. మేమందరం ఆ భూములలో పంటలు పండించుకుంటున్నాము, వేరే భూమి ఉంది అక్కడ తీసుకోండంటే కాదు ఇక్కడే తీసుకుంటామంటున్నారు. వారిని కూర్చోపెట్టి పరిష్కారం చేయటంగాని, ప్రత్యామ్నాయ భూములను చూడటంగాని లేదు. కాబట్టి ఉద్యమాలకు మనం దారి చూపిస్తున్నాము.

ఉత్తరాంధ్రలోనే జిందాల్ ప్రాజెక్ట్‌ను మీరు చూడండి. ఈ ప్రాజెక్ట్ విషయంలో ఉద్యమం చేశాక, ఆందోళన చేశాక, గట్టిగా ఒత్తిడి తీసుకువచ్చాక మంచి నష్టపరిహారం ఏర్పాటుచేశారు. కాని నష్టపరిహారం అమలులో అవినీతి ఉన్నది. ఈ సభలోనే నేను బయటపెట్టాను. నిర్దిష్టంగా విచారణచేసి ఎవరెవరికి అక్రమంగా డబ్బులు ఎన్ని కోట్లు, లక్షల రూపాయలు ముట్టాయో పేర్లతో సహా నేను అందిస్తే తప్పకుండా నేను పట్టించుకుంటానని రెవెన్యూ మంత్రిగారే శెలవిచ్చారు. కాని ఇప్పటిదాకా పెద్దగా ఏమీ జరగలేదు. అవినీతిని ఆపలేకపోతున్నాము. ఈ సభలో ఉన్నవారిదే కాదు, అక్కడ ఉన్న యంత్రాంగం అవినీతిని ఆపలేకపోతే, అక్రమాలు ఆపలేకపోతే ఈ దుర్మార్గుల పాలిన పడతామనే భయం ప్రజలకు ఉన్నట్లయితే మనం ఏమి చేసినప్పటికీ ఉపయోగం ఉండదు.

ఈ నేపధ్యంలో నేను కోరేది మొట్టమొదటిది, భూమి అనేది కీలకమైన విషయం కాబట్టి ఇకనుండి భూసేకరణ ఎప్పుడు జరిగినా ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కారం చేయకపోయినట్లయితే మన రాష్ట్రానికి పెట్టుబడులు రావు. తెలంగాణా ప్రాంతంలో హింసాత్మకమైన ఉద్యమాలవల్ల, కోస్తాంధ్రలో భూముల ఉద్యమాలవల్ల, రాయలసీమలో మైనింగ్ గొడవలవల్ల ఈ రాష్ట్రానికి పెట్టుబడులు రాకపోతే ఇక మిగిలేది మట్టే. ఈ నేపధ్యంలో భూ సమస్యల విషయంలో మౌలికమైన పరిష్కారం లభ్యమైతుందన్న విశ్వాసం కలిగించాలంటే భూసేకరణ చట్టంలో మౌలికమైన మార్పులు తీసుకురావాలి. అది జాతీయ స్థాయి చట్టం. దానికి మొట్టమొదటగా రాష్ట్రాన్ని చొరవ తీసుకోమని కోరుతున్నాను.

మ. 2.00

ఎన్‌సిసి ప్రాజెక్ట్ విషయంలో వాస్తవమో కాదో తెలియదు. దానికి వివరణ కావాలి. ఈ ప్రాజెక్టు నుండి వచ్చే విద్యుత్‌ను మన రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలకు అమ్మబోవడం లేదు. ఇతర రాష్ట్రాలకు, వారికి ఇష్టం వచ్చినట్లుగా అమ్ముకోవడం కోసం మన రాష్ట్రంలో పెడుతున్నారని అన్నారు. అది తప్పని నేను అనను. మన రాష్ట్రంలోని ప్రభుత్వ భూములు కావచ్చు, ప్రయివేటు భూములు కావచ్చు మన రాష్ట్రంలోని భూములను, నీటిని, సహజవనరులను, సముద్రంలోని నీటిని వాడుకుంటూ, కాలుష్యాన్ని భరిస్తూ వేరే రాష్ట్రంలో ఉపాధి, పరిశ్రమలు వచ్చేటట్టు అయితే మనం నష్టపోతాము. ఇది మంచి పద్ధతి కాదు. ఇది వాస్తవమా కాదా, తేల్చండి. పరిశ్రమలు భూమి మీద వస్తాయి, గాలిలో రావు. ప్రభుత్వం నుండి అయినా, ప్రయివేటు నుండి అయినా రావాలి. ఏభూమిని, ఎక్కడ, ఎంత సేకరించాలి? ఎంత పరిహారం ఇవ్వాలి? భూమి కోల్పోయిన వారికి పునరావాసం కోసం, ఉపాధి రూపంలో అభివృద్ధి చెందిన భూమి రూపంలో భూమి కోల్పోయిన వారికి

వాటా ఉంటుందని తెలపడం , మొదలైన వాటి కోసం స్వతంత్ర ప్రతిపత్తి గల ఒక అథారిటి ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలి. బాధ్యత అంతా మీ మీద పెట్టుకొని ఆర్‌డిఒ, ఎమ్‌డిఒనో వారందరినీ అవినీతిపరులునే భావన ప్రజలలో కల్పిస్తున్నారు. నిజాయితీ ఉండి చేసినా ప్రజలలో చెడు వస్తుంది. స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థను శాశ్వతంగా ఏర్పాటు చేస్తే ఈ వివాదాలు ఉండవు. మనం కూర్చుని సంజాయిషి ఇవ్వవలసిన అవసరం ఉండదు. అప్పుడు రాష్ట్రంలో పరిశ్రమలు వద్దనే వారుండరు. వారి ప్రయోజనాలు కాపాడుతామనే విశ్వాసం కలిగించాలి. క్రౌడ్ కంట్రోల్ విషయం కొంతమంది ప్రస్తావించారు. జరిగిందేదో జరిగిపోయింది. తుపాకుల ప్రయోగం, ప్రాణ హరణం అవసరం లేకుండా రబ్బర్ బుల్లెట్లు, వాటర్ కానన్స్ ప్రయోగం చేస్తే బాగుండేది. అలాచేస్తే కొంత ఖర్చు అవుతుంది, ఫరవాలేదు. పోలీసులకు మౌలిక వసతులు కల్పించాలి. ఆధునిక యుగంలో ఉద్యమాల తీరు, మారుతున్న పద్ధతులు, హింస పెరుగుతున్నప్పుడు సమాజంలో శాంతికి విఘాతం కలుగకుండా ఉండాలంటే పోలీసు యంత్రాంగానికి రూ.10 కోట్ల నుండి రూ.50 కోట్ల ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెరవకూడదు. ఆ చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి కోసం, బాదితులకు న్యాయం జరగడం కోసం పోలీసుల పట్ల గౌరవం ఉంచడం కోసం, అన్ని వర్గాలు, అన్ని పార్టీలు కలిసి నిలబడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సోమారపు సత్యనారాయణరావు(రామగుండం): అధ్యక్షా, ఒక థర్మల్ స్టేషన్ కోసం నిన్న జరిగిన కాండ చాలా విచారకరము. రామగుండం గురించి మెన్షన్ చేశారు. దాని గురించి కొన్ని విషయాలు చెప్పాలని అనుకున్నాను. రామగుండంలో థర్మల్ స్టేషన్ స్వాతంత్ర్యం రాకముందు నుండి ఉంది. ఆ తరువాత ఎన్‌టిపిసి పవర్ స్టేషన్ వచ్చింది. ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ వచ్చినప్పుడు, అది పేలిపోతే కొన్ని కిలోమీటర్ల వరకు నాశనము అవుతుందని, సైనైడ్ వస్తుందని చాలా భయం వేసింది. అటువంటివి ఎన్ని రకాలు ఉన్నప్పటికీ చాలా పరిశ్రమలు వచ్చాయి. ఇంకా రావలసినవి ఎన్నో ఉన్నాయి. మొత్తం నియోజక వర్గంలోని సగం భూములు పరిశ్రమల క్రింద పోయాయి. సింగరేణి కాలరీస్ కావచ్చు, రేపు వచ్చే బిపిల్ ప్రాజెక్ట్ కావచ్చు మొదలైనవి ఎన్నో వచ్చాయి. థర్మల్ స్టేషన్‌తో నష్టం జరుగుతుందనే విషయం ప్రజలలోకి తీసుకువెళ్లారంటే ప్రజల యొక్క అమాయకత్వం ఎంత ఉంటుంది, పార్టీలు వారిని ఎలా యూజ్ చేసుకుంటున్నారనేది చాలా క్లియర్‌గా కనపడుతుంది. ఇన్ని సంవత్సరాల తరువాత ఇది మొదటిది కాదు. ఈ రోజు థర్మల్ స్టేషన్ టెక్నాలజీ పోయింది. ఫ్యూచర్‌లో థర్మల్ స్టేషన్స్ కావాలన్నా దొరకవు. ఇంపోర్టెడ్ కోల్‌తో వస్తున్నాయి. మనం వేరే థర్మల్‌లాగా పవర్ సర్‌ప్లస్ కావాలంటే న్యూక్లియర్ పవర్‌కు వెళ్లవలసిన అవసరం ఉంది. అయినప్పటికీ రామగుండంలో న్యూక్లియర్ పవర్ బాయిలర్స్‌లో ఎలా పని చేయాలనేది కూడా టెస్టులు జరుగుతున్నాయి. అది కూడా మాకు తెలుసు. టెక్నాలజీ మారింది. ప్రజల సౌకర్యం కోసం జరుగుతుంది. ధర్మాన ప్రసాదరావుగారి మీద చాలా అభియోగాలు వచ్చాయి. ఆయన మాట, మాట్లాడే తీరు , ఆయన పద్ధతులు నేను అసెంబ్లీలో వచ్చినప్పటి నుండి చూస్తున్నాను. ఇంతకుముందు నాకు పరిచయం లేదు. చాలా పర్‌ఫెక్ట్ జంటిల్‌మాన్. చాలా పర్‌ఫెక్ట్‌గా మాట్లాడుతారు. అటువంటి వ్యక్తి అక్కడికి వెళ్లి మ్యానేజ్ చేయలేకపోయాడంటే అర్థం లేదు. అక్కడికి వెళ్లి మ్యానేజ్ చేయడానికి అవకాశం లేకుండా కొన్ని శక్తులు అడ్డుపడి చేస్తే తప్ప అటువంటి ఉద్యమాలు జరగవు. అటువంటి ఉద్యమం చేసినందుకు నష్టపరిహారం చెల్లిద్దాము. అటువంటివి జరగకుండా చూసుకుందాము. దొంగతనాలు జరిగినా, మానభంగాలు జరిగినా, ఎక్స్‌ట్రీమిస్టులు బాంబులు పెట్టి విధ్వంసం సృష్టిస్తున్నా, ఎక్కడ ఏది జరిగినా కంట్రోల్ చేయవలసిన బాధ్యత పోలీసుల మీద, ప్రభుత్వం మీద ఉంటుంది. ఎక్కడ, ఏమి జరిగినా ఎంక్వైరీలు జరుగుతాయి. దానికి బాధ్యులైన వారిని పట్టుకుంటే తప్ప అటువంటివి ఆగవు. తప్పుడు ఉద్యమాలు చేసి, తప్పుడు డైరెక్షన్ను

ఇచ్చిన వారిని కూడా ఆపకుంటే తప్ప ప్రభుత్వాలు గట్టిగా ఉండవు, ప్రభుత్వం శక్తివంతం కాదు. అంతకుముందు చేసిన ప్రభుత్వాలు అలాగే చేశాయి. అనవసరమైన ఉద్యమాలు, అనవసరమైన గొడవలు చేసిన వారిని గుర్తించి వారి మీద కూడా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.సాంబశివరావుః నా క్లారిఫికేషన్ కూడా ఉండాలి కదా. మేము మాట్లాడాము. ఇది ప్రజాస్వామ్యం . ఇది అసెంబ్లీ . అన్నిపార్టీలకు అవకాశం ఉంది. కాని దురదృష్టవశాత్తు రెవెన్యూ మంత్రిగారిని విజ్ఞులుగా భావించాము. ఆయన ప్రతిపక్షాల వారు మాట్లాడడమే నేరంగా భావిస్తే .........

(అధికారం పక్షం నుండి అంతరాయం)

ప్రవర్తన మేము ఏమి చెడు చేయలేదండీ. వారిని రన్నింగ్ కామెంటరీ ఆపమనండి. పిఆర్పి వాళ్లు, బిజెపి వాళ్లు, సిపిఎమ్ వాళ్లు, మేము ఉన్నాము, జయప్రకాష్ నారాయణగారు ఉన్నారు. అందరం కలిసి మా అభిప్రాయాలు చెప్పాము. చెప్పడం నేరమా? వారిని వ్యక్తిగతంగా ఏమి అనలేదు. నాటకీయ పద్ధతిలో అన్నాము. అది అన్‌పార్లమెంటరీ వర్డ్ కాదు. ఆయన అంత పెద్ద మాటలు అంటారాండీ? ఇప్పుడు నటించారు. వంగి వంగి గుడిసెలు వేసుకొని, రెండు పుల్లలు పట్టుకుని వెళతామంటే ఒక కమ్యూనిస్టు పార్టీగా అపహాస్యం చేయడం .........

(అధికారం పక్షం నుండి అంతరాయం)

మీకు మూడు రంగులున్నాయి. మాకు ఒకటే రంగు. అది ప్రజల రక్తంతో కూడిన ఎర్రరంగు మాది.....

MR. DEPUTY SPEAKER: Three colours are in the National Flag. That is not a Party flag.

శ్రీ కె. సాంబశివరావుః వారు విశాఖపట్టణం గురించి ప్రస్తావన చేశారు. ఈ సందర్భంగా మీ అందరి దృష్టికి తీసుకురాదలచాను. 1967లో విశాఖ స్టీల్ ఉద్యమంలో ఆనాడు రెండు కమ్యూనిస్టు పార్టీలు కలిసి 60 మంది రాజీనామా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ రోజు ఒక ఫ్యాక్టరీ కోసం మేము రాజీనామా చేశాము, పోరాటాలు చేశాము, ఉద్యమాలు చేశాము. పెద్దలు సత్యనారాయణగారు చెబుతున్నారు. దయచేసి, అది ఒకరు నడిపితే వచ్చిన ఉద్యమం కాదు. ఆ విధంగా అంటే ప్రజలను అవమానపరచడమే అవుతుంది. కాళ్లు, చేతులు విరగగొట్టుకుని వేలమంది పాల్గొంటే, దానిని ఎవరో ప్రేరేపించినట్లుగా, ఎవరో నడిపించినట్లుగా అనడం భావ్యం కాదు. అలా అంటే అవమానపరిచినట్టే అవుతుంది. నర్సింహులుగారు వీకర్‌సెక్షన్సుకు చెందిన వ్యక్తి. ఆయన ఆరుసార్లు శాసనసభ్యునిగా గెలిచారు. ఇదేమి పద్ధతి? ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదు.

మ.2.10

ఇప్పటికైనా సరే జుడీషియల్ విచారణ చేయించడానికి ప్రకటన చేయండి. అదే విధంగా చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూలకటక రంగారెడ్డి (మైక్ లేకుండా) : మేము బలైపోయాము.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. వాస్తవానికి ఈ విషయం మీద మాట్లాడకూడదని అనుకున్నాను. రంగారెడ్డి గారూ, ప్రశాంతంగా కూర్చోండి. మీరొక్కరే మిగిలారు. తరువాత ఇంకెవరూ ఉండరు.

(శ్రీ జూలకంటి రంగారెడ్డి చే అంతరాయం)

అధ్యక్షా, ఈ విషయం పై మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించిన ప్రతిపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : రెండు నిమిషాలలో కంప్లీట్ చేయండి.

డా.ఎస్. శైలజా నాథ్ : నాలుగు నిమిషాలివ్వండి సార్.

అధ్యక్షా, మామూలుగా శవరాజకీయం చేస్తున్నారు అనే మాట విన్నాను. ఆ విధంగా చూసేవాడిని. మన సామాన్య ప్రజల శవాలకు సంబంధించి రాజకీయం చేయడాన్ని ఈరోజు స్పష్టంగా చూస్తున్నాను. అక్కడ ప్రాణాలు కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అట్లాగే నా ప్రేమను పంచుతున్నాను. అధికార సాధన కోసం చీకటి ప్రణాళికలు రచించి సామాన్య ప్రజలను సమిదలుగా మార్చి, వాళ్ల చావుకు కారకులైన తంతును ఇక్కడ చూస్తున్నాము. ఇక్కడ ఇన్ని మాటలు మాట్లాడుతున్నారు. నిజంగా కిషన్ రెడ్డి గారు అచ్చం గౌతమ బుద్ధుడి లాగ మాట్లాడారు. మిత్రులు సాంబశివరావు గారు సిద్ధాంతాలు చేశారు. రంగారెడ్డి గారు రాజకీయం చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యుల గురించి ఇక్కడ ఆలోచించవలసిన అవసరం లేదు.

MR. SPEAKER: They are not here. Please leave it.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, అవసరం లేని రాజకీయ పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ. ఒక గుంపు ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ.

MR. SPEAKER: They are not here. It is not proper.

డా.ఎస్. శైలజానాథ్: దీని పై సమాధానం చెప్పవలసిన అవసరం ఒక పార్టీగా మాకుంది.

MR. SPEAKER: Don't comment when they are not here.

డా.ఎస్. శైలజానాథ్: నేను కామెంట్ చేయడం లేదు. సిద్ధాంతాల గురించి మాట్లాడుతున్నాను. కిషన్ రెడ్డి గారు మాట్లాడబోయే ముందు గుజరాత్‌లో సాగించిన మారణ హోమం తాలుకా వాసనా పోలేదు, ఆ రంగూ, రుచీ కూడా పోలేదు.

(శ్రీ జి. కిషన్‌రెడ్డి చే అంతరాయం)

MR. SPEAKER: Please don't deviate from the subject.

డా.ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, అంతేకాకుండా, ఈరోజు ..........

MR. SPEAKER: Sailajanath garu, please don't deviate from the subject.

DR. S. SAILAJANATH: I am not provocating. నేను చాలా కూల్‌గా మాట్లాడుతున్నారు. కిషన్‌రెడ్డి గారూ అంత భయం ఎందుకు?

(శ్రీ జి. కిషన్‌రెడ్డి చే అంతరాయం)

I am not deviating.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (మైక్ లేకుండా) : యు ఆర్ డీవియేటింగ్.

డా.ఎస్.శైలజానాథ్: మాపై దుర్మార్గంగా మాట్లాడారు.

(శ్రీ జి. కిషన్‌రెడ్డి చే అంతరాయం)

ఏమిటి?

( ఈ సందర్భంగా "ఈ ఇష్యూ పై సమాధానం చెప్పే ధైర్యం మీకు లేదు" అంటూ శ్రీ జి.కిషన్ రెడ్డి చే అంతరాయం)

నీ దగ్గర నుండి ధైర్యం నేర్చుకోవలసిన అవసరం లేదు. ధైర్యం నేర్చుకొని, నేర్చుకొని ........... కేవలం పేదవాళ్ల కోసం మాట్లాడేవాడివి నువ్వు. నువ్వు మాతో మాట్లాడితే ఎట్లా?

శ్రీ జీ. కిషన్ రెడ్డి (మైక్ లేకుండా) : నీ గురించి చెబితే చాలా ఉంటాయి.

డా.ఎస్. శైలజానాథ్ : ఈ రోజు డెవలప్‌మెంట్ గురించి మాట్లాడవలసి వస్తే, సాంబశివ రావు గారు కొత్తగూడెం ఎం.ఎల్.ఏ అనుకుంట, అక్కడ ఒక థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఉంది. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వచ్చిన తరువాతే ఆ ప్రాంతం అభివృద్ధి దిశలో ముందుకు వెళ్లిందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. వారు తెనాలి ప్రాంతం నుండి వచ్చిన వారిగా నేను భావిస్తున్నాను. అందుకే వారికి అర్థం కావడం లేదు. కచ్చితంగా ఆ ప్రాజెక్టు ఆ ప్రాంతంలోని ప్రజల జీవనాభివృద్ధికి ఉపయోగపడుతుందని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను. అంతేకాకుండా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గురించి మాట్లాడారు. ఆ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సాధించిన ఘనత ఎవరిదో అందరికీ తెలుసు. ఒకే ఒక్క సవరణ. ఆ రోజున మీకు నాయకత్వం చాలా ఉంది. ఇప్పటకీ పార్టీ ప్రోగ్రామ్ రాసుకోలేని నాయకత్వం ఉందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER: We will leave it here. Please conclude.

డా.ఎస్. శైలజానాథ్ : సోంపేట వద్ద జరిగిన ఘటన గురించి అత్యంత స్పష్టంగా చెప్పాము.

MR. SPEAKER: Please conclude. It is not fair. పర్సనల్ ఎలిగేషన్స్ చేయకండి.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఈరోజు బి.జె.పి, కమ్యూనిస్టులు ఒక తాటి మీద నడుస్తున్నందుకు I am very happy. ఇంకొక అడుగు ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ వాళ్లు అత్యంత నాటకీయంగా మాట్లాడతారు అని అన్నారు, మరచిపోతే ఎట్లా?

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మైక్ లేకుండా) : మీరు రాజకీయాలు ఎక్కడ నుండి నేర్చుకున్నారు?

DR.S. SAILAJANATH: Yes, I am proud to say, I am proud to say ..... I have learnt politics from learned people like Sundaraiah garu and others. రంగారెడ్డి గారూ, నేను మీ దగ్గర నేర్చుకోలేదు.

MR. SPEAKER: We will leave it here. Please conclude.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, నేను అందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేసేందుకు అనేక పరిశ్రమలను తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేసింది. అందరూ దానికి సహకరించాలి. శ్రీకాకుళం ప్రాంత అమాయక ప్రజలను అడ్డం పెట్టుకొని, వాళ్ల మనస్సులని కలుషితం చేసి, ఈ కార్యక్రమాలను అడ్డుకోవద్దని తెలుపుతున్నాను. ప్రభుత్వం స్పందించి, అక్కడ ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, ఈరోజు కౌన్సిల్‌లో కూడా ఈ స్టేట్‌మెంట్ ఇవ్వాలి. ముఖ్యమంత్రి గారు ఇప్పుడు కౌన్సిల్‌కి వెళ్లారు. ఉదయం నుండీ అక్కడి సభ్యులు స్టేట్‌మెంట్ కోసం చూస్తున్నారు. అందుకే అక్కడ హౌస్ అడ్జర్న్ చేయడం జరిగింది.

(శ్రీ జి. కిషన్ రెడ్డి చే అంతరాయం)

అధ్యక్షా, నిన్న శ్రీకాకుళంలో ఒక సంఘటన జరిగింది. అది నిన్న ఒక్క రోజులోనే ఉత్పన్నమైన సమస్య కాదు. గత ఆరేడు నెలల నుండి ఎన్.సి.సి ప్రాజెక్టు వారికి, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు మధ్య ఆందోళన జరుగుతోంది. చాలా రకాల ఆందోళనలు జరుగుతున్నాయి. దాదాపుగా ఏడు నెలల నుండి పోలీస్ శాఖ వారు, రెవెన్యూ శాఖ వారూ ఇరు వర్గాల వారిని కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిన్న జరిగిన సంఘటనను చూస్తే, అక్కడి ప్రజల ఆందోళన గురించి, పరిస్థితుల గురించి ముందే తెలుసు కాబట్టి అక్కడ ఎలాంటి సమస్యా తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని సభకు తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు చెప్పినట్లు మూడు, నాలుగు వేల మంది పోలీస్ సిబ్బందిని అక్కడ పెట్టలేదు. మూడు వందల మంది ఎన్.సి.సికి సంబంధించిన సిబ్బందిని పెట్టడం జరిగింది. అది వాస్తవం. గతంలో జరిగిన ఇన్సిడెంట్స్‌ని పరిగణనలోకి తీసుకొని అక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ముందే వాళ్లను కూర్చోబెట్టి మాట్లాడవలసింది అని గౌరవసభ్యులు మాట్లాడారు. ఫైరింగ్ డైరెక్టగా చేయకుండా, లాఠీఛార్జ్ చేయవలసింది, టియర్ గ్యాస్ వదలాలి ముందే ఫైరింగ్ ఎలా చేస్తారు అని అన్నారు. నిజానికి, ఉదయం ఏడు, ఎనిమిది గంటల వరకూ దాదాపు అయిదారు వందల మంది అక్కడ gather అవ్వడం జరిగింది. వాళ్లందరితో కంపెనీ వాళ్లు మాట్లాడి ఇరు వర్గాల వారిని కన్విన్స్ చేసి ఆ కార్యక్రమం సామరస్యంగా చేయాలనే ఆలోచనతో , ఆర్.డి.ఓ, డి.ఎస్.పిలు ప్రయత్నం చేశారు. అయినా కూడా వినకుండా అక్కడున్న సిబ్బంది మీద రాళ్లు రువ్వడం వంటి కార్యక్రమాలు చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు మొదటిసారి లాఠీఛార్జ్ చేసి కొంత

కంట్రోల్ చేయడం జరిగింది. తరువాత చాలా మంది కర్రలు పట్టుకొని, రాళ్లతో దాడి చేయడం మొదలుపెట్టినప్పుడు ఒకసారి లాఠీఛార్జ్ చేసి, కంట్రోల్ చేయడానికి ప్రయత్నించడం జరిగింది, తరువాత టియర్ గ్యాస్‌ను ఉపయోగించడం జరిగింది. ఈరోజు ఆకార్యక్రమాన్ని పోస్ట్‌పోన్ చేయాలి, ఇప్పుడు ఏమీ చేయవద్దు మీరు వెళ్లిపోండని కంపెనీ వాళ్లకు గ్రామస్తులకు కూడా మీరు మీ ఇళ్లకు వెళ్లిపోండని చెప్పడం జరిగింది. పోలీసు శాఖ వెనక్కి వస్తున్న తరుణంలో ఈ దాడి జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, పోలీసు శాఖకు సంబంధించిన వారు, అధికారులు వెనక్కి వస్తున్న తరుణంలో ఒకేసారి వివిధ ప్రాంతాల నుండి జనం వచ్చి కర్రలతో, రాళ్లతో దాడి చేయడంతో రక్షణ కోసం ఫైర్ ఓపెన్ చేయడం జరిగింది. 145 మంది గాయపడ్డారని చెప్పారు. వారిలో ఇంచుమించు యాభై, అరవై మంది పోలీసు శాఖకు సంబంధించిన వారు ఉన్నారు. ముఖ్యమైన అధికారులు గాయపడ్డారు. ఒక ఎస్.ఐకి వెన్నెముక దెబ్బతిని హాస్పిటల్‌లో ఉన్నారు.

మ.2.20

చాలా మంది పోలీసు అధికారులు, సిబ్బంది గాయాలతో హాస్పిటల్‌లో ఉన్నారు. అడిషనల్ ఎస్పీ, ఎఎస్పీ, చాలా మంది సీఐలు, ఎస్సైలకు గాయాలు తగిలాయి. ఈ సంఘటన జరిగిన తర్వాత ఆందోళనకారులు అక్కడకు సమీపంలోని ఎన్‌సిసి ఆఫీసు మీద దాడిచేసి తగులబెట్టారు. అక్కడ ఉన్నవారిని కాపాడడానికి పోలీసులు చాలా రిస్కు తీసుకొన్నారు. గాయపడినవారిని అందరినీ హాస్పిటల్‌లో చేర్చడం జరిగింది. కాల్పుల్లో ఇద్దరు చనిపోవడంతో ప్రభుత్వపరంగా మాకు చాలా బాధాకరం. అక్కడ జరిగిన కాల్పుల సంఘటనను ఎవరూ హర్షించరు, సంతోషించరు. ఇద్దరు చనిపోవడమే గాక మరో ఇద్దరికి గాయాలు కావడం జరిగింది. వారిద్దరితో బాటు గాయాలు తగిలిన వారినందరినీ హాస్పిటల్‌లో జాయిన్ చేయడం జరిగింది. ఆ సంఘటన జరిగిన రోజు సాయంత్రం కూడా అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షిస్తూ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం కూడా అక్కడ పరిస్థితి టెన్షన్‌గానే ఉంది, అయినప్పటికీ అదుపులో ఉంచడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ కూడా అన్ని రాజకీయ పార్టీలవారు పరిస్థితిని అదుపులోకి ఉంచడానికి మంచి సలహాలు చెబితే బాగుంటుందని సభకు మనవిచేస్తున్నాను. దీనితోబాటు........

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

అందులో ఇచ్చిన దాని గురించే మీరు కూడా మాట్లాడారు.

(ఎక్స్‌గ్రేషియా చెప్పమనండి సార్ అని ప్రరాపా, సీపీఐ, సీపీఐ(యం), భాజపా సభ్యులు కోరసాగారు)

చనిపోయినవారి కుటుంబాలను తప్పకుండా ఆదుకోవాలనే ఉద్దేశం ప్రభుత్వానికి కూడా ఉంది. ముఖ్యమంత్రిగారు శాసనపరిషత్తుకు వెళుతూ, బాధిత కుటుంబాలకు జిల్లా కలెక్టర్‌ద్వారా అయిదు లక్షల రూపాయల ఇచ్చే ఏర్పాటు చేస్తామని, సభకు తెలియజేయమని చెప్పారు. దీనితోబాటు ఉపాధి అవకాశం కూడా తప్పకుండా పరిశీలిస్తామని సభకు మనవి చేస్తున్నాను. నిన్న జరిగిన సంఘటనతో ఎవ్వరం కూడా సంతోషం లేం. ప్రభుత్వం తరపున కూడా మరొకసారి విచారం వ్యక్తం చేస్తున్నాను.

## 13వ శాసనసభ ఐదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

***MR.SPEAKER: Statistics for the 6th Session from 07.07.2010 to 15.07.2010***

No. of days for which the Assembly sat: 7
No. of hours for which the Assembly worked: 31 Hrs. 50 Mts.
No. of Starred Questions answered orally: 52
No. of Short Notice Questions answered orally: 2
Supplementary Questions answered orally: 310
No. of Answers for Starred Questions placed on the Table of the House: 37
No. of Answers for Un-starred Questions placed on the Table of the House: 24
No. of Answers for Short Notice Questions placed on the Table of the House:3
No. of Speeches: 98
Statements made by the Ministers: 11
No. of Bills introduced:3
No. of Bills passed: 7
No. of Short Discussions taken up: 1

***Party Position in the Assembly as on 15.07.2010***

Indian National Congress: 156
Telugu Desam: 91
Praja Rajyam: 18
All India Majlis Ittehadul Muslimeen: 7
CPI: 4
BJP: 1
CPI(M): 1
Lok Satta: 1
Independents: 3
Nominated: 1
Vacant: 12
Total: 295

Now, with the consent of the House, I adjourn the House *sine die.*

(The House then adjourned at 02.44 PM sine die.)